Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 225 | గురువారం | ఏప్రిల్ 30, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No : 225 | Thursday | 30 APRIL 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# లోకేష్..శభాష్

## పర్మిషన్లతో కాదు..పనితోనే పదవులు

- సీనియార్టీ..సిన్సియార్టీ..సోషల్ రీ-ఇంజనీరింగ్‌తో కమిటీ కూర్పు
- అహం వద్దు..బేషజాలకు పోవద్దు
- 2024కు ముందు జరిగిన ప్రతీ ఘటన గుర్తుంది..మనం చేసిన ప్రతీ పోరాటం గుర్తుంది
- గూగులే కాదు..స్వాతంత్ర్యం తెచ్చామని కూడా గొడ్డలి పార్టీ చెబుతుంది
- టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- కొత్త కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించిన చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో గతానికి మించి కూటమి పార్టీలకు ఓట్లు రావాలని టీడీపీ కొత్త కార్యవర్గానికి, నేతలకు, కార్యకర్తలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలని లీడర్లు, కేడర్ కు టార్గెట్ ఫిక్స్ చేశారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కొత్త కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించారు. పాత-కొత్త కలయికతో టీడీపీ అధినాయకత్వం కమిటీలను ఏర్పాటు చేసింది. పార్టీ చరిత్రలో తొలిసారిగా మండల, క్లస్టర్ స్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో చంద్రబాబు, లోకేష్ చోటు కల్పించారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని నిజం చేస్తూ పని చేసిన వారికే కమిటీల్లో పెద్ద పీట వేశారు. సీనియర్ల సారధ్యం... జూనియర్ల దూకుడును సమపాళ్లలో కలుపుతూ కమిటీల నియామకాన్ని చేపట్టారు.

గతంలో సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా పనిచేసిన వారికి కమిటీలో చోటు కల్పించారు. ఎన్టీఆర్, చంద్రబాబు అధ్యక్షులుగా ఉన్నప్పుడు... లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంటుగా బాధ్యతలు స్వీకరిస్తున్న కమిటీల్లోనూ యనమల రామకృష్ణుడు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి వంటి వారు కీలక బాధ్యతలు చేపట్టారు. కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ హైలెట్ గా నిలిచారు. పార్టీలో కొత్తగా కొలువు తీరిన కార్యవర్గానికి.. నేతలకు, కేడర్ కు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ..."

2 లో



## మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

- మే 10న తెలంగాణలో పర్యటించనున్న మోదీ
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగసభ
- 3 లక్షల మందిని సభకు తరలించే లక్ష్యంలో బీజేపీ శ్రేణులు

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : మే 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. కేంద్రంలో మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని తొలిసారిగా తెలంగాణకు వస్తుండటంతో, దీనిని ఒక చారిత్రాత్మక విజయ సంకేతంగా మలిచేందుకు రాష్ట్ర బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోంది.

- మిగతా 2లో..



## డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త

**వీడియో షేర్ చేసిన మంత్రి పెమ్మసాని**

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు.

- మిగతా 2లో..



## ఆకివీడు రామాలయ కేసు డిస్పోజ్ చేసిన హైకోర్టు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆకివీడు రామాలయంపై వేసిన పిల్‌ను ఏపీ హైకోర్టు డిస్పోజ్ చేసింది. ఇదే అంశంపై ఇప్పటికే హైకోర్టులో మరో బెంచ్ ముందు

- మిగతా 2లో..

## ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి విద్యార్థులకు బిగ్ అలర్ట్

**నేడు టెన్త్ ఎగ్జామ్స్ రిజల్ట్స్ ..!**



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి విద్యార్థులకు బిగ్ అలర్ట్. టెన్త్ ఫలితాలు విడుదల కానున్నాయి. మంత్రి లోకేష్ ఈ ఫలితాలను విడుదల చేయనున్నారు. విద్యార్థులు పరీక్షల ఫలితాలను వెబ్‌సైట్‌లు, మనమిత్ర వాట్సాప్, లీప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.

2 లో..

## త్వరగా బుద్ధి తెచ్చుకోండి..

- ఇకపై మంచివాడిలా ఉండను
- ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్



వాషింగ్టన్ : హార్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ అమెరికాకు కొన్ని షరతుల్ని విధించింది. వాటిలో ప్రధానంగా యుద్ధం ముగిసిన తర్వాత అణు కార్యక్రమానికి సంబంధించి చర్చలు జరపాలని ఇరాన్ తెలిపింది. అయితే అణు కార్యక్రమంపై స్పష్టమైన వివరణలు చెప్పకపోవడంతో ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. అమెరికాతో ఒప్పందం కుదరకపోతే తాను ఇకపై మంచివాడిగా ఉండనని ట్రంప్ తాజాగా ఇరాన్‌ని బెదిరించారు. బుధవారం ట్రంప్ అణు కార్యక్రమానికి సంబంధించి త్వరలో దౌత్యపరమైన పరిష్కారం కుదరకపోతే అమెరికా మరింత కఠిన వైఖరి తీసుకుంటుందని టెహ్రాన్‌ను గట్టిగా హెచ్చరించారు. దీనికితగ్గట్టుగానే ఇరాన్‌ని బెదిరిస్తున్నట్లుగా ట్రంప్ చేతిలో తుపాకీ పట్టుకుని ఉన్న ఫొటోని తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు.

2 పేజీలో..

## ప్రజల ఆరోగ్యం కోసం వినూత్న పథకం



- రోగాల ముందస్తు నివారణ లక్ష్యంగా ఒక్కొక్కరికి 47 రకాల పరీక్షలు
- ముఖ్యమంత్రి హామీ అమలు దిశగా నిర్ణయం
- సాలీనా రూ.163 కోట్ల వ్యయంతో 57 లక్షల మందికి సమగ్ర పరీక్షలు
- త్వరలో 104 సంచార వైద్య వాహనాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా సేవలు
- పకడ్బందిగా వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ రూపకల్పన
- పథకాన్ని ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రోగాల ముందస్తు నివారణ చర్యలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు దిశగా వైద్యారోగ్య శాఖ ప్రధాన నిర్ణయాన్ని తీసుకుంది. 104 సంచార వైద్య వాహనాల (వీవీఖం) ద్వారా సాలీనా రూ.162.72 కోట్ల వ్యయంతో గుర్తించిన ప్రతి వ్యక్తికీ 47 రకాల వైద్య పరీక్షలు చేపట్టే పథకానికి వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారంనాడు ఆమోదం తెలిపారు.

ఎన్‌సిడి సర్వేలో... వివిధ జబ్బులపాలైన లేదా అవకాశమున్న వారిగా గుర్తించిన వారితో పాటు సంక్షేమ విద్యా వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులతో కలిపి ఏడాదికి 56 లక్షల 40 వేల మందికి ఒక్కొక్కరికీ 47 రకాల పరీక్షలు చేస్తారు. జబ్బులకు గురైన వారికి చికిత్స అందిస్తున్న ప్రస్తుత విధానానికి భిన్నంగా...పౌరుల ప్రస్తుత సమగ్ర ఆరోగ్య పరిస్థితిని వివిధ పరీక్షల ద్వారా మదింపు చేసి తద్వారా రోగాలను నివారించే

2 పేజీలో..

## పార్టీబలోపేతం చేయడానికి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారు

- తెలుగుదేశం పార్టీ నాకు పుట్టినిల్లు
- జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటాను
- హోం మంత్రి అనిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హోం మంత్రి అనిత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ క్రమశిక్షణ, నిబద్ధతతో పాటు కార్యకర్తలపై ప్రేమాభిమానాలు కలిగిన నాయకుడని ఆమె పేర్కొన్నారు.

2 లో..

## తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

- విమాన ధరలతో ప్రయాణికులక వెనకడుగు
- భక్తులు తగ్గడంతో శ్రీవాణి టిక్కెట్లపై ప్రభావం



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : విమాన ప్రయాణ ధరలు తిరులమ భక్తులపై పడింది. గల్ఫ్ యుద్ధంతో భారీగా పెరిగిన విమాన ధరల కారణంగా తిరుపతికి వచ్చే విమాన ప్రయాణికుల సంఖ్య భారీగా తగ్గింది. దీంతో ఈ ప్రభావం శ్రీవాణి టిక్కెట్లపైనా పడింది. తిరుపతి విమానాశ్రయంలో ఒకటిన్నర నెలలుగా శ్రీవాణి ట్రస్టు దాతలకు జారీ చేసే టికెట్లు మిగిలిపోతున్నాయి.

రోజూ 40 శాతానికిపైనే టికెట్లు జారీ చేయకుండానే కౌంటర్‌ను మూసివేయాల్సి వస్తోంది. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం టీటీడీ రోజూ ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా 800, విమానాశ్రయంలో 200 చొప్పున శ్రీవాణి టికెట్లను జారీ చేస్తోంది. ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ ద్వారా ఉదయం తొమ్మిది గంటలకు విడుదల చేసే 800 టికెట్ల కోటా క్షణాల్లో పూర్తవుతుంటే విమానాశ్రయంలో జారీ చేసే 200 టికెట్లలో సగానికిపైగానే మిగిలిపోతున్నాయి.

4 లో..



## బెంగాల్‌లో మేం గెలుస్తున్నాం

**కోల్‌కతాలో ఓటేసిన అనంతరం మమతా బెనర్జీ**

- విజయ చిహ్నం చూపించిన మమతా బెనర్జీ
- మూడింట రెండొంతుల సీట్లు సాధిస్తామని ధీమా
- వారు (బీజేపీ) ఓడిపోతున్నారు, టీఎంసీ గెలుస్తుందన్న మమతా బెనర్జీ

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోల్‌కతాలో తన ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ అద్భుత విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మూడింట రెండొంతుల మెజారిటీ తమ పార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వారు (బీజేపీ) అన్ని చోట్ల ఓడిపోతారని పేర్కొన్నారు. ఆమె అభిమానులకు, కార్యకర్తలకు విజయ చిహ్నం చూపిస్తూ ఉత్సాహపరిచారు.

మమతా బెనర్జీ కేంద్ర బలగాలు, పరిశీలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఆర్పీఎఫ్ సిబ్బంది, కేంద్ర పరిశీలకులు మహిళలు సహా అందరినీ లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమాయకులను కొడుతున్నారని మండిపడ్డారు. మహిళలు, పిల్లలను కూడా వదలడం లేదని ఆరోపించారు. నిన్న రాత్రి నుంచి ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఎంతోమంది టీఎంసీ మద్దతుదారులను అదుపులోకి తీసుకున్నారని మమతా బెనర్జీ అన్నారు.

## సంపాదకీయం

### సామాజిక చైతన్య

# స్ఫూర్తి..శ్రీశ్రీ !

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పదం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఎప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పడండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని సృష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భాను సారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు కృషి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్టుల తరపున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్యవంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వృద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సృష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ దృష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తుస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మగౌరవాన్ని ప్రసాదించారు.

# లోకేష్..శభాష్

మరో 3 ఏళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేసేందుకే కూటమికి ప్రజలు ఓట్లేశారు. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్లకంటే ఎక్కువ ఓట్లు రావాలి... అప్పుడే బాగా పని చేసినట్టు. ఓటు బ్యాంక్ నిత్యం పెరుగుతూనే ఉండాలి. పార్టీ ప్రతిష్ట పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలి. పార్టీ శాశ్వతంగా ఉండాలి.. తెలుగుదేశం బాగుంటే.. రాష్ట్రం బాగుంటుంది. రాష్ట్రంలో చేసిన అభివృద్ధిని.. ఇస్తోన్న సంక్షేమాన్ని... తెచ్చిన మార్పును... పడిన కష్టాన్ని ప్రజలకు చెబుదాం. ప్రతిదీ నిష్టతో.. మనస్సుతో.. భవిష్యత్తు కోసం పని చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలు వన్ సైడ్ గా ఉంటాయి."అని చంద్రబాబు చెప్పారు.

**తలవంచని... మీసం మేలేసే కేడర్ టీడీపీ సొంతం..**"ఎన్నో వడపోతలు, లెక్కలు, ఈక్వేషన్లతో కమిటీలను ఏర్పాటు చేశాం. సీనియర్లను గౌరవిస్తూ... కొత్తవారికి అవకాశాలు ఇస్తూ.. కష్టపడిన వారికి చోటిస్తూ కమిటీలను ఏర్పాటు చేశాం. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ మీసం మేలేస్తారు.. ఎవ్వరికీ తలవంచరు. తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది. కార్యకర్తే అధినేత అనేది నినాదంగా కాదు... విధానంగా మార్చుకున్నాం. మండల పార్టీ అధ్యక్షురాలికి.. క్లస్టర్ ఇన్ఛార్జికి పొలిట్ బ్యూరోలో స్థానం కల్పించాం. మహిళలకు ఎక్కువగా అవకాశాలిచ్చాం. మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతిచ్చాం. చదువుకున్న వారికి మంత్రి పదవులిచ్చి ప్రోత్సహించాం. రామ్మోహన్నాయుడు, శబరి, రాజేష్ వంటి వారిని జాతీయ ఉపాధ్యక్షులుగా చేసుకున్నాం. సినీయార్టీ, సిన్సియార్టీ, సోషల్ రీ-ఇంజనీరింగ్ వంటి కసరత్తు చేసి కమిటీ కూర్పు చేపట్టాం. ప్రతిపక్షంలో లోకేష్ చాలా కీలక పాత్ర పోషించారు. కేడర్ ను నిరంతరం మోటివేట్ చేశారు. అధికారంలోకి వచ్చాక.. పార్టీని గేరప్ చేశారు. ట్రైనింగ్ క్లాసులు మొదలుకుని... కార్యకర్తల సంక్షేమ బాధ్యతలను లోకేష్ సమర్థవంతంగా నిర్వహించారు. 20 లక్షల మందికి ఉద్యోగాలిస్తామనే హామీని నెరవేర్చేందుకు లోకేష్ కృషి చేస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఏపీకి వచ్చాయంటే కారణం లోకేషే. లోకేష్ సమర్థతను గుర్తించే వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించాం. వర్కింగ్ ప్రెసిడెంట్ అనేది పదవి కాదు.. అత్యున్నత బాధ్యత. అప్పగించిన పదవిని బాధ్యతతో నిర్వహించాలి. 2024కు ముందున్న పరిస్థితులన్నీ అందరికీ తెలుసు. నాకు ప్రతి ఘటనా... ప్రతి ఒక్కరి పోరాటం నాకు గుర్తుంది. కార్యకర్తలు పడ్డ కష్టాలు నాకు గుర్తున్నాయి."అని సీఎం చెప్పారు.

**గాడిన పెడుతున్నాం... లక్ష్యాలను చేరుకుంటున్నాం :** "వెంటిలేటర్ మీదున్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సాయంతో గట్టెక్కిస్తున్నాం. ఒక్కొక్కడుగు వేస్తున్నాం... వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం. నిలిచిన కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. అప్పులను రీ-షెడ్యూల్ చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చాం. సంక్షేమం అందిస్తున్నాం. సుపరిపాలనతో వాట్సాప్ సేవలు అందిస్తున్నాం. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఇరిగేషన్ ప్రాజెక్టులు పరుగులు పెట్టిస్తున్నాం. పోలవరం, అమరావతి పనులు చేపడుతున్నాం. స్టీల్ ప్లాంట్ ను రివైవ్ చేయగలుగుతున్నాం. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకున్నాం. రాష్ట్రానికి గత పాలనలో పోయిన బ్రాండ్.. నమ్మకాన్ని తిరిగి తీసుకురాగలిగాం. స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. విధ్వంసమైన విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాం. ట్రూ అప్ ఛార్జీ భారం భరిస్తున్నాం. ట్రూ డౌన్ ఛార్జీల ద్వారా ప్రజలపై విద్యుత్ భారం తగ్గిస్తున్నాం. కరెంట్ ఛార్జీలు పెంచకుండా పాలన చేపడుతున్నాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. గతేడాది 30 పైసలు తగ్గించాం... మరో 30 పైసలు తగ్గించేలా ప్రణాళికలు రూపొందించాం. కరెంట్ ఛార్జీలు తగ్గించే ఆలోచనతో పని చేస్తున్నాం. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు పూర్తి చేసుకుంటున్నాం. విశాఖను టెక్ నగరంగా మారుస్తాం. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. నిధుల లభ్యత తక్కువగా ఉన్నా... సమర్థ పాలనతో పనులన్నీ చేస్తున్నాం. తెలంగాణలో రాష్ట్ర ఆదాయంలో జీతాలకు 45 శాతం ఖర్చు పెడుతోంటే... మన రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 99 శాతం జీతాలకు ఖర్చు పెడుతున్నాం. అభివృద్ధి-సంక్షేమం ఆగకూడదని నిరంతరంగా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని.. ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఠంచనుగా ఒకటో తేదీనే పెన్షన్లు ఇస్తున్నాం. దేశంలోని బెస్ట్ పాలసీలను అమలు చేస్తున్నాం."అని సీఎం వివరించారు.

**గొడ్డలి పార్టీకి జజణ సోకింది :** "మనం చేసిన మంచినే కాదు... ప్రత్యర్థుల కుట్రలను ప్రజలకు వివరించాలి. గొడ్డలి పార్టీ చేస్తున్న చెడును అనునిత్యం ప్రజలకు చెప్పాలి. అధికారంలో ఉండగా నాశనం చేసింది చాలక.. ఇప్పుడూ కుట్రలు చేస్తున్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదు... అభివృద్ధి గిట్టదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకురావాలంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం ప్రత్యర్థులు చేస్తున్నారు. ఇంత అడ్డుకుంటున్నా... పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు కాలం చెల్లింది. రాజణ అనేది ఓ వ్యాధి... గొడ్డలి పార్టీకి జజణ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీ డిజార్డరుతో గొడ్డలి పార్టీ మానసిక అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే... దేశానికి స్వాతంత్ర్యం కూడా తామే తెచ్చానని చెబుతారు. ఆపరేషన్ సింధూర్ కు అవసరమైన డ్రోన్లను కూడా తామే పంపామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. మనకే అనుమానం వచ్చేలా ఫేక్ ప్రచారం చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుంది. సొంత బాబాయి వివేకాను హత్య చేసి నెపం మనపై నెట్టారు. వాళ్ల కార్యకర్తను కారుతో తొక్కించి... ఆ పాపాన్ని మన పైకే నెట్టారు. కబ్జా చేసిన ఆస్తుల కోసం కడపలో అనుచరుడినే చంపేశారు... వాస్తవాలు బయటపడితే ఎదురు దాడి చేస్తున్నారు. నా జీవితంలో రాజకీయ నేతలతో పోరాడాను కానీ... నేరస్తులతో పోరాడలేదు. తొలిసారిగా నేరస్తులతో పోరాడుతున్నాం. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనది అభివృద్ధి.. వాళ్లది అవినీతి... మనది వికాసం... వాళ్లది విధ్వంసం. మనం రిలాక్స్ అయితే.. అబద్ధాలు ప్రపంచమంతా తిరుగుతాయి. అందుకే ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి."అని టీడీపీ జాతీయాధ్యక్షుడు దిశా నిర్దేశం చేశారు.

**ఫ్లెక్సీల కోసం... కుర్చీల కోసం గొడవలొద్దు...**"తెలుగుదేశం పార్టీ అంటేనే క్రమశిక్షణ. కార్యకర్తల నుంచి అధ్యక్షుడి వరకు క్రమశిక్షణతో పని చేయడం పార్టీ మూల సిద్దాంతం. ప్రజలతో సౌమ్యంగా ఉండాలి... అందుబాటులో ఉండాలి. ప్రజలకు-ప్రభుత్వానికి వారధిగా ఉండాలి. నేతలు.. కార్యకర్తలు తప్పు చేస్తే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఈ మధ్య కొన్ని సంఘటనలు జరిగాయి.. నేను చాలా మనస్థాపానికి గురయ్యాను. మనం సుపరిపాలనా యజ్ఞం చేస్తున్నాం.. మన వాళ్లు కూడా సరిగా వ్యవహరించకుంటే బాధ కలుగుతుంది. నేను-పవన్ కళ్యాణ్ చక్కగా ఉంటున్నాం. మంచి రిలేషన్ కొనసాగిస్తున్నాం. ఇదే క్షేత్ర స్థాయిలో ఉన్న కార్యకర్తలు కూడా వ్యవహరించాలి. బీజేపీని కలుపుకుని వెళ్లాలి.. రాష్ట్రానికి-కేంద్రానికి గ్యాప్ లేదు.. రాకూడదు. చిన్నపాటి కలహాలు కూడా రాకూడదు... ఫ్లెక్సీల దగ్గర, ఫొటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామ స్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలి."అని చంద్రబాబు హితవు పలికారు.

**ప్రజలు గమనిస్తున్నారనే స్పృహతో ఉండాలి..** "నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవరిస్తే ప్రజలు హర్షించరు. గతంలో పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశాం... ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు, సెటిల్మెంట్లకు దూరంగా ఉందాం. మనకు ప్రజలు సహకరించారు.. నమ్మకం పెట్టుకున్నారు.. ప్రస్తుతం ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. ఎవరైనా అధికారం ఉందని ఇగోలకు పోతే.. భవిష్యత్తులో నష్టం జరుగుతుంది. నేతలు తమ కింద వాళ్లకు కూడా సత్ప్రవర్తనను నేర్పించాలి. కీలక పదవుల్లో ఉన్న వారు తప్పు చేస్తే మీడియాలో హెడ్డింగులు వస్తాయి. అనునిత్యం పని చేయడంతోపాటు.. పార్టీ క్రమశిక్షణను కూడా కాపాడాలి. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా ఉండొద్దు... మళ్లీ మళ్లీ ఎన్నిక కావాలి. అందరూ మనస్పర్థలు లేకుండా పని చేయాలి. తాను లేకుండా ఎంపీ తమ ప్రాంతానికి రాకూడదని ఎమ్మెల్యేలు అనడం కరెక్ట్ కాదు. టిక్కెట్ ఇచ్చిన వారి వెంటే కేడర్ ఉంటారు. ఇదే టీడీపీ స్పెషాల్టీ. లీడర్లు ఈ విషయాన్ని నిత్యం గుర్తుంచుకోవాలి. పర్మిషన్లతో పదవులు ఇవ్వరు.. పని చేసిన వారికే పదవులిస్తాం. అన్నీ తెలుసని తప్పులు చేయొద్దు.. నేర్చుకుందాం.. రాష్ట్రానికి ఉపయోగపడాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కోసం వినూత్న పథకం

దిశగా తగు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో వైద్యారోగ్య శాఖను ఆదేశించారు. ఈమేరకు విస్తృత చర్చలనంతరం 104 వాహనాల ద్వారా అమలుకానున్న పౌరుల ఆరోగ్య తనిఖీ(సిటిజన్ హెల్త్ స్క్రీనింగ్) పథకానికి మంత్రి ఆమోదం తెలిపారు.

**కొత్త పుంతలు తొక్కనున్న 104 సేవలు :**
ఇప్పటి వరకు 104 సంచార వైద్య వాహనాల ద్వారా గ్రామ స్థాయిలో 15 రోజులకోసారి 6 రకాల పరీక్షలు మాత్రమే జరుగుతున్నాయి. అవి...ర్యాండమ్ బ్లడ్ షుగర్, యూరిన్ షుగర్, హిమోగ్లోబిన్, మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు ర్యాపిడ్ డయోగ్నొస్టిక్ టెస్ట్, యూరిన్ అల్బుమిన్ మరియు గర్భధారణ నిర్ధారణకు మూత్ర పరీక్ష. ఇవి కూడా ఎక్కువ భాగం అంతగా ఖచ్చితమైన ఫలితాలివ్వని ర్యాపిడ్ కిట్స్ ద్వారా జరుగుతున్నాయి. దీంతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వ్యక్తుల డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల తయారీ కావడంలేదు. దీనికి భిన్నంగా నూతన 104 సేవల అమల్లో భాగంగా 11 అంశాలకు సంబంధించి గుర్తించిన ప్రతి వ్యక్తికీ మొత్తం 47 రకాల పరీక్షలు జరుగుతాయి. వీటి వివరాలు: కాలేయ సంబంధిత పరీక్షలు(ఎల్ఎఫ్టి)-8, మూత్ర విశ్లేషణ-6, కొవ్వు సంబంధిత పరీక్షలు(లిపిడ్ ప్రొఫైల్)-5, తెల్ల రక్త కణాల కౌంట్-5, ఎర్ర రక్త కణాల కౌంట్-5, ఎలక్ట్రొలైట్ పరీక్షలు-4, మూత్ర పిండాల పరీక్షలు(ఆర్ ఎఫ్టి)-3, గ్లూకోజ్ పరీక్షలు-3, కోయాగ్యులేషన్ పరీక్షలు(రక్తం గడ్డకట్టడానికి సంబంధించి)-2, ఇఎస్ఆర్( ఇన్ఫెక్షన్కు సంబంధించి)-1 తోపాటు 5 ఇతర పరీక్షలు.

**ప్రయోజనం :** ఈ సమగ్ర వైద్య పరీక్షల ఫలితాల ఆధారంగా పౌరుల ఆరోగ్య స్థితికి సంబంధించి వ్యక్తిగత స్థాయిలో డిసీజ్ ప్రొఫైల్స్ మరియు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందించి సంజీవని పథకం కింద ఆయా వ్యక్తులకు ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ముమ్ముందు రోగాల నివారణకు చేపట్టాల్సిన విషయాలపై తగు సూచనలు అందించడం జరుగుతుంది. ఈమేరకు ఈ సమగ్ర వైద్య పరీక్షల ప్రారంభం రాష్ట్ర ప్రజల ఆరోగ్య సంరక్షణ దిశగా ఎంతో ప్రాముఖ్యమైన చర్య అని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.

**సర్వీస్ ప్రొవైడర్ పాత్ర :**
మొదటి దశలో ఐదేళ్ల కాల పరిమితితో కూడిన ఈ పథకంలో భాగంగా...మొత్తం 904 వాహనాలతో 104 సంచార వైద్య సేవల్ని నిర్వహిస్తున్న సర్వీస్ ప్రొవైడర్ ప్రతి వాహనంలోనూ సెమీ ఆటోమెటిక్ బయో కెమిస్ట్రీ ఎనలైజర్, సిబిసి మెషీన్ 3 పార్ట్ ఎనలైజర్, మైక్రోస్కోప్ మరియు ఇంక్యుబేటర్ను స్వంత ఖర్చుతో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వీటితో పాటు వివిధ పరీక్షల నిర్వహణకు అవసరమయ్యే రిఏజెంట్లను ఇతర వస్తువులను కూడా సమకూర్చాలి. ప్రతి వాహనం రోజుకి 20 మంది చొప్పున నెలలో 26 పని దినాల్లో మొత్తం 520 మందికి 47 చొప్పున పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది.

**సత్వర ప్రారంభానికి మంత్రి ఆదేశం :** విస్తృత ప్రయోజనాల లక్ష్యంగా రూపొందించిన ఈ పథకాన్ని అతి త్వరలో ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాల్సిందిగా శాఖ ఉన్నతాధికారులను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. రెండు నెలల్లో ఈ సేవల్ని ప్రారంభించడానికి కృషి చేస్తున్నామని అధికారులు మంత్రికి వివరించారు.

# ఆంధ్రప్రదేశ్ పదవ తరగతి విద్యార్థులకు బిగ్ అలర్ట్

ఈ ఏడాది 6.30 లక్షలమంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాశారు. ఫలితాల విడుదలకు సంబంధించిన ప్రక్రియను ప్రభుత్వ పరీక్షల విభాగం ఇప్పటికే పూర్తి చేసింది. 10వ తరగతి విద్యార్థులు వారి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్ నంబర్తో http://results.bse.ap.gov.in, https://www.manabadi.co.in/ద్వారా ఫలితాలను పొందవచ్చు. అదేవిధంగా మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్లో ఈ ఏడాది మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో 6.30 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఫలితాలకోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. వాస్తవానికి మే 3 లేదా 4 తేదీల్లో టెన్త్ ఫరీక్షల ఫలితాలు విడుదల అవుతాయని మొదట వార్తలు వచ్చాయి. అయితే, మూల్యాంకన ప్రక్రియ వేగంగా పూర్తి కావడంతో గురువారం ఫలితాల విడుదలకు విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు మన మిత్ర వాట్సాప్ ద్వారా, రాజూగ్రా మొబైల్ యాప్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చు. రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుంచి వాట్సాప్ ద్వారా ఆప్షన్స్ సెలక్ట్ చేసుకుని.. హాల్ టికెట్ నంబర్ పంపితే మార్కుల వివరాలు మెసేజ్ రూపంలో వస్తాయి. మార్చి 16వ తేదీన పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయి. అనకాపల్లి జిల్లాలో మొత్తం 20,577 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వీరిలో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 14,309 మంది ఉన్నారు. వారంతా ఉత్కంఠగా ఫలితాల కోసం నిరీక్షిస్తున్నారు. ఆయా జిల్లాల్లోని విద్యార్థులంతా ఆసక్తిగా ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.

## పార్టీబలోపేతం చేయడానికి లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారు

యువగళంతో మొదలై, నవగళంగా విస్తరించి పార్టీ శ్రేణుల్లో చైతన్యాన్ని రగిల్చిందని, కార్యకర్తలను సైనికులుగా తీర్చిదిద్దిన తెలుగుదేశం సేనాని అని కొనియాడారు. మహిళలు, యువతకు పార్టీలో పెద్దపీట వేస్తూ,యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో లోకేష్ ముందున్నారని తెలిపారు. 44 సంవత్సరాల క్రితం పార్టీ ఉన్న విలువలను కొనసాగిస్తూ అదే దిశలో ముందుకు నడిపిస్తున్న యువ నాయకుడని అభిప్రాయపడ్డారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి లోకేష్ కృషి చేస్తున్నారని, తెలుగు జాతి ఉన్నంతవరకు పార్టీ కొనసాగుతుందన్నారు. ఇదే సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన పల్లా శ్రీనివాస్ కు, అలాగే పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తనకు రెండోసారి పొలిట్ బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు తన జీవితంలో అత్యంత సంతోషకరమైన రోజుగా పేర్కొన్న ఆమె, తెలుగుదేశం పార్టీ తనకు పుట్టినిల్లు వంటిదని తెలిపారు. ఇలాంటి ఉన్నతమైన పదవి దక్కడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొంటూ, జీవితాంతం పార్టీకి రుణపడి ఉంటానని అన్నారు. పార్టీ మరింత బలోపేతం కావడానికి తన వంతు కృషి చేస్తానని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## ఆకివీడు రామాలయ కేసు డిస్పోజ్ చేసిన హైకోర్టు

రిట్ పిటిషన్తో పాటు కోర్టుధిక్కరణ పిటిషన్ కూడా పెండింగ్లో ఉన్నాయని కోర్టు తెలిపింది. అక్కడే తేల్చుకోవాలని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ పిల్ను ముందుగా డిస్మిస్ చేస్తామని హైకోర్టు చెప్పగా.. పిల్ తరఫున హాజరైన న్యాయవాది శ్రవణ్ కుమార్ డిస్పోజ్ చేయాలని అభ్యర్థించారు. దీంతో పిల్ను డిస్పోజ్ చేస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ధర్మాసనం ప్రకటించింది.

# తిరుపతికి తగ్గిన విమాన ప్రయాణాలు

మొదటి పేజీ తరువాయి

గతంలో రోజూ ఉదయం ఏడు గంటల నుంచి హైదరాబాదు నుంచి తిరుపతికి ఐదు విమాన సర్వీసులు నడిచేవి. ఈక్రమంలో మధ్యాహ్నం 11 గంటలకే 200 టికెట్ల కోటా విక్రయాలు పూర్తయ్యేవి. ఇటీవల యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ధరలు భారీగా పెరిగాయి. విమాన టికెట్ల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇందులో భాగంగానే ప్రయాణికుల రాకపోకలు చాలావరకు తగ్గిపోయిన క్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చే కొన్ని విమాన సర్వీసులను రద్దు చేశారు. సాధారణంగా శ్రీవాణి టికెట్లు కలిగిన భక్తులకు అదేరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి దర్శనం కల్పిస్తారు. ఈక్రమంలో రెండు గంటల ముందు అంటే మధ్యాహ్నం రెండు గంటలకు విమానాశ్రయంలోని కౌంటర్ను మూసివేస్తున్న క్రమంలో రోజూ 50 నుంచి 100 టికెట్లు మిగిలిపోతున్నాయి. ఈ నెల ఒకటో తేదీ నుంచి 22వ తేదీ వరకు పరిశీలిస్తే 4,400 టికెట్లు అందుబాటులో ఉంచితే 2,980 విక్రయం కాగా, 1420 మిగిలిపోయాయి. తాజాగా మంగళవారం కూడా 90 టికెట్లు విక్రయం కాగా, 110 టికెట్లు మిగిలిపోయాయి. మామూలుగానే శ్రీవాణి టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈక్రమంలో మిగిలిన టికెట్లను ఆన్లైన్ కరెంట్



బుకింగ్ ద్వారా కేటాయిస్తే మిగిలిన భక్తులు వినియోగించుకుంటారని, లేదా తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలకు విపరీతమైన ఒత్తిడి నెలకొంటున్న సమయంలో సిఫార్సులపై కేటాయించినా ఈ టికెట్లు వృథా కావనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త

ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్లైన్ నంబర్కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 'డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్రత్త!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు. పోలీసు అధికారులు లేదా ప్రభుత్వ ప్రతినిధులుగా నటిస్తూ వీడియో కాల్స్ ద్వారా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అజ్ఞాత కాల్స్, సందేహాస్పద లింకులు, ఓటీపీలు ఎప్పటికీ షేర్ చేయకండి. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించండి లేదా 1930 సైబర్ హెల్ప్లైన్కు కాల్ చేయండి. స్మార్ట్గా ఉండండి, సురక్షితంగా ఉండండి. ఒక్క క్లిక్ మీ భవిష్యత్తును మార్చొచ్చు. జాగ్రత్తగా ఆలోచించండి' అని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

## మోదీ హైదరాబాద్ సభకు 'జనాగ్రహ సభ'గా నామకరణం

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు 'జనాగ్రహ సభ'గా రాష్ట్ర బీజేపీ నేతలు నామకరణం చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, విపక్ష బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను (ఆగ్రహాన్ని) ఓట్లుగా మలుచుకోవాలన్నది బీజేపీ ఉద్దేశ్యం. ఈ సభను రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా నిర్వహించేందుకు బీజేపీ నేతలు సన్నద్ధమవుతున్నారు. సుమారు 3 లక్షల మందిని సభకు తరలించడం ద్వారా అటు కాంగ్రెస్కు, ఇటు బీఆర్ఎస్కు తమ బలాన్ని చాటాలని భావిస్తున్నారు. మరోవైపు, కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, జహీరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ, నేషనల్ హైవేల విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేయడం ద్వారా 'డబుల్ ఇంజిన్ సర్కార్' ఆవశ్యకతను ప్రధాని నొక్కి చెప్పనున్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో పట్టు సాధించేందుకు మోదీ పర్యటనను ఒక గొప్ప అవకాశంగా వాడుకోవాలని కమలనాథులు భావిస్తున్నారు. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ బిల్లు అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మహిళా ఓటర్లను ఆకర్షించే అవకాశం ఉంది.

## త్వరగా బుద్ధి తెచ్చుకోండి..

ఈ ఫొటోకి 'ఇకపై మంచివాడిగా ఉండను' అని క్యాప్షన్ పెట్టారు. ఒప్పందానికి సంబంధించి ఇరాన్ సరైన మార్గాన్ని ఎంచుకోలేకపోతుందని ఆయన మండిపడ్డారు. అణ్వాయుధ రహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో వారికి (ఇరాన్ నేతలకు) తెలియదు అని పేర్కొన్నారు. కాగా, వారు త్వరగా బుద్ధి తెచ్చుకోవడం మంచిది అని ట్రంప్ ఇరాన్ నేతల్ని హెచ్చరించారు. వాషింగ్టన్ ప్రతిపాదించిన షరతులను టెహ్రాన్ ప్రతిఘటిస్తూనే ఉంటే, మరింత దూకుడు విధానాన్ని అవలంబించే అవకాశం ఉందని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.



# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం చేయండి : కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశం

**మే 1న పమిడిముక్కలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన**

**బుధవారం రాత్రికల్లా పనులు పూర్తి కావాలి..అధికారులకు డెడ్ లైన్**

**కపిలేశ్వరపురం, పమిడిముక్కల గ్రామాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే నెల 1వ తేదీన పామర్రు నియోజకవర్గం, పమిడి ముక్కల మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది. బుధవారం ఉదయం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఏ చిన్న లోపం లేకుండా, బుధవారం రాత్రి కల్లా అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.హెలిప్యాడ్ నుంచి ప్రజావేదిక వరకు.. కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలనతొలుత కపిలేశ్వరపురం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. బారికేడ్ల నిర్మాణం, అతిథుల కోసం షామియానాల ఏర్పాటు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం పమిడి ముక్కలలో జరుగుతున్న ప్రజా వేదిక నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల వేగంపై అసహనం వ్యక్తం చేశారు. ఎర్రమట్టి తోలకం, అప్రోచ్ రోడ్ల నిర్మాణం, ప్రదర్శనశాలల ఏర్పాటులో వేగం పెంచి తీరాలని అధికారులను



హెచ్చరించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ప్రోటోకాల్ విషయంలో గానీ, ఏర్పాట్లలో గానీ ఎటువంటి జాప్యం జరగకూడదు. పారిశుధ్యం నుంచి తాగునీటి సరఫరా వరకు అంతా పకడ్బందీగా ఉండాలి.— డీకే బాలాజీ, జిల్లా కలెక్టర్లబ్ధిదారులతో ముఖాముఖి - జాబితా సిద్ధంముఖ్యమంత్రి పర్యటనలో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులతో ముఖాముఖి కార్యక్రమం ఉండనుంది. దీని కోసంకార్మికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి.శ్రమశక్తి బహుమతి గ్రహీతలు, మెటర్నిటీ బెనిఫిట్స్ లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేయాలి.వీరంకి లాకులలోని ఎన్టీఆర్ కాలనీలో సీఎం చేతుల మీదుగా పెన్షన్లు తీసుకునే లబ్ధిదారులను ఖరారు చేయాలి.ప్రజల సౌకర్యాలే ప్రథమంప్రజావేదిక వద్దకు తరలివచ్చే ప్రజలకు ఎండ వేడి నుంచి ఉపశమనం కలిగించేలా చల్లని తాగునీరు, సంచార మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కలెక్టర్ సూచించారు. పర్యటన సాగే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ వైద్య బీమా కమిషనర్ శ్రీ ఆంజనేయులు, ఉయ్యూరు ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీ బాలసుబ్రమణ్యం, కార్మిక శాఖ డి సి ధనలక్ష్మి, ఆర్ & బి ఈఈ శ్రీ లోకేష్, డి ఈ బలరాం, తహసిల్దారు నవీన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీరంకిలాకులో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా నేతలు



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు మే 1వ తేదీన పమిడిముక్కల మండలం, వీరంకిలాకు గ్రామంలో నిర్వహించనున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను కూటమి నాయకులు బుధవారం క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు.హెలిప్యాడ్ మరియు సభా ప్రాంగణ సందర్శనకృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాసు, జిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, బందరు టౌన్ రైతు అధ్యక్షులు బడే రమణ, 47వ డివిజన్ ఇంచార్జ్ ఆళ్ల మాధవ తదితరులు అధికారులతో కలిసి హెలీప్యాడ్ మరియు సభా ప్రాంగణ స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు.ముఖ్య నేతల దిశానిర్దేశం ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు కార్యక్రమం అత్యంత విజయవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు సూచించారు.అధికారులు, కూటమి నాయకులు, మరియు కార్యకర్తలు ఒకే తాటిపై నిలిచి ఈ పర్యటనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సభా వేదిక, బారికేడ్లు, మరియు ప్రజల రాకపోకలకు సంబంధించి తగిన సూచనలు అందించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశాం. కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తాం.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొని ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.



# ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ దేశానికే దిక్సూచి

**మంత్రి కందుల దుర్గేష్**

**విద్యాశాఖలో మంత్రి లోకేష్ మార్క్ సంస్కరణలతో అక్షరాలా అమలవుతున్న కొఠారి కమిషన్ ఆశయాలు..విద్యా సంస్కరణల సారథి మంత్రి నారా లోకేష్‌పై మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు**



**నాణ్యమైన కిట్లు, పోషక ఆహారం.. ప్రభుత్వ బడిలో కార్పొరేట్ స్థాయి వసతులు.. అంగన్‌వాడీ నుంచే అక్షర ప్రయాణం మొదలవ్వాలని మంత్రి దుర్గేష్ ప్రకటన**

**కార్పొరేట్‌కు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలు..మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి - మీ బిడ్డ భవిష్యత్తును వెలిగించండి అంటూ తల్లిదండ్రులకు మంత్రి దుర్గేష్ పిలుపు**

**ప్రభుత్వ బడి గెలుస్తోంది - నిలుస్తోంది.. మన బడులను భవితకు, చరితకు సాక్ష్యాలుగా నిలుపుదామని కలెక్టర్లు, యంత్రాంగానికి మంత్రి దుర్గేష్ పిలుపు**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

"దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది" అన్న డాక్టర్ దౌలత్ సింగ్ కొఠారి మాటలను అక్షరాలా నిజం చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టారని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి లోకేష్ పర్యవేక్షణలో దాదాపు 16,000 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని అత్యంత సమర్థవంతంగా నిర్వహించి ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తీసుకువచ్చారని బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బడుల్లో పిల్లల చదువులకు అనువైన వాతావరణం కల్పించడంలో మంత్రి లోకేష్ రాజీలేని కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ అన్నారు. నాణ్యమైన యూనిఫాంలు, పుస్తకాలు, షూ, బ్యాగులతో పాటు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం ద్వారా ఏటా రూ.15,000 అందిస్తూ కూటమి ప్రభుత్వం పేద తల్లులకు కొండంత అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు.శనివారం 'నో బ్యాగ్ డే' ద్వారా ఆటపాటలు, నైతిక విలువల బోధనతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి విశాలమైన ఆట స్థలాలు, యోగా శిక్షణ, కళలు మరియు సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అత్యున్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మెరుగైన బోధన అందిస్తున్నామన్నారు. "కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మన ప్రభుత్వ బడి గెలుస్తోంది.. నిలుస్తోంది. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ఈ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించండి" అని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీలు సమన్వయంతో పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను దేశానికే దిక్సూచిగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

# చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్వచ్ఛ పదం కార్యక్రమం

ప్రజాభూమి పెడన



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలను అనుసరించి ప్రతి బుధవారం మండల ప్రధాన కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్ళు రోడ్లు మరియు గ్రామానికి గ్రామానికి మధ్య గల రోడ్ల పక్క చెత్తను తొలగించుటకు స్వచ్ఛ పథం అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది . ఈరోజు స్వచ్ఛపదం కార్యక్రమం నందమూరు నుండి కాకర్లమూడి వరకు రోడ్డు పక్కన గల చెత్తను తొలగించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు మన్నే శ్రీనివాస్ నీటి సంఘం అధ్యక్షులు పరసా నాగరాజు కాకర్లమూడి సర్పంచ్ పరసా నాగ కామేశ్వరరావు పెడన ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి హేమప్రకాష్ నందమూరి పంచాయతీ కార్యదర్శి జానకి లక్ష్మి మడక పంచాయతీ కార్యదర్శి రాజా కాకర్లమూడి పంచాయతీ కార్యదర్శి శివ నాగరాజు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు పంచమ వర్ధంతి కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి పెడన



బంటుమిల్లి మండలం బంటుమిల్లి గ్రామంలో మాజీ టీటీడీ చైర్మన్, చీఫ్ విప్, మరియు మాజీ శాసనసభ్యులు కాగిత వెంకట్రావు పంచమ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి గ్రామంలో హీరో షోరూం దగ్గర కాగిత వెంకట్రావు పంచమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి చలివేంద్రాన్ని ప్రారంభించరు.. అనంతరం లక్ష్మీపురం అంబేద్కర్ సెంటర్ వద్ద కాగిత వెంకట్రావు పంచమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మజ్జిగ పంపిణీ చేసిన పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ బాధితులకు పిఏడి పై అవగాహన అవసరం : డా. శ్రీకాంత్ రాజు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి





డయాబెటిస్ రోగులలో కాళ్లకు రక్తప్రసరణ తగ్గే సమస్య అయిన పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ (పి ఏ డి ) పై అవగాహన అత్యవసరమని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ యూనిట్) సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్, ఎండోవాస్కులర్ సర్జన్ మరియు క్లినికల్ డైరెక్టర్ డా. ఎస్. శ్రీకాంత్ రాజు పేర్కొన్నారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. పెరుగుతున్న ముప్పు డయాబెటిస్ ఉన్నవారిలో పిఏడి సమస్య వేగంగా పెరుగుతోంది. ఈ వ్యాధి తీవ్రంగా ఉంటే చిన్న గాయాలు కూడా మానకుండా పుళ్లుగా (ఉలసర్స్ ) మారే ప్రమాదం ఉంది.నడిచేటప్పుడు కాళ్లలో నొప్పి రావడం, కాళ్లు త్వరగా అలసిపోవడం, పాదాలు చల్లగా ఉండ టం, మానని గాయాలు ఏర్పడటం మరియు వేళ్లు నల్లబడటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.సకాలంలో రక్తప్రసరణ పరీక్షలు మరియు డాప్లర్ స్కాన్ వంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ సమస్యను ముందుగానే గుర్తించవచ్చు.రక్తంలో చక్కెర స్థాయిని కచ్చితంగా నియం త్రిం చుకోవాలి.ధూమపానం పూర్తిగా మానేయాలి.ప్రతిరోజూ పాదా లను పరీ క్షించుకోవాలి.అవసరమైతే మందులు లేదా యాంజియోప్లాస్టీ వంటి ఆధునిక చికిత్సలు అందు బాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.ముందస్తు అవగాహన మరియు సకాలంలో చికి త్సతో కాలు కోల్పోయే ప్రమాదాన్ని (అంప్యూటేషన్ ) పూర్తిగా నివారించవచ్చని డా. శ్రీకాంత్ రాజు స్ప ష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ ఏజీఎం సంతోష్ కుమార్, ఏపీ మేనేజర్ కే చంద్రశేఖర్ మరియు విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఆర్. శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో కూటమి ఐక్యత.. మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో ముగిసిన వివాదం

**కార్యకర్తకు కొండంత అండగా ఎంపీ బాలశౌరి భరోసా.. బండి రామకృష్ణ చర్చలు సఫలం**

**కోర్టు స్టే ఎత్తేయగానే ఇంటి వద్దకే వచ్చి ప్లాన్ అప్రూవల్ ఇస్తాం మంత్రి కొల్లు రవీంద్ర హామీ**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

నియోజకవర్గంలో గత కొద్దిరోజులుగా ఉద్రిక్తతకు దారితీసిన జనసేన కార్యకర్త ఇంటి కూల్చివేత వివాదం ఎట్టకేలకు శుభం కార్డు పడింది. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీసుకున్న సానుకూల నిర్ణయం, ఎంపీ వల్లభనేని బాలశౌరి అందించిన నైతిక మద్దతుతో కూటమి శ్రేణుల మధ్య నెలకొన్న విభేదాలు తొలగిపోయాయి. అభివృద్ధి పథంలో తెలుగుదేశం - జనసేన పార్టీలు కలిసి నడవాలని నిర్ణయించుకోవడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.మంత్రి కొల్లు రవీంద్ర పెద్దరికం - వివాదానికి ముగింపుఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించడంలో మంత్రి కొల్లు రవీంద్ర కీలక పాత్ర పోషించారు. జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణతో జరిపిన చర్చల్లో మంత్రి ఎంతో ఉదారంగా స్పందించారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న స్టేటస్ కో ఎత్తివేయగానే, అధికారులే స్వయంగా బాధితుడి కి మున్సిపాలిటీ ప్లాన్ అప్రూవల్‌ను అందజేస్తారు అని మంత్రి గట్టి హామీ ఇచ్చారు. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా పూర్తి సహకారం అందిస్తామని, కూటమిలో ఎవరికీ అన్యాయం జరగనివ్వమని మంత్రి స్పష్టం చేయడం ఇరు పార్టీల నేతల్లో నమ్మకాన్ని నింపింది.భరోసా ఇచ్చిన ఎంపీ బాలశౌరి.. కార్యకర్తలకు కొండంత ధైర్యంమరోవైపు, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఈ సమస్య మొదలైనప్పటి నుండి బాధితుడికి అండగా నిలిచారు. కార్యకర్త ఇల్లు నష్టపోయిన వెంటనే స్పందించిన ఆయన, ఆ ఇంటిని స్వయంగా తానే కట్టిస్తానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. బాలశౌరి ఇచ్చిన ఈ అభయం కార్యకర్తలకు కొండంత ధైర్యాన్ని ఇచ్చింది. ఎంపీ బాలశౌరి అచంచల మద్దతు మరియు బండి రామకృష్ణ చొరవతో ఈరోజు బాధితుడికి న్యాయం చేకూరిందని జనసేన శ్రేణులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాయి.కార్యకర్తల కోసమే మా పోరాటం బండి రామకృష్ణవివాదం పరిష్కారం అనంతరం డీసీఎం చైర్మన్, జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. అన్యాయం జరిగిన చోట పార్టీ వెనకడుగు వేయదు. మంత్రి రవీంద్ర సానుకూల స్పందన, ఎంపీ బాలశౌరి భరోసాతో నేడు న్యాయం జరిగింది. ఈ విజయం కూటమి ఐక్యతకు నిదర్శనం అని పేర్కొన్నారు.



# టిడిపికి కొత్త ఊపు

**లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు**

**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణం**

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జాతీయ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే సమయంలో మంత్రి నారా లోకేష్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా (వర్కింగ్ ప్రెసిడెంట్‌గా) బాధ్యతలు స్వీకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించిన నారా లోకేష్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో పా ర్టీ ప్రముఖులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి రాజ్యసభ సభ్య లు సానా సతీష్ బాబు పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్ర మంలో నారా లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రమాణ స్వీకారం చేయడం పార్టీకి నూతన ఉత్సాహా న్ని నింపిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు అభిప్రాయపడ్డారు. అలాగే జాతీయ ఉపాధ్యక్షుడిగా ప్రమాణం చేసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యత లను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో మరింత కృషి చేస్తా నని, నాయకత్వం సూచించిన దిశానిర్దేశాలను పాటిస్తూ ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.



# ప్రజల ప్రాణాలతో హోటళ్ల వ్యాపారం

**మచిలీపట్నంలో కాక నూనె మాఫియా**

**లక్ష్మీ, రేవతి టాకీస్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పరిసరాల్లో బరితెగింపు**

**ఒకే నూనెను రోజులు తరబడి వాడటంపై వెల్లువెత్తుతున్న నిరసనలు**

**తిన్నవారికి గ్యాస్ట్రిక్, గుండె సంబంధిత వ్యాధులు.. అధికారులు నిద్రపోతున్నారా?**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

బయట హోటల్‌కు వెళ్లి టిఫిన్ చేస్తున్నారా? బేల్ పూరీ, బజ్జీలు ఇష్టంగా తింటున్నారా? అయితే జాగ్రత్త మీరు తినేది ఆహారం కాదు.. విషమని స్థానిక పరిస్థితులు హెచ్చరిస్తున్నాయి. మచిలీపట్నం నగరంలోని పలు ప్రముఖ ప్రాంతాల్లో హోటల్ యజమానులు లాభార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో పచ్చిగా చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా లక్ష్మీ టాకీస్, రేవతి టాకీస్ మరియు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, రమానాయుడుపేట, ఇలా ఒకటి ఏముంది పలు సెంటర్లలోని టిఫిన్ సెంటర్లు, బేకరీలు నరకానికి ద్వారాలుగా మారుతున్నాయని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒకే నూనె.. వందల వంటకాలు కాక నూనె మాయాజాలం వార్తల్లో వస్తున్న ప్రధాన ఆరోపణ ఏమిటంటే.. టిఫిన్ హోటల్, బేకరీ మరియు భోజన హోటల్ నిర్వహిం చడం. ఇది వారికి నాణ్యతను తుంగలో తొక్కం దుకు అవ కాశంగా మారింది.మొద టి రోజు స్వీట్లు, హాట్ ఐటమ్స్ వండు తారు. రెండో రోజు అదే నూనెలో బజ్జీలు, గారెలు, పకోడీ లు వేస్తారు.చివరికి ఆ మిగిలిపోయిన నల్లటి కాక నూనెను భోజన హోటళ్లలో బిర్యానీలు, కూరల తయారీకి వినియోగిస్తున్నారు.పదేపదే మరిగిం చిన నూనెలో కార్సినోజెనిక్ వంటి ప్రమాదకర రసాయనాలు పుట్టుకొస్తాయని, ఇవి క్యాన్సర్, గుండె పోటు వంటి జబ్బులకు కారణమవుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నా, యజమానులకు మాత్రం పైసలే పరమావధిగా మారాయి.యాంత్రిక జీవనం.. ఆరోగ్యానికి శాపంఉరుకుల పరుగుల జీవితంలో ఇంటి వద్ద వండుకునే సమయం లేక సామాన్యులు, విద్యార్థులు హోట ళ్లపై ఆధారపడుతుంటే, దీన్ని హోటల్ యాజ మాన్యాలు అదునుగా తీసుకుంటున్నాయి. చిన్న వయసులోనే విద్యార్థులు గ్యాస్ట్రిక్ సమస్యలతో ఆసుపత్రుల పాలవుతున్నారు. పరిశుభ్రత లేని వంటగదులు, ఈగలు ముసిరే ఆహార పదార్థాలు మచిలీపట్నంలోని పలు హోటళ్లలో సర్వసాధారణ దృశ్యాలుగా మారాయి.అధికారుల మౌనం.. అక్రమార్కులకు వరంప్రజల ఆరోగ్యం ఇంతలా దెబ్బతింటున్నా ఆహార భద్రత అధికారులు (Food Safety Officers) ఎందుకు మౌనంగా ఉన్నారని నగర ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రాజకీయ ఒత్తిళ్లకు తలవొగ్గి తనిఖీలు చేయడం లేదా?అక్రమ వసూళ్లకు అలవాటు పడి ప్రాణాలను బలి ఇస్తున్నారా?బడా హోటళ్లపై చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా? మచిలీపట్నం నగరంలోని ప్రతి హోటల్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘించే హోటళ్ల లైసెన్సులను తక్షణమే రద్దు చేయాలి. రాజకీయ అండదండలు ఉన్నా సరే, ప్రజల ప్రాణాల కంటే ఎవరూ ఎక్కువ కాదని అధికారులు గుర్తించాలి. హోటల్ యజమానులు తమ వైఖరి మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.జాగ్రత్త మచిలీపట్నం.. మీరు తినే ప్రతి ముద్దలోనూ విషం ఉండొచ్చు.

ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
గురువారం 30, ఏప్రిల్ 2026

## విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను ఉపయోగించుకోవాలి.



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

పెదపాడు శాఖా గ్రంధాలయం నందు వేసవి సెలవుల్లో భాగంగా విజ్ఞాన శిబిరంలోని బుధవారం విద్యార్థిని, విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ అట్లూరి సతీష్ జనరల్ నాలెడ్జ్ గురించి చెప్పి దానిలోని కొన్ని ప్రశ్నలు అడిగి విద్యార్థులకు వివరణ అందించారు. విద్యార్థులచే కథలు చదివించడం, కథలు చెప్పించడం నిర్వహించారు. లూడో,చెస్ ఆటలు ఆడించి వాటిలోని మెలుకువలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయాధికారి దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. పాల్గొనిన విద్యార్థిని, విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

### వాహన ప్రమాదాలు జరగకుండా

# ప్రజలు సురక్షితమైన ప్రయాణాలు చెయ్యడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- లాభాపేక్ష లేకుండా ఏపీఎస్ ఆర్టీసీ, రవాణా శాఖలో వినూత్నమైన మార్పులతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం.
- రూ.3.50 కోట్లతో ఆటోమేటెడ్ వాహన టెస్టింగు స్టేషన్‌ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు.

పెదపాడు మండలం కలపర్రు ఓల్డ్ టోల్ ప్లాజాలో బుధవారం రూ 3.50 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం పొందిన పద్మవో ఆటో టెక్ సర్వీసెస్ వాహన ఫిట్నెస్ కేంద్రం ఆటోమేటెడ్ టెస్టింగు స్టేషన్ ( ఏ టి ఎస్) ను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర మంత్రితో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వాహన ప్రమాదాలు జరగకుండా ప్రజలు సురక్షితమైన ప్రయాణాలు చెయ్యడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వేగంతో పాటు పారదర్శకమైన సేవలు అందించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగు స్టేషన్లను ఏర్పాట్లు చేశామని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వాహనాలు సాంకేతిక స్థితి, రోడ్డు భద్రత ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆటోమేటెడ్ టెస్టింగు స్టేషన్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేస్తుందని అన్నారు. లాభాపేక్ష లేకుండా ఏపీఎస్ ఆర్టీసీ, రవాణా శాఖలో వినూత్నమైన మార్పులతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని అన్నారు. వాహనాలు ఫిట్‌నెస్‌ను ఖచ్చితంగా, పారదర్శకంగా పరీక్షించే సౌకర్యాలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని, ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తమ వాహనాలు భద్రతను నిర్ధారించు కోవాలని మంత్రి పిలుపునిచ్చారు. వాహన 'ఫిట్‌నెస్ టెస్టు'కు కొత్త పద్ధతి 9 పరీక్షలు పాసైతే నిమిషాల్లోనే ధ్రువపత్రం పొందవచ్చునని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలుతో అధునాతన సాంకేతికతను జోడించిన రాష్ట్ర ప్రభుత్వం ఆటోమేటెడ్‌గా పరీక్షించిన తర్వాతే జిల్లాలలో ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటివరకు మ్యానువల్‌గా జరిగే వాహన ఫిట్‌నెస్ పరీక్షలు స్థానంలో ఆధునిక, సాంకేతిక యంత్రాలు ద్వారా స్వయంచాలక పరీక్షలు జరుగుతాయని అన్నారు. ఖచ్చిత మైన ఫిట్‌నెస్ వాహనం కండిషన్‌లో ఉందని యంత్రాలు నిర్ధారిస్తేనే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ జారీ చేయబడుతుంది, వేగవంతమైన సేవలు కొరకు నిమిషాల్లోనే వాహన పరీక్షలు పూర్తఅయ్యి ఫిట్నెస్ సర్టిఫికేటు వస్తుందని అన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, లారీలు, జేసీబీలు వంటి అన్ని రకాలు వాహనాలకు ఈ పరీక్షలు తప్పనిసరి అని, ఈ విధానం వల్ల వాహనాలు నాణ్యత మెరుగు పడటంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచనతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు.





దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో వాహన భద్రతకు మరింత ప్రాధాన్యం పెరిగి, ఆటోమేటెడ్ టెస్టింగు స్టేషన్లను ప్రారంభించుకోవడం రవాణా రంగానికి నూతనశకం ప్రారంభమైందని అన్నారు. కూటమి ప్రభుత్వం అనుమతితో ఏలూరులో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మావో ఆటో టెక్ సర్వీసెస్ ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసుకునుట గొప్ప శుభపరిణామం అన్నారు. గత ప్రభుత్వంలో రహదారులు గోతులు మయం వలన, కండిషన్లో వాహనాలు లేకపోవుట ఎన్నో ప్రమాదాలు జరిగి ఎన్నో ప్రాణాలు పోయి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. దశలువారీగా రహదారులు నిర్మాణాలు చేసుకునుట వలన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వాహనాలు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించడం ద్వారా రోడ్డు భద్రత మరింత మెరుగు పడుతుందని, ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడంలో ప్రమాదాలు జరగకుండా కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమీషరు యస్.కె.కరీం, జిల్లా ప్రజా రవాణాధికారి యస్.కె. షబ్నమ్, సెట్ వేల్ సిఇవో కె.యస్.ప్రభాకర రావు, దెందులూరు ఏయంసి చైర్మన్ గారపాటి రామసీత, జిల్లా రవాణా శాఖ, ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు, పద్మవో ఆటో టెక్ యాజమాన్య ప్రతినిధులు సి.అభినవ, ఆర్.ఉదయ్, టెక్నికల్ సిబ్బంది, వాహన రహదారులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఆక్వా రైతులకు డీజిల్ అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి


## అధికారులు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

మన జిల్లాలోని రైతుల అవసరాలే ప్రధానమని, డీజిల్ ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు తరలిపోకుండా పటిష్టమైన నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి బుధవారం జిల్లాలో డీజిల్ సరఫరాపై అధికారులు, తహశీల్దార్లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో డీజిల్ కొరత లేకుండా సాధారణ స్థితి నెలకొందన్నారు. జిల్లాలో రైతులు, ప్రజల అవసరాలకు సరిపడా డీజిల్ నిల్వలు జిల్లాలో ఉన్నాయని, ప్రజలు డీజిల్ కొరత ఉంటుందేమోనని ఆందోళనలతో అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు జిలాల్లోని రబీలో వరి కోత యంత్రాలు, తదితర అవసరాల నిమిత్తం రైతులకు, ఆక్వా రైతులకు డీజిల్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధిక డిమాండ్ ఉన్న పెట్రోల్ బంక్ ల కు ట్యాంకర్లు పంపేలా చర్యలు తీసుకోవాలని, సదరు బంక్ ల వద్ద సిబ్బందిని నియమించి, డీజిల్ పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటుచేసి, జిల్లా నుండి డీజిల్ తరలిపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుసేవ కేంద్రంలోని సిబ్బంది వారి పరిధిలోని రబీ సాగు చేసిన రైతులు, ఆక్వా రైతుల డీజిల్ అవసరాలను తెలుసుకుని, వారికి అవసరమైన డీజిల్ అందించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఎక్కడైనా రబీ రైతులు, ఆక్వా రైతులు డీజిల్ సమస్యలు ఎదుర్కొంటే సంబంధిత సిబ్బంది బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. డీజిల్ నిల్వలు పూర్తిగా కాకముందుగానే గుర్తించి ఇండెంట్ పెట్రోలు బంక్ యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు కిషోర్, రమణ, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఉద్యానవన అధికారి షాజా నాయక్, ప్రభృతులు పాల్గొన్నారు.



## అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రవాణా శాఖ మంత్రి.



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన వీడు గ్రామంలో గల అభయ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం మంత్రికి ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేదాశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో గోపవరం.

# రూ. 60 లక్షలతో శ్రీశ్రీశ్రీ గుబ్బాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం

- శ్రీశ్రీశ్రీ గుబ్బలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా వైభవంగా శంకుస్థాపన
- నిడదవోలు గడ్డపై కొలువుదీరిన కొంగుబంగారం గుబ్బలమ్మ తల్లి
- మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గం గోపవరం గ్రామంలో వేంచేసియున్న భక్తజన హృదయ నివాసిని శ్రీశ్రీశ్రీ గుబ్బలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ మహోత్కార్యానికి బుధవారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య అంకురార్పణ జరిగింది. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయ పునర్నిర్మాణ పనులకు శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ పుణ్యకార్యంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, భక్తుల పాలిట కొంగుబంగారమై నిలిచిన తల్లిగా పూజలందుకుంటున్న గుబ్బలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం చేపట్టడం పూర్వజన్మ సుకృతమని అభివర్ణించారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధుల విన్నపం మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో చర్చించి నియోజకవర్గంలో మొదటి విడతగా రూ. 60 లక్షల నిధులతో గుబ్బలమ్మ ఆలయ పునర్నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతోంది. అదే విధంగా అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి ఆలయానికి రూ. 2 కోట్లు, సమిశ్రగూడెంలోని ఆలయ అభివృద్ధికి రూ. 1.25 కోట్లు వెచ్చించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు.





అంతకుముందు, ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ కు ఆలయ కమిటీ వారు మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంత్రి కందుల దుర్గేష్, బూరుగుపల్లి శేషారావు లుప్రత్యేక పూజల్లో పాల్గొనగా, అర్చక స్వాములు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## "స్వచ్ఛ పథం" కార్యక్రమంతో ప్రధాన రహదారి శుభ్రత



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆగిరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో "స్వచ్ఛ పథం" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి నుండి విజయవాడ ప్రధాన రహదారి వెంబడి పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో తొలగించారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు నక్కన బోయిన వేణు, తెలుగుదేశం కూటమి నాయకులు, ఎంపీడీఓ అబ్దుల్ సలాం, ఆనందబాబు, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సి.రిజర్వేషన్ కోటపై వినతుల స్వీకరణ కలెక్టర్:ఆర్.మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లోబి. సి. రిజర్వేషన్ కోటాపై విన తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బి. సి. రిజర్వేష న్ కోటాకు సంబంధించి వివిధ సంఘాలు, ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి అభిప్రాయాలు, వినతులను స్వీకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ నోటి ఫికేషన్ జారీ చేసిందన్నారు. ఈ యొక్క ఈ కమి షన్ కు విశ్రాంతి I.A.S అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షత వహిస్తారని ఆయన వెల్లడించారు. బి.సి వర్గాలకు సంబంధించిన సం ఘాలు లేదా అవగాహన కలిగిన వ్యక్తులు తమ అభిప్రా యాలు సూచనలు వినతి పత్రం రూపం లో సంబంధిత ఆధారాలతో సమర్పించాలని జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమా ర్ తెలిపారు. మే 4న కమిషన్ అధ్యక్షుల పర్యటన ఉంటుందన్నా రు. కమిషన్ అధ్యక్షులు రాజీవ్ రంజన్ మిశ్రా మే 4న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథి గృహములోగల సమావేశపు మంది రములో జైలు రోడ్డు నందు బి.సి సంఘా లు, ప్రజా ప్రతినిధులు మరియు సాధారణ ప్రజలతో సమావేశమై అభిప్రాయాలు, సూచనలు మరియు వినతిపత్రాలు స్వీకరించనున్నారని జిల్లా కలెక్టర్, ఆర్ మహేష్ కుమార్ ఆ ప్రక టనలో తెలిపారు. కావున వినతి పత్రాలు సమర్పించా ల్సిన వారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అసోసియేషన్ సొమ్ము కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## అసోసియేషన్ నూతన సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఉప్పులూరి హేమ శంకర్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా.

ఏలూరు టౌన్ ఆటోమొబైల్ మెకానిక్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆటోనగర్ బి.బిట్ కాంప్లెక్స్ నందు అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు అరుణతార నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏలూరు ఆటోనగర్ భూములపై ఉన్న రిజంప్షన్ తొలగించడానికి అసోసియేషన్ సభ్యుల సహకారంతో కమిటీ ఎంతగానో కృషి చేసిందని అభినందనలు తెలియజేశారు. అసోసియేషన్ అభివృద్ధి గురించి సభ్యులందరూ ఐకమత్యంగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి అడపా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో పనిచేసిన కమిటీ అసోసియేషన్ సొమ్మును దుర్వినియోగ పరిచారని, ఆస్తులకు నష్టం కలిగించారని ఆరోపించారు. వాటన్నిటిని తిరిగి అసోసియేషన్ కు జమ చేసేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. రిజంప్షన్ ఇబ్బందులు తొలగిపోయినందున ప్రభుత్వ అధికారులను సంప్రదించి ఆటోనగర్ అభివృద్ధికి కమిటీ కృషి చేయాలని తెలిపారు. అసోసియేషన్ సభ్యులు సయ్యద్ బాబు మాట్లాడుతూ అసోసియేషన్ ఆస్తుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గౌరవ అధ్యక్షులు ఎండి సులేమాన్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం ఆటోనగర్ అభివృద్ధి కోసం కమిటీ పని చేయాలని ఆకాంక్షించారు. సర్వసభ్య సమావేశం కమిటీ సభ్యుల పని విధానంపై చర్చ జరిపి పుప్పాల ముకుందరావు, మాత్రాపు సత్యనారాయణ, గంటా జోగిరాజు, అంగులూరి రాంబాబుల స్థానంలో నూతన సహాయ కార్యదర్శిగా ఉప్పులూరి హేమ శంకర్, బొడ్డు సురేష్, నడిపల్లి శ్రీనివాసరావు, మంతెన వెంకటేశ్వర రావులను కమిటీ సభ్యులుగా సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. జమ ఖర్చులను ఏకగ్రీవంగా ఆమోదించినది. అజెండాలోని అంశాలను చర్చించి తీర్మానించి ఏకగ్రీవంగా అయ్యింది. రాబోవు సంవత్సరానికి అసోసియేషన్ నిర్వహించే కార్యకలాపాలను సర్వసభ్య సమావేశం ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# పోలవరం ప్రాజెక్ట్ పునరావాస కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## భూసేకరణలపై అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వీడియో కాన్ఫరెన్స్.

ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా.

పోలవరం ప్రాజెక్ట్ పునరావాస కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో బుధవారం జిల్లాలో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల ఇళ్ల నిర్మాణం, నిర్వాసితులకు భూ పరిహారం, ప్రభుత్వ ప్రాజెక్టులకు భూసేకరణ, తదితర అంశాలపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిలాల్లో పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఉద్దేశించి ఇళ్లు నిర్మిస్తున్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులు పూర్తిఅయ్యే దశలో ఉన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని, నిర్వాసితులను వెంటనే కాలనీలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి సమయం నిర్మాణ పనులు అనువైన కాలమని, నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇప్పటికే పూర్తి ఐన ఇళ్లలో వినియోగంలో లేని కారణంగా ఏమైనా మరమ్మత్తులు ఉంటె వాటిని కూడా వెంటనే పూర్తిచేయాలన్నారు. నిర్వాసితులకు భూమి కి భూమి పరిహారం అందించేందుకు అవసరమైన భూములు సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. భూసేకరణ ను సంబంధిత గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పీసా కమిటీ అనుమతి పొందాలన్నారు. నూజివీడు ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ అభిషేక్, ఐటిడిఏ పీఓ రాములు నాయక్, ఆర్డీఓ రమణ,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
గురువారం 30, ఏప్రిల్ 2026

# ప్రజా క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మంత్రి కందుల దుర్గేష్



- గోపవరంలో చేత్తో కలుపు తీసి.. చీపురు పట్టి.. స్వయంగా చెత్తను ఎత్తిన రాష్ట్ర మంత్రి దుర్గేష్
- ప్రతి బుధవారం గ్రామాల్లో పారిశుద్ధ్య పండగ.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు
- గోపవరం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్ బహుకరించిన నున్న ధనలక్ష్మిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి దుర్గేష్

**ప్రజాభూమి ప్రతినిధి – నిడదవోలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర'గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆశయ సాధనలో భాగంగా నిడదవోలులో 'స్వచ్ఛపథం' కార్యక్రమం ఉత్సాహంగా ప్రారంభమైంది. బుధవారం నిడదవోలు రూరల్ పరిధిలోని గోపవరం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ స్వయంగా పాల్గొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.

**పారిశుద్ధ్య కార్మికుడి అవతారంలో మంత్రి దుర్గేష్ :** ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పారిశుద్ధ్య కార్మికుల యూనిఫామ్ ధరించి, సామాన్య కార్మికుడిలా క్షేత్రస్థాయిలోకి వెళ్లారు. నిడదవోలు నుండి రాజమహేంద్రవరం వెళ్లే ఆర్ అండ్ బీ రహదారిలోని గోపవరం సమీపంలో చేత్తో చీపురు పట్టి రోడ్ల ఇరువైపులా ఉన్న చెత్తను ఊడ్చారు. అంతేకాకుండా, రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను, కలుపును స్వయంగా తొలగించి ఆ వ్యర్థాలను చెత్త తరలించే వాహనాల్లోకి ఎత్తారు. మంత్రి దుర్గేష్ ని ఈ రూపంలో చూసిన స్థానిక ప్రజలు, నాయకులు ఆయన నిబద్ధతను చూసి ఆశ్చర్యపోవడమే కాకుండా, స్వచ్ఛత పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని కొనియాడారు.

**'ఫోజులు వద్దు – పని ముద్దు'..రాజకీయ నాయకులకు హితవు :** అనంతరం జరిగిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "స్వచ్ఛపథం అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు, ఇదొక సామాజిక బాధ్యత. రాజకీయ నాయకులు వచ్చి రెండు ఫోజులు ఇచ్చి వెళ్లడం వల్ల ప్రయోజనం లేదు. ప్రతి శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం తరహాలోనే, ప్రతి బుధవారం గ్రామాల్లోనిరోడ్ల ఇరువైపులా ఉన్న వ్యర్థాలను, చెత్తను, జంగిల్ (పిచ్చి మొక్కలను) తొల గించాలన్నారు..

**పారిశుద్ధ్య కార్మికులే మన నిజమైన సైనికులు**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులను మంత్రి దుర్గేష్ హృదయపూర్వకంగా అభినందించారు. "కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన ఫ్రంట్ లైన్ వారియర్స్ వీరు. వీరు చేసే సేవ వెలకట్టలేనిది. మన పిల్లలు ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరగాలంటే పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యం. పరిశుభ్రత లేకపోతే మనమే కాకుండా మన తదుపరి తరం కూడా అనారోగ్యం పాలవుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. గోపవరం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ట్రాక్టర్ బహుకరించిన నున్న ధనలక్ష్మిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎండీవో, మాజీ సర్పంచ్ ఆరేపల్లి భాగ్యలక్ష్మి, ఎంపీటీసీలు, జనసేన, టీడీపీ, బీజేపీ (కూటమి) నాయకులు, స్వచ్ఛ పథం కోఆర్డినేటర్ ప్రసంగరాజ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపు



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం బుధవారం రెండో రోజుకు చేరుకుని విద్యార్థులతో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా పిల్లలతో కథలు, పుస్తకాలు, వార్తాపత్రికలు చదివించడం, కథలు చెప్పించడం నిర్వహించగా, పలు ఆటల ద్వారా వినోదాత్మకంగా శిబిరాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ నెల 28 నుండి మే 6 వరకు జరుగుతున్న ఈ శిక్షణ శిబిరం ద్వారా వేసవి సెలవుల్లో పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపుదల లక్ష్యమని గ్రంథాలయ అధికారి ఈజీఎస్వీ కుమార్ తెలిపారు.

## స్వీయ జనగణనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు



**ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట**

జనగణన–2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వీయ గణనలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. తన నివాసంలో కుటుంబ వివరాలను సెన్సెస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ యడ్ల రాంబాబు ఎమ్మెల్యేను సత్కరించి సెన్సెస్ మెమెంటోను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏప్రిల్ 30తో స్వీయ గణన గడువు ముగియనున్నందున ఇంకా నమోదు చేయని ప్రజలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. జనగణన–2027 దేశాభివృద్ధికి కీలకమని, ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల్లోని భద్రతా లోపాలను సవరించాలి

### ఉప రవాణా శాఖ కమీషనర్ షేక్ కరీం



**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా**

ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల్లోని భద్రతా లోపాలను సవరించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలను ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల ప్రతినిధులతో ఆయన బుధవారం చొదిమెళ్లలోని వారి కార్యాలయములో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల రవాణా భద్రత దృష్ట్యా విద్యాసంస్థల బస్సుల నిర్వహణలో కచ్చితమైన నిబంధనలు పాటించవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సురక్షిత ప్రయాణం ప్రతి విద్యాసంస్థ యొక్క ముఖ్య బాధ్యత అన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేయడానికి రవాణా శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, విద్యాసంస్థల యాజమాన్యాలకు బస్సులలో పాటించాల్సిన మార్గదర్శకాలతో కూడిన నోటీసులను అందించడముతో పాటుగా వారికి కేటాయించిన మండలాల్లో ప్రతి యొక్క పాఠశాల, కళాశాల బస్సులను క్షుణ్ణముగా తనిఖీ చేస్తారన్నారు. తనిఖీలో భద్రతా లోపాలు బయట పడితే సీజ్ చేయడముతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 185జి ఎపి ఎంవిఐ రూల్ ప్రకారం నిబంధనలను ఖచ్చితముగా పాటించాలని డిటిసి కరీమ్ తెలిపారు.

**విద్యాసంస్థలు కచ్చితంగా పాటించాల్సిన మార్గదర్శకాలు**

అన్ని విద్యాసంస్థల బస్సులు చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ మరియు అనుమతులు కలిగి ఉండాలి. డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్తో పాటు అనుభవం కలిగి ఉండాలి. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ ఎక్స్టింగ్విషర్ మరియు అత్యవసర నంబర్లు అందుబాటులో ఉండాలి. బస్సులో విద్యార్థుల సంఖ్య నిర్ణీత సామర్థ్యాన్ని మించకూడదు. ప్రతి బస్సులో ఒక అటెండర్ను నియమించాలి, ముఖ్యంగా చిన్న పిల్లల భద్రత కోసం. బస్సులు సమయానికి తనిఖీ చేయబడుతూ, సాంకేతికంగా సురక్షితంగా ఉండాలి. స్కూల్ బస్సులు వేగ పరిమితులను పాటించాలి, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలి. విద్యార్థుల ఎక్కింపు, దిగింపు సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు తెలియజేశారు. ట్రాఫిక్ సి.ఐ. లక్ష్మణ రావు మాట్లాడుతూ.. జిపిఎస్ కలిగిన కెమెరాను బస్సు డాష్ బోర్డుకు ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధముగా విధులకు హాజరైన డ్రైవర్లను ఎప్పటికప్పుడు మత్తు పదార్థాలు తీసుకున్నారోలేదో పరీక్షించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ఈ కార్యక్రమములో వాహన తనిఖీ అధికారులు, ట్రాఫిక్ ఎస్.ఐ. రాంబాబు పాల్గొన్నారు.

## ఇంధన సెగ.. రవాణా ఆగ!

- బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు.. నిలిచిపోయిన లారీలు
- కూటమి ప్రభుత్వ చేతగానితనమే శాపం: వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం పరిశీలకులు తోట రామకృష్ణ



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఇంధన కొరత పతాక స్థాయికి చేరింది. డీజిల్, పెట్రోల్ నిల్వలు నిండుకోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా పడకేసింది. గతంలో యూరియా, గ్యాస్ కొరతతో ప్రజలను ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం, ఇప్పుడు ఇంధనం దొరక్కుండా చేసి సామాన్యుడి నడ్డి విరుస్తోందని వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తాళ్లపూడిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలతో పాటు మండల కేంద్రాల్లోనూ డీజిల్ దొరక్క వేలాది లారీలు రోడ్ల పక్కనే నిలిచిపోయాయి. సరుకు రవాణా స్తంభించడంతో నిత్యవసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయి. అటు ఆటోలు, ద్విచక్ర వాహనాలు కూడా నడవలేని పరిస్థితి నెలకొంది. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకపోగా, ఉన్న సర్వీసులను కూడా తగ్గించడం పట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రామకృష్ణ ధ్వజమెత్తారు. ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో డీజిల్ లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోత యంత్రాలకు డీజిల్ దొరక్కపోవడంతో యజమానులు బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోందని, ఆ భారం రైతులపై పడుతోందని వాపోయారు. కోసిన పంటను మిల్లులకు తరలించే వాహనాలు లేక ధాన్యం కళ్ళాల్లోనే ఉండిపోయిందని, అకాల వర్షం వస్తే అన్నదాతల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.

**ప్రభుత్వ వైఫల్యమే శాపం :** ప్రభుత్వ పెద్దలు కేవలం సమీక్షలకే పరిమితమవుతున్నారని, క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తోట రామకృష్ణ విమర్శించారు. 'రియల్ టైమ్ గవర్నెన్స్' కాగితాలకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి కేంద్రంతో చర్చలు జరిపి, రాష్ట్రానికి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, ప్రజల కష్టాలను తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## షార్జా నుండి ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చిన జిల్లా వాసి



**ప్రజాభూమి – కాకినాడ**

ఉపాధి కొరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతూ, పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల వల్ల షార్జాలో చిక్కుకున్న కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, దివిలి గ్రామని చెందిన యువకుడు పులిగే చిన సన్యాసి రావు జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపి నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీల చొరవతో తిరిగి తన స్వగ్రామం సురక్షితంగా చేరుకున్నాడు. దిక్కుతోచని అసహాయ పరిస్థితిలో అల్లాడుతున్న తనను ఆదుకున్నందుకు పులిగే చిన సన్యాసిరావు, అతని కుటుంబ సభ్యులు జిల్లా యంత్రాంగానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ మేరకు బుధవారం సన్యాసిరావు, అతని కుటుంబ సభ్యులు జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేసారు.

## ఘంటసాలలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

### విజయవంతం చేయాలని బంతే ధమ్మ ధజ థెరో పిలుపు



**సూర్యప్రతినిధి – ఘంటసాల**

ప్రముఖ బౌద్ధ క్షేత్రమైన ఘంటసాల గ్రామంలో మే 1వ తేదీన 2570వ బుద్ధ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు బంతే ధమ్మ ధజ థెరో వెల్లడించారు. బుధవారం ఘంటసాలలోని అమరావతి బుద్ధ విహార్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కార్యక్రమ వివరాలను వెల్లడించారు.

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్**

మే 1 (శుక్రవారం) సాయంత్రం 5 గంటలకు అమరావతి సంకల్ప సిద్ధి బౌద్ధ స్తూపాన్ని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా 'మానవ విలువలు' బ్రోచర్‌ను ఆవిష్కరించడంతో పాటు, సత్ప్రవర్తన మరియు ధ్యాన సాధనపై నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని బంతే తెలిపారు.

**ఆకట్టుకోనున్న సాంస్కృతిక ప్రదర్శనలు :**

జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు గొర్రెపాటి ఫౌండేషన్ సహకారంతో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు: సాయంత్రం 5:00 గంటలకు: అమరావతి బుద్ధ విహార్ నుంచి బౌద్ధ స్తూపం వరకు ఉగాది పురస్కార గ్రహీత చాట్రాగడ్డ శ్రీనివాసుడు బృందంచే డప్పుల ప్రదర్శన. సాయంత్రం 5:30 గంటలకు: బంతే ధమ్మ ధజ థెరో ఆధ్వర్యంలో బౌద్ధ స్తూపం వద్ద విశేష పూజలు. సాయంత్రం 6:00 గంటలకు: 'ధర్మ విజయం' (బాలే) కూచిపూడి నృత్య రూపకం మరియు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు. అందరూ భాగస్వాములు కావాలి. ఈ ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక వేడుకల్లో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మరియు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని బుద్ధ జయంతిని విజయవంతం చేయాలని ఎంపీడీఓ డి.సుబ్బారావు కోరారు.

## ఉపాధి హామీ ముఖ హాజరు ఎన్.ఎం.ఎం.ఎస్ విధానంతో తొలగించాలి

- ఉపాధి కూలీలకు ఇబ్బందులు
- తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలు అమలు చేయాలని సిపిఎం డిమాండ్...



**ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం**

ఉపాధి హామీ పథకంలో ప్రవేశపెట్టిన నూతన 'ముఖ హాజరు' విధానం గిరిజన ప్రాంతాల్లోని పేద కూలీల పాలిట శాపంగా మారిందని, దీనిపై జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ అధికారులు తక్షణమే స్పందించాలని సిపిఎం పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన. కిరణ్ డిమాండ్ చేశారు.మండలంలోని పార్టీ కార్యాలయంలో మేకల. నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో అయన మాట్లాడుతూ పోలవరం జిల్లా పరిధిలోని 12 గిరిజన మండలాల్లో నెట్‌వర్క్ సమస్యల వల్ల ఉపాధి కూలీలు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారు... ఈ నేపథ్యంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడి, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాల్లో 4 జి /5 జి సిగ్నల్స్ అసలే ఉండవు. అడవి ప్రాంతాల్లో పని చేసే కూలీలు ఉదయం మరియు మధ్యాహ్నం రెండు సార్లు ఫోటో అప్‌లోడ్ చేయాలంటే కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి నెట్‌వర్క్ ఉన్న చోటుకు వెళ్లాల్సి వస్తోంది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల దాటుతున్నాయి. ఎండ తీవ్రత వల్ల మొబైల్ కెమెరాలు సరిగ్గా పనిచేయకపోవడం, గ్లేర్ వల్ల ముఖ గుర్తింపు సరిగ్గా జరగకపోవడంతో హాజరు నమోదు కావడం లేదు. సాంకేతిక కారణాల వల్ల ఫోటో అప్‌లోడ్ కాకపోతే, రోజంతా కష్టపడి చేసిన పనికి కూలీ రాకుండా పోతోంది. ఇది రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు'ను కాలరాయడమే అవుతుందనీ వారన్నారు. సాంకేతికత, పారదర్శకత కోసం ఉండాలి తప్ప, పేదల పొట్ట కొట్టడానికి కాదు. ఈ సమస్య పరిష్కారానికి ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఆఫ్‌లైన్ మోడ్ ఎనేబుల్ ఎన్ ఎం ఎం ఎస్ యాప్‌లో కేవలం ఆన్‌లైన్ సబ్మిషన్ కాకుండా, ఆఫ్‌లైన్ ఫోటో క్యాప్చర్ సదుపాయాన్ని కల్పించాలి. కూలీ పని ముగించుకుని నెట్‌వర్క్ ప్రాంతానికి వచ్చినప్పుడు ఆటోమేటిక్ గా డేటా సింక్ అయ్యేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలి. జియో ట్యాగ్డ్ మాన్యువల్ మస్టర్ నెట్‌వర్క్ లేని డెడ్ జోన్లలో కేవలం ఫోటోల మీద ఆధారపడకుండా, ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా మాన్యువల్ మస్టర్ తీసుకుని, సాయంత్రం వేళ అప్‌లోడ్ చేసే గ్రేస్ పీరియడ్ ఇవ్వాలి. ఒకే ఫోటో విధానం వేసవి ఎండల దృష్ట్యా మధ్యాహ్నం 12 గంటలకే పనులు ముగించేలా వెసులుబాటు కల్పించి, మధ్యాహ్నం రెండో ఫోటో తీయాలనే నిబంధనను ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తిగా రద్దు చేయాలి. డివైస్ కాలిబ్రేషన్ గిరిజన ప్రాంతాల్లో పాత మొబైల్ ఫోన్ల ద్వారా ఫోటోలు తీయడం వల్ల నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వం మేట్ లకు నాణ్యమైన పరికరాలు లేదా హై-ఎండ్ మొబైల్స్ అందించాలి. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, నెట్‌వర్క్ లేని గ్రామాల జాబితాను సిద్ధం చేయాలి. ఆ గ్రామాలకు ముఖ హాజరు నుండి మినహాయింపునిస్తూ పాత పద్ధతిలోనే హాజరు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోందనీ అయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాయం. సీతారామయ్య, మడకం. నాగమణి, ఉపేంద్ర , పాయం.సత్యం, తెల్లం.తమ్మయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళాలలో ధాన్యం అరబెట్టుకున్న రైతులతో ముచ్చటించిన జాయింట్ కలెక్టర్



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

పెద్దాపురం మండలం వడ్లమూరు గ్రామంలోని రైతు.. కళ్ళంలో అరబెట్టుకున్న ధాన్యాన్ని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పౌరసరఫరాల సంస్థ అధికారులు, వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. వరి కోత యంత్రం ద్వారా సాగుతున్న కోత పనుల వివరాలను రైతులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. వరి కోత యంత్రం పనితీరును పరిశీలించి, వివరాలు ఆరా తీశారు. కోత అనంతరం ధాన్యం, కళ్ళంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం వ్యత్యాసాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. జిల్లాలో రద్దిగా రబీ పంట కోత పనులు జరుగుతున్నాయన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులు ధాన్యం కనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటించి, తప్పనిసరిగా కనీస మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. తేమశాతం సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, దళారులు మధ్యవర్తులు బారిన పడకుండా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జేసీ తెలిపారు. ఈ పర్యటనలో జేసీ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులానాయక్, పెద్దాపురం తహసీల్దార్ లక్ష్మి ఏడీఏ కే.దుర్గా లక్ష్మీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి**

మండలంలోని రాపూరుపాడు జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని గెడ్డం రాజు (58) మృతి చెందాడు. మలకపల్లి గ్రామం నుండి పెద్దేవం స్వీట్లు కొనడానికి మృతుడు రాజు వెళుతుండగా వేగంగా వచ్చి ఆర్టీసీ బస్ ఢీకొందని భార్య రమణ ఫిర్యాదు చేసిందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మృతునికి ఒక కుమార్తె ఉందని తెలిపారు. ఈ మార్గంలో ఆర్టిసి బస్సు అధిక వేగంతో నడపడంతో వారంలో రెండో ప్రమాదం జరిగిందని ప్రజలు వాపోతున్నారు.

## కాకినాడలో కేంద్ర సమాచార, ప్రచార మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్



**ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ**

కాకినాడ జిల్లా పర్యటన నిమిత్తం స్థానిక వివేకానంద పార్కు వద్ద ఉన్న జీఆర్టీ హోటల్ కు చేరుకున్న కేంద్ర సమాచార, ప్రచార మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డా.ఎల్.మురుగన్ కు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఇతర అధికారులు సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించారు. భోజన విరామ విశ్రాంతి అనంతరం కాకినాడలోని బాలాత్రిపుర సుందరి ఆలయంలో మంత్రి డా.ఎల్.మురుగన్ దైవదర్శనం అనంతరం బయలు దేరి విశాఖపట్నం చేరుకోనున్నారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రజాభూమి

**అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6**

గురువారం 30 ఏప్రిల్ 2026


# ఉపకారాగారాల్లో వివక్షకు తావులేదు

**-జైళ్లకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఉపకారాగారాల్లో కుల వివక్షకు తావు లేదని, అలా ఎక్కడైనా వ్యవహరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. బుధవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కారాగారంలో రికార్డులను పరిశీలించారు. రిమాండ్ ఖైదీలు ఏ ఏ కేసుల్లో అరెస్టు అయ్యారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను ఉపకారాగార అధికారి హనుమప్ప ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎడిజే మాట్లాడుతూ, ఉపకారాగారంలో వివక్షకు అవకాశం లేదన్నారు. ఇక్కడ అందరూ సమానమేనని, అలా ఎవరినైనా వేరుగా చూస్తుంటే తెలియజేయాలన్నారు. అలాగే క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల కుటుంబ గౌరవ మర్యాదలు దెబ్బ తినడంతో పాటు ఆర్థికంగా కూడా ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందన్నారు. పదేపదే తప్పులు చేసి కారాగారాలకు రావద్దన్నారు. ఉపకారాగారంలో ఆహార నాణ్యత, నీటి సౌకర్యం, సిబ్బంది వ్యవహార శైలి, వైద్య సేవలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. 18 ఏళ్ల లోపు, 60 ఏళ్లు దాటిన రిమాండ్ ఖైదీలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కారాగార అధికారికి సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలకు అర్హత ఉంటే ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఉపకారాగారాల నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది నవేరా, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ హారతి, వైద్యాధికారి పద్మజ, ఉపవిద్యాధికారి జాన్ రెడ్డప్ప, పరిశ్రమల విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవరాజు, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజా, పారా లీగల్ వాలంటీర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే కల్లు విక్రయాలు కొనసాగించాలి

**-అతిక్రమిస్తే కఠిన చర్యలు -ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా కల్లు విక్రయాలు నిర్వహించాలని హిందూపురం ఎక్సైజ్, ప్రొహిబిషన్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలంలో ఉన్న కల్లు దుకాణాల లైసెన్స్ దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీ దుర్గయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్క లైసెన్స్ దారుడు వారికి కేటాయించిన సరిహద్దుల మేరకు కల్లు విక్రయాలు నిర్వహించాలన్నారు. కల్లు దుకాణాల్లో కల్తీ ఉన్నట్లు రుజువైతే కేసులు నమోదుచేసి, పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే ప్రతి కల్లు దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దుకాణ పరిధిలో ఎలాంటి నేరాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత సదరు లైసెన్స్ దారుడిపై ఉంటుందన్నారు. అలాగే లైసెన్సు కల్లు దుకాణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎటువంటి హానికర రసాయనాలు కలుపకుండా ప్రజలకు సహకరించాలని కోరారు. లైసెన్స్ లేని వ్యక్తులు కల్లు అమ్మినా, కలిగి ఉన్నా, రవాణా చేసినా వారి మీద కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకే విక్రయాలు సాగించాలన్నారు. సమావేశంలో ఆయా మండలాల కు చెందిన అనుమతి కలిగిన కల్లు దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# బల్లలు ఏర్పాటు చేసిన మాజీ కౌన్సిలర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వివిధ అవసరాల నిమిత్తం రెవెన్యూ కార్యాలయం, ఉపకారాగారంకు వచ్చే బాధితులు సేద తీరేందుకు మాజీ కౌన్సిలర్ సతీష్ కుమార్ తన సొంత నిధులతో బల్లలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం సంబంధిత బల్లలను మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవాస్ఫూర్తితో తన సొంత నిధులతో బల్లలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం, ఉపకారాగారంలకు పని నిమిత్తం వచ్చే బాధితులు కూర్చోవడానికి వీలుగా బల్లలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనేకమంది పనుల నిమిత్తం వచ్చి ఆలస్యమైన సందర్భాల్లో వేచి ఉండడానికి వీలుగా బల్లలు లేకపోవడంతో దీన్ని గమనించి ప్రజలు కూర్చోవడానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాలయ్య స్ఫూర్తిగా ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగార అధికారి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా ప్రజలకు మరో కీలక రైల్వే సౌకర్యం

**-ఎంపీ అంబికా కృషితో తిరుమల ఎక్స్‌ప్రెస్ సేవలు గుంతకల్లు వరకు విస్తరణ మే 12వ తేదీన ఎంపీ అంబికా చేతుల మీదుగా రైలు ప్రారంభోత్సవం**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి ఫలితంగా రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకొన్నారు. ఇప్పటివరకు కడప, విశాఖపట్నం మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 18521/18522) సేవలను గుంతకల్లు వరకు విస్తరించడం జరిగిందన్నారు. ఈ నిర్ణయం ద్వారా ఇకపై తిరుమల ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు, విశాఖపట్నం మధ్య సాధారణ షెడ్యూల్ ప్రకారం నడవనుంది. గుంతకల్లు రైల్వే స్టేషన్ నుండి ప్రతి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ రైలు బయలుదేరనుంది. ఈ రైలు సేవల విస్తరణ కోసం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ రైల్వే మంత్రిత్వ శాఖ సంబంధిత అధికారులతో పలుమార్లు చర్చలు జరిపి అనంతపురం జిల్లా ప్రజల అవసరాలను వివరించారు. ఆయన కృషి ఫలితంగానే ఈ సేవలను గుంతకల్లు వరకు విస్తరించేందుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. మే 12న ఈ రైలును గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఈ రైలు సేవలను అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సేవల విస్తరణతో అనంతపురం జిల్లా ప్రజలకు విశాఖపట్నం సహా ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు భక్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ కి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి శ్రీ సోమన్నకి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కునుతూరు లేఔట్ లో జూన్ నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- : ధర్మవరం మండలం కునుతూరు అహుడా లేఔట్ ను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



కునుతూరు లేఔట్ లో జూన్ నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అనంతపురం జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం కునుతూరు అహుడా లేఔట్ ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లేఔట్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరాలను జెసి ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కునుతూరు అహుడా లేఔట్ లో రోడ్లు, డ్రైన్లు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఆయా పనులను జూన్ నాటికి పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, పనులన్నీ అత్యంత నాణ్యతగా చేపట్టాలని, పనులు పూర్తి చేసి లేఅవుట్ ను అన్ని విధాలా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అహుడా ఈఈ దుష్యంత్, డిఈ రేవంత్, పబ్లిక్ హెల్త్ డిఈ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# 80 అడుగుల రహదారికి మార్గం సుగమం

**-కమిషనర్‌తో కలిసి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ అభివృద్ధికి కీలకంగా భావిస్తున్న 80 అడుగుల రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమయింది. ఎన్నో ఏళ్లుగా కాగితాలకే పరిమితమైన ఈ రహదారి పనులకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో కార్యాచరణ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. బుధవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ప్రతిపాదిత రహదారి మార్గాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. బైపాస్ రోడ్డులోని ఏఆర్ ఆసుపత్రి ఎదురుభాగం నుంచి ప్రారంభమయ్యే ఈ రహదారి అబాద్‌పేట, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, న్యాయమూర్తుల బంగ్లా, ప్రెస్ క్లబ్ మీదుగా పెనుకొండ రోడ్డువరకు వెళ్లేలా ప్రతిపాదించారు. ఈ 80 అడుగుల రహదారి నిర్మాణం పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు ఉపశమనం కలుగనుంది. ముఖ్యంగా బైపాస్ రోడ్డుకు పట్టణ ప్రధాన ప్రాంతాలతో నేరుగా అనుసంధానం ఏర్పడి వాహనదారులకు సౌకర్యంగా మారనుంది. అలాగే అత్యవసర సేవలు, వాణిజ్య రవాణా, ప్రజా రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. పరిశీలన సందర్భంగా భూ సమస్యలు, మార్గ విస్తరణ, అడ్డంకుల తొలగింపు, సాంకేతిక అంశాలపై అధికారులు చర్చించినట్లు సమాచారం. త్వరలోనే పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పట్టణాభివృద్ధి దిశగా బాలకృష్ణ తీసుకుంటున్న చొరవకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూఈ రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

# ఆదత్యరాంకు వి. జి. ఎనల్ అవార్డు!

ప్రజాభూమిప్రతినిది,అనంతపురం:




అంతర్జాతీయ గజల్ గాయకుడు ఆదిత్యరాంకు విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ నేషనల్ లెజెండరీ సింగర్ అవార్డను టి. డి. పి జాతీయ ఉపాధ్యక్షులు టి. డి. జనార్ధన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా టి. డి. జార్ధన్ మాట్లాడుతూ... తెలుగు భాషకు ఎన్టీఆర్ చేసిన సేవలు అపూర్వమని, ఎన్టీఆర్ లలితకళా ప్రాంగణంలో ప్రారంభమైన విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అయిదవ వార్షికోత్సవం జరుపుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టమని టి. డి. పి. జాతీయ ఉపాధ్యక్షులు, ఎన్టీ ఆర్ లిటరేజర్ గ్లోబెల్ కమిటీ చైర్మన్ టి. డి. జనార్ధన్ పేర్కొన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖకవి డా. బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిమమభప విశ్వపుత్రిక గజల్ ఫౌండేషన్ అయిదవ వార్షికోత్సవంలో టి.డి. జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు.అరబ్ పర్షియన్ భాషల్లో పేరుపొందిన గజల్ ప్రక్రియకు తెలుగులో డా. పి. విజయలక్ష్మి పండిట్, కళాలత్న డా. బిక్కి కృష్ణ లు విస్తృత ప్రచారం కల్పించడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్.. తెలుగు విశ్వవిద్యాలయం, మహిళా విశ్వ విద్యాలయాలు స్థాపించడంత పాటు ట్యాంక్ బండ్ పై కవుల విగ్రహాలు ఏర్పాటు చేసి తెలుగు భాషాసంస్కృతులకు విశ్వవ్యాప్త కీర్తిని తెచ్చారన్నారు. ఆయన బాటలో నడిచిన చంద్రబాబు నాయుడుగారు హైటెక్ సిటీ నిర్మాతగా, ఐ. టి. రంగానికి ఒక దశ, దిశలను నిర్దేశించిన దార్శనిక నేత అన్నారు. తెలుగు భాషను, గజల్ కవులను కళాకారులను ప్రోత్సహించడానికి తామెపుడూ సిద్ధమేననీ టి. డి. జనార్ధన్ తెలిపారు. ఈ వార్షికోత్సవంలో డా. పి. విజయ లక్ష్మి పండిట్ రాసిన"మార్మిక"గజల్ సంపుటిని, హిందీ తెలుగు క్యాసెట్లను టి. డి. జనార్ధన్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ గజల్ గాయకుడు ఆదిత్యరాంకు వి. జి. ఎఫ్. జాతీయ గజల్ గాయక లెజెండరీ పురస్కారం ప్రదానం చేశారు. ఈ వార్షికోత్సవంలో పాల్గొన వందమంది గజల్ రచయితలు, గాయకులు, గజల్ పుస్తకాలకు వి.జి. ఎఫ్. జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ మహోత్సవంలో ఇన్ కంటాక్స్ విశ్రాంత ఛీఫ్ కమీషనర్ యం. నరసింహప్ప, హైదరాబాద్ ఇంకంటాక్స్ కమీషనర్ జీవన్ లాల్ లవాడియా, తెలుగువన్ యం. డి. కంఠంనేని రవిశంకర్, రాష్ట్ర మైన్ మాజీ డైరెక్టర్ డా.వి.డి. రాజగోపాల్, డా. ప్రతాప్ రెడ్డి, డా. రాధా కుసుమ,సినీ సంగీతదర్శకులు శ్రీధర్, ఖుద్దూస్, బాలాజీ, గజల్ గాయని డా. స్వరూపరాణి, ఆర్ వి. వి. ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన గజల్ ముషాయి పలువురిని ఆకర్షించింది.

# గడువులోగా పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**-కాంట్రాక్టర్ల సమస్యలు పరిష్కరిస్తాం -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలో వివిధ నిధుల కింద మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పెండింగ్ పనుల పురోగతిపై విభాగాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ.ఎస్.సి.నిధుల కింద రూ.1.17 కోట్ల పనుల్లో రూ.23 లక్షల విలువైన పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ పనులను మే 15వ తేదీలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.2 కోట్లతో చేపట్టిన 16 పనుల్లో 4 పనులకు ఇంకా టెండర్లు పిలవలేదని, 8 పనులు టెండర్ దశలో ఉన్నాయని, మరో 4 పనులు ఇంకా ప్రారంభం కాలేదని వెల్లడించారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. జనరల్ ఫండ్‌తో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ సమీక్షించారు. పట్టణంలో మంజూరైన మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు ఆలస్యం కావడంతో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మార్కులు తగ్గే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద మొత్తం 24 పనులకు రూ.2.52 కోట్లు మంజూరు కాగా అందులో రూ.1.32 కోట్ల పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాంట్రాక్టర్ల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని కలిసిన యన్ హెచ్ యం ఉద్యోగులు

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని బుధవారం కలిసి వారి డిమాండ్స్ పైన రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గత 3 సం.లుగా ఇవ్వవలసిన 5% ఇంక్రిమెంట్లు విడుదల చేసి మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. యు పి హెచ్ సి స్టాఫ్ నర్స్‌లకు 35 సెలవులు అమలు చేయాలని, పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలనన్నారు. పదవి విరమణ వయస్సు 62 సం.లకు పెంచాలన్నారు. రేషనలైజేషన్ పేరుతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు నష్టం కలిగించే పనిని మానుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని, అంతవరకు సమాన పనికి సమాన వేతనం, ఒకే కేడర్ కి ఒకే వేతనం కల్పించాలని, రెగ్యులర్ ఉద్యోగాలలో వేయిటేజి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ జి జి ఓ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ అయిన కామ్రేడ్ శ్రీధర్ బాబు, ఆదర్వములో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, ట్రెసరర్ జయవర్ధన రెడ్డి ఉద్యోగులు త్రిలోకనాథ్, ఖాదర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# బిసి కార్పొరేషన్ ఈడిగా బాధ్యతలు స్వీకరించిన డి.సుబ్రమణ్యం

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



బిసి కార్పొరేషన్ ఈడిగా బాధ్యతలు స్వీకరించిన డి.సుబ్రమణ్యం అనంతపురం నగరంలోని బిసి కార్పొరేషన్ ఈడి కార్యాలయంలో బుధవారం బిసి కార్పొరేషన్ ఈడిగా డి.సుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. బిసి కార్పొరేషన్ ఈడి (ఎఫ్.ఏ.సి) రామసుబ్బారెడ్డి నుంచి బిసి కార్పొరేషన్ ఈడిగా డి.సుబ్రమణ్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈడి డి.సుబ్రమణ్యంకి బిసి కార్పొరేషన్ ఈడి కార్యాలయం అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అనంత ఇన్చార్జి జేడిఏపై విచారణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అనంతపురం జిల్లా ఇన్చార్జి జెడిఏ రవిపై వచ్చిన ఆరోపణలపై వ్యవసాయ శాఖ జేడిఏ విజయ భారతి బుధవారం విచారణ చేపట్టారు. అనంతపురం జిల్లాకు చెందిన ముఖ్య ప్రజా ప్రతినిధి రవిపై విచారణ చేయాలని ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జెడిఏ విజయభారతిని విచారణ అధికారిగా నియమించారు. హిందూపురం పట్టణంలోని మండల వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితోపాటు డీలర్లతో విడివిడిగా విచారణ చేశారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బందితో పలు అంశాలపై ఆమె ఆరా తీశారు. అనంతరం పలువురు డీలర్లతో విచారణ చేశారు. జేడిఏ రవి హిందూపురం డివిజన్ వ్యవసాయ శాఖ అధికారిగా విధులు నిర్వహించే సమయంలో సిబ్బందితో ఎలా ఉండేవారన్న అంశాలతో పాటు ఇతర విషయాలపై విచారణ చేసి అధికారులతో రాతపూర్వకంగా వివరాలను తీసుకున్నారు. అదేవిధంగా పలువురు డీలర్లను విచారణ చేశారు. అనంతరం విచారణ అధికారి విజయభారతి మాట్లాడుతూ, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య, తోపాటు డివిజన్ వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తూమకుంటలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ సూచనల మేరకు బుధవారం తూమకుంటలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ప్రజారోగ్యం నిమిత్తం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాలువలను శుభ్రం చేయించారు. అలాగే తూమకుంట స్వర్ణ పంచాయతీ పరిధిలోని దేవరపల్లిలో మే 1వ తేదీన నరసింహా స్వామి జ్యోతుల ఉత్సవం, జాతర సందర్భంగా దేవాలయం వద్ద స్థానికుల వినతి మేరకు రహదారి పక్కన పక్కన ఉన్న చెత్త దిబ్బలు తొలగించడం, పొదలను తొలగించడం వంటి పనులు చేపట్టారు. పంచాయితీ, సచివాలయ అధికారులు ఆయా పనులను పర్యవేక్షించారు.

# ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని వైకాపా మున్సిప ల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిప ల్ చైర్మన్ వరప్రసాద్ లు అన్నారు. బుధవారం స్థానిక బాకరాపురంలోని వెంకటప్ప మెమోరియల్ పాఠశాలలో కంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటిపుర చికిత్స కార్యక్రమాన్ని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ నేత్రా లయ పుట్టపర్తి, కంభం తిరుమలరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఐదో తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రతి ఏటాకంభం తిరుమలరెడ్డి ధర్మపత్ని రామ లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు తిరుమల్ రెడ్డి ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి మాత్రలు, అద్దాలు, ఉచితంగా అందజేయడంతోపాటు వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ మెంబర్ చంద్ర మౌళి, వైకాపా నాయకులు కొంగనపల్లి రవి, పద్మనాభ రెడ్డి, కొమ్మది నరసింహారెడ్డి, చెన్నూరు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి దారుణ హత్య అమానుషం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



ప్రజాభూమి, వేంపల్లె

చిత్తూరు జిల్లా, వి.కోట మండలం ఆంధ్రజ్యోతి విలేకరి వి.జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య అమానుషమని జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని, అలాంటి జర్నలిస్టులపై దాడులు, హత్యలు క్షమించరాని నేరమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటివి చోటు చేసుకోవడం ఎంతో దురదృష్టకరం, సిగ్గు చేటన్నారు. స్వేచ్ఛాయుతమైన జర్నలిజం తప్పనిసరి చేయాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి, దారుణానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

# సిద్దవటంలో పెట్రోల్ బంకును తనిఖీ చేసిన కడప ఆర్డీవో



ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని మాధవరం-1 పంచాయతీ పరిధిలో ఉన్న సాయిరాం ఫిల్లింగ్ స్టేషన్‌ను బుధవారం కడప ఆర్డీవో మురళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ ఆదేశాల మేరకు పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఆయన వివరాలు సేకరించారు. గత నెల 26న డీడీ కట్టినా స్టాక్ పంపకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇంధన సరఫరా సజావుగా సాగేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ తిరుమల బాబు, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు ప్రభాకర్ రెడ్డి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమే గెలిచింది

## 101 టెంకాయలు కొట్టిన వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని తూర్పు ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం వైయస్ భాస్కర్ రెడ్డికి ఫ్రీ బెయిల్ వచ్చిన సందర్భంగా కడియాల లక్ష్మి బ్రదర్స్ ఆధ్వర్యంలో 101 టెంకాయ కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు . ముందుగా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో 101 టెంకాయ లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీ గెలిచిందని వారన్నారు. చేయని నేరానికి శిక్ష అనుభవించడం జరిగిందన్నారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ భాస్కర్ రెడ్డికి ఫ్రీ బెయిల్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. నీతి నిజాయితీ నిదానంగా తెలుస్తుందన్నారు. కొంగనపల్లి మురళి, సోపాల వీర, వెంకటసుబ్బయ్య, బ్యాటరీల ప్రసాద్, మాజీ కౌన్సిలర్ ఖాదర్, హరి, అంబక పల్లె బాలుడు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గండి క్షేత్రంలో వైభవంగా మహా సంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవాలు

## గోడపత్రికలను ఆవిష్కరించిన బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం,గండి క్షేత్రం లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం లో మే నెలలో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధిం చిన గోడపత్రికలను పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి బుధవారం ఆవిష్కరిం చారు.స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సర వైశాఖ బహుళ సప్తమి అనగా మే 8వ తేదీ శుక్రవారం నుండి మే 13వ తేదీ బుధవారం వరకు మహా సంప్రోక్షణ,జీర్ణోద్ధారణ,మహా కుంభాభిషేక మహో త్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ప్రతి రోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ నున్నారు.?08-05-2026 శుక్రవారం అంకురార్పణ తో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని 09-05-2026 శనివారం రామసహస్ర లక్ష తులసీ అర్చన,?10-05-2026 ఆదివారం సీతాసహస్ర నామ లక్ష కుంకుమార్చన,?11-05-2026 సోమవా రం అంజనేయ సహస్రనామ నాగవల్లిదళార్చన, 12-05-2026 మంగళవారం హనుమజ్జయంతి రోజున మూలమూర్తికి సహస్ర కలశాభిషేకము, 13-05-2026 బుధవారం మహాపూర్ణాహుతి, సర్వదర్శనము,అన్నదాన వితరణ, ప్రాకారోత్సవ ముతో వేడుకలు ముగియనున్నాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.?ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమ నిర్వహణలో ఆలయ ధర్మకర్తలు , పురోహితులు పర్యవేక్షణ వహించనున్నారని తెలిపారు.



# డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఎంఎటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

అన్నదానం ద్వారా అపారమైన సేవచేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావురాలు డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా బుధవారం మదర్ థెరెసా ఫౌండేషన్ ఎం టి ఎఫ్ ఆధ్వర్యంలో ఎంటిఎఫ్ కాంటీన్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమం ప్రారంభంలో ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రతినిధులు డొక్కా సీతమ్మ ఆకలితో బాధపడుతున్న వారికి అన్నం పెట్టడం ద్వారా మానవతా విలువలను ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. ఆమె చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నివాళుల అనంతరం అక్కడికి విచ్చేసిన వారికిహాహామరియు స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభ్రతతో, సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని భోజనం స్వీకరించారు. సేవకులు ఎంతో వినయంతో భోజనాన్ని వడ్డించి, ప్రతి ఒక్కరికి సంతృప్తి కలిగేలా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎఫ్ ఛైర్మన్హాచిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, కో-ఛైర్మన్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్,హారచయిత బొల్లు రామమోహన్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొని తమ సహకారం అందించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ రంగారెడ్డిని సత్కరించిన పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల పట్టణం లో 7 సంవత్సరాలనుండి నుండి వైద్య సేవలు అందించిన డాక్టర్ రంగా రెడ్డిని డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి బుధవారం ఘనంగా సత్కరించారు. పోరుమామిళ్ల పట్టణంలో షుగర్ వ్యాధి నిపుణులుగా వైద్య సేవలు అందించిన డాక్టర్ రంగారెడ్డిని పలువురు డాక్టర్స్ అభినందనలు తెలిపారు. ఇప్పుడు తన సొంత ఊరికి వెళ్తున్న సందర్భంగా ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సంయుక్తంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాల కృష్ణ, డాక్టర్ జయరాం, డాక్టర్ రమణ, డాక్టర్ జనార్దన్, డాక్టర్ కార్తిక్ , డాక్టర్ సుదీర్, డాక్టర్ మృదుల, డాక్టర్ సృజన పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా శనివారపు మోహన్ రెడ్డి' ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి, సిద్ధవటం: కడప జిల్లా సిద్ధవటం మండలానికి చెందిన సీనియర్ నాయకులు శనివారపు మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో.. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ఆశయాలకు అనుగుణంగా, చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో, నారా లోకేష్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా ఉంటూ ఉత్తమ సేవలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# నిష్పక్షపాతంగా వార్తలు రాసే విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య



ప్రజా భూమి తొండూరు :

సమాజంలో జరిగే తప్పులను ప్రశ్నిస్తూ నిష్పక్షపాతంగా వార్తలు రాసే విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య అని తొండూరు విలేకరులు నినదించారు. మంగళవారం తెల్లవారు జామున చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో హత్యను ఖండిస్తూ తొండూరు విలేకరుల సంఘం తహసీల్దార్ మధురవీణ ను కలిసి విలేకరిని హత్య చేసిన రౌడీ షీటర్ తమీం ను కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందించారు. మళ్లీ ఇలాంటి ఘటనలకు ఎవరు పాల్పడకుండా నిందితుడి పట్ల కఠినంగా వ్యవహ రించాలని కోరారు. విలేఖరి కుటుంబాన్ని ఆదుకునే లా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆంధ్రజ్యోతి ఇన్చార్జి బి గంగా మహేశ్వర రెడ్డి తొండూరు మండల పాత్రికేయ సంఘం ఉపాధ్యక్షుడు యన్ భాస్కర రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుప్పం వాసుదేవాచారి సభ్యులు,సీనియర్ పాత్రికేయులు యన్ శివ నాగేంద్ర,పి ఖాసిం వల్లి పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం రాష్ట్ర కమిటీలో పోరుమామిళ్ల మేజర్ మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడుని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేసినట్లు యనమల సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారిని గుర్తిస్తూ రాష్ట్ర పోలిట్ బ్యూరో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ తెలుగుదేశం ఇంచార్జ్ రితీష్ రెడ్డి తెలుగుదేశం నాయకులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపీ కార్ల్ సీఈఓ గా దామోదర్ నాయుడు



ప్రజాభూమి,పులివెందుల

ఏపీ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ ఆన్ లైవ్‌స్టాక్ (ఏపీ కార్ల్) సీఈవోగా దామోదర్ నాయుడు బుధవారం బాధ్యతలు చేపట్టారు.ముందు ఏపీ కార్ల్ సీఈఓ గా శ్రీనివాసరెడ్డి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడుకు ఏపీ కార్ల్ సీఈవోగా ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పశుసంవర్ధక రంగంలో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు సంస్థకు విశిష్ట సేవలు అందించిన శ్రీనివాస రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్మికుల పండుగ మేడేని జయప్రదం చేయాలి



ప్రజాభూమి,పులివెందుల

పనిచేసే కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న దినం మే డే. మే డే స్ఫూర్తితో కార్మికులు భారతదేశంలో తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకిస్తూ మే డే ను జయప్రదం చేయాలని కడప జిల్లా కమిటీ సభ్యులు గఫూర్,సలీమాలు అన్నారు బుధవారం గఫూర్ డ్రైవింగ్ స్కూల్ నందు మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ 140సంవత్సరాల క్రితం ప్రాణాలర్పించి కార్మికులు మే డే సాధించుకున్నారని పేర్కొన్నారు.లేబర్ చట్టాలను రద్దు చేయడం దుర్మార్గమని తెలిపారు. 8గంటల పని దినాన్ని రద్దుచేసి 12గంటల పని దినాన్ని అమలు చేయడం కోసం లేబర్ కోర్సును తీసుకురావడం దారుణమని విమర్శించారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్ల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిప ల్,విద్యుత్,అత్యవసర విభాగాల కార్మికుల పరిస్థి తి దయనీయంగా ఉందని పేర్కొన్నారు.సిమెంట్ రంగంలో పనిచేస్తున్న కార్మికుల దుస్థితి మరింత ఘోరమని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు ఆటో,బిల్డింగ్,తోపుడు,హమాలి,బీడీ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం,భద్రతా,రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.పనిచేస్తే తినాలి లేకుంటే పస్తులతో ఉండాలని చెప్పారు.ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఎనిమిది గంటల పని దినం వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ కోర్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సాధించిన స్ఫూర్తితో మే ఒకటో తేదీన మేడే దినోత్సవం ప్రతి కార్మికుడు నిర్వహించుకో వాలని కోరారు.సమావేశంలో సిఐటియు నాయకు రాలు సుధా పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని కదిరి రోడ్డులో ఉన్న ఎస్సీఎస్ఆర్ కళ్యాణమండపంలో లింగాల మండలం అంబక పల్లి గ్రామానికి చెందిన క్రిష్టిపాటి చెన్నకేశవరెడ్డి, క్రిష్టిపాటి చంద్ర కళావతి ల కుమారుడు సాయినాథ్ రెడ్డి- కీర్తి రెడ్డి ల వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వివాహ మహోత్సవా నికి వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైకాపా నాయకులు బలరాం రెడ్డి, సురేష్ రెడ్డి (చంటి), దశరథ రామిరెడ్డి లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.


# వీఆర్ఏల ఆత్మీయ సత్కారం

## తహసీల్దార్ మధురవాణికి ఘన సన్మానం



ప్రజా భూమి తొండూరు : మండల రెవెన్యూ వ్యవస్థలో కీలకంగా వ్యవహరిస్తున్న వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న తహసీల్దార్ మధురవాణిని మండల వీఆర్ఏలు బుధవారం ఘనంగా సన్మానించారు. తొండూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని వీఆర్ఏలు అందరూ పాల్గొని తహసీల్దార్ మధురవాణికి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. “మేడం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది సమస్యలను ఓపికగా వింటున్నారు. సకాలంలో పరిష్కరిస్తున్నారు. విధి నిర్వహణలో మాకు పూర్తి సహకారం అందిస్తూ,అధికారులు-సిబ్బంది మధ్య సమన్వయంతో పనిచేయిస్తున్నారు” అని వీఆర్ఏల సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధురవాణి మాట్లాడుతూ,“రెవెన్యూ వ్యవస్థకు వీఆర్ఏలు పునాది లాంటివారు. గ్రామస్థాయిలో ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్నారు. మీ అందరి సహకారంతోనే మండలంలో రెవెన్యూ సేవలు సజావుగా అందుతున్నాయి. ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం” అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రామకృష్ణారెడ్డి,ఆర్ఐలు,వీఆర్ఓలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా వార్తలు రాసే విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య



ప్రజాభూమి,పులివెందుల

సమాజంలో జరిగే తప్పులను ప్రశ్నిస్తూ నిష్పక్షపా తంగా వార్తలు రాసే విలేకరులపై దాడులు చేయడం హేయమైన చర్య అని పులివెందుల విలేకరులు నినదించారు. మంగళవారం తెల్లవారు జామున చిత్తూరు జిల్లా వి.కోట మండలం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో హత్యను ఖండిస్తూ పులివెందుల ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కలిసి విలేకరిని హత్య చేసిన రౌడీ షీటర్ తమీం ను కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందించారు. మళ్లీ ఇలాంటి ఘటనలకు ఎవరు పాల్పడకుండా నిందితుడి పట్ల కఠినంగా వ్యవహ రించాలని కోరారు. విలేఖరి కుటుంబాన్ని ఆదుకునే లా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

## -సబ్ డీఎఫ్ఓ స్వామి వివేకానంద



ప్రజాభూమి, సిద్ధవటం: అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత అటవీ సిబ్బందితో పాటు ప్రతి పౌరుడిపై ఉందని సబ్ డీఎఫ్ఓ స్వామి వివేకానంద పేర్కొన్నారు. సిద్ధవటం రేంజ్ పరిధిలోని రోళ్ళబోడు, సాహెబ్ బావి బేస్ క్యాంపులను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో కొందరు అడవులకు నిప్పు పెట్టడం వల్ల వన్యప్రాణులు, అటవీ సంపద కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జంతువుల దాహం తీర్చడానికి అడవిలోని సాసర్ పిట్లు, కుంటల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని నింపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ‘జల హారతి’ కార్యక్రమంలో భాగంగా దెబ్బతిన్న చెక్ డ్యామ్‌లను గుర్తించి మరమ్మతులు చేస్తామన్నారు. వన్యప్రాణులకు హాని తలపెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ కళావతి, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
గురువారం 30 ఏప్రిల్ 2026

## తిరుపతి జిల్లాలో మే 1 నుంచి సమ్మర్ క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు సమ్మర్ క్రీడా శిక్షణ శిబిరాల ఇన్చార్జిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మే 1 నుండి 31 వరకు జిల్లాలో శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎన్. శశిధర్ తెలిపారు. ఈ శిబిరాలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించబడతాయి. ప్రతి శిక్షణ శిబిరంలో కనీసం 30 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడా అప్లికేషన్‌పై శాప్ సాంకేతిక నిపుణుడు హరి శిక్షణ శిబిరాల ఇన్చార్జిలకు వివరించారు. మొత్తం 61 శిక్షణ శిబిరాలు జిల్లాలో నిర్వహించబడుతున్నాయి. తిరుపతి శ్రీనివాస క్రీడా సముదాయం వద్ద స్కేటింగ్, ఈత, టెన్నిస్, బ్యాడ్మింటన్, జూడో, రెజ్లింగ్, రైఫిల్ షూటింగ్, హాకీ, ఫుట్బాల్, యోగా వంటి క్రీడల్లో శిక్షణ అందించనున్నారు. అదేవిధంగా మండలాల వారీగా శిక్షణ కేంద్రాలను కేటాయించారు. శ్రీకాళహస్తిలో బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, స్క్వాష్; పుత్తూరులో స్కేటింగ్, ఫుట్బాల్; వడమలపేటలో జూడో; రేణిగుంటలో ఫుట్బాల్, హాకీ; తడలో కబడ్డీ; కోటలో హ్యాండ్ బాల్, హాకీ; తిరుపతి గ్రామీణ ప్రాంతంలో ఫుట్బాల్, జూడో, కబడ్డీ, కరాటే, బాక్సింగ్, రోప్ స్కిప్పింగ్, సెపక్ తక్రా, విలువిద్య శిక్షణలు నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో శాప్ కోచ్‌లు లక్ష్మీ కరుణ, విజి, ప్రేమ్‌నాథ్, గోపి, హిందూజా, వినోద్, చక్రవర్తి, నాగరాజ్, యహస, సత్యవతి, దీపక్ ఆకాష్, అశోక్ రెడ్డి, సాయి సుమతి తదితరులు, జిల్లా క్రీడా మండలి సిబ్బంది, శారీరక విద్యా ఉపాధ్యాయులు, శిక్షణ శిబిరాల ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ఎమరాల్డ్స్ కళాశాలలో మహిళా భద్రత, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎమరాల్డ్స్ కళాశాలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందం మహిళా పోలీసులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ థమీమ్ అహ్మద్ పాల్గొని విద్యార్థులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. టీనేజ్ వయస్సులో ఎదురయ్యే ఆకర్షణలను నియంత్రించకపోతే భవిష్యత్తులో కలిగే సమస్యలు, వాటి ప్రభావాలు గురించి వివరించారు. సంబంధిత ఉదాహరణల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. పోక్సో చట్టంపై స్పష్టమైన వివరణ ఇచ్చి, బాలల రక్షణకు సంబంధించిన చట్టపరమైన అంశాలను తెలియజేశారు. చదువు ద్వారా వ్యక్తిత్వాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలో, సమాజంలో ఆదర్శప్రాయంగా ఎలా ప్రవర్తించాలో సూచనలు చేశారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించే సమయంలో జరుగుతున్న మోసాలపై, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే కృత్రిమ మేధస్సు వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోన్ యాప్‌ల ద్వారా జరుగుతున్న మోసాలు, వివిధ రకాల సైబర్ నేరాలు, బాలలపై జరిగే ఆన్‌లైన్ దుర్వినియోగం వంటి ప్రమాదకర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ ఉపయోగాలు, మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్లు అయిన మహిళల హెల్ప్‌లైన్ 181, సైబర్ క్రైమ్ నెంబర్ 1930, పోలీస్ అత్యవసర నెంబర్ 112 తదితర సేవలను వివరించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు చట్టాలపై, భద్రతపై, సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానంపై స్పష్టమైన అవగాహన పొందారు.

## మే డే ను జయప్రదం చేయండి



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

మేడే సందర్భంగా పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు స్కీం వర్కర్ల మున్సిపల్ కార్మికులు ఆశాలు అంగన్వాడీలు విద్యుత్తు కార్మికులు తాపీ మేస్త్రి ఉపాధి కార్మికులు సంఘమిత్రాలు ఫీల్డ్ అసిస్టెంట్లు. ప్రతి కార్మికులు కూడా మేడే సందర్భంగా ఒక పండగ వాతావరణం గానంగా నిర్మించుకోవాలని నారాయణవనం పిచ్చాటూరు కే వి బి పురము ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ అధ్యక్షులు కార్యదర్శులు కార్మికులు ప్రతి ఒక్కరు కూడా మేడే సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొ మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని కోరడమైనది విప్లవ అభినందనలతో

## నూతన గృహ ప్రవేశానికి చెవిరెడ్డి లక్ష్మీ హాజరు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రూరల్ మండలం మల్లం గుంట గ్రామ పంచాయతీలోని మున స్వామిరెడ్డి, శ్రవంతిలు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ బుధవారం హాజరై ఆ ఇంట జరిగిన పూజా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. అనంతరం నూతన ఇంటి నిర్మాణం చేసుకుని శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న దంపతులను ఆశీర్వదించారు.

## శ్రీకాళహస్తిలో తెలంగాణ ఐజీ బి. సుమతి కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయం లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ఐజీ శ్రీమతి బి. సుమతి గారు ఈరోజు తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ గారు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి అంతరాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ గారితో పాటు ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల రద్దీతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత ఉత్సాహంగా కనిపించింది.

## కడూరు స్వచ్ఛపథం

### - గ్రామాభివృద్ధికి మార్గదర్శకం



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో నిర్వహిస్తున్న స్వచ్ఛపథం కార్యక్రమం సమాజంలో మంచి మార్పులకు నాంది పలుకుతోంది. కడూరు గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల ఎంపీడీఓ విజయమ్మ తో పాటు డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కేవలం ఒక శుభ్రత డ్రైవ్ మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలలో బాధ్యతాభావాన్ని పెంపొందించే సామాజిక ఉద్యమంగా రూపుదిద్దుకుంటోంది. అధికారులు స్వయంగా పాల్గొని గ్రామ వీధులను పరిశీలించడం, సమస్యలను గుర్తించడం, తక్షణ పరిష్కారాలకు దారితీసే చర్యలు చేపట్టడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోందని ఎంపీడీఓ అన్నారు. ప్రత్యేకంగా డిప్యూటీ ఎంపీడీఓ శివకుమార్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, చెత్త నిర్వహణపై సూచనలు ఇవ్వడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం కార్యక్రమానికి కొత్త ఉత్సాహాన్ని తెచ్చింది. గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ఈ కార్యక్రమం విజయానికి సంకేతంగా చెప్పవచ్చున్నారు. స్వచ్ఛత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం కూడా అనే సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా చాటుతోంది. కడూరు గ్రామంలో ప్రారంభమైన ఈ ప్రయత్నం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచి, సమగ్ర గ్రామాభివృద్ధికి దోహదపడాలన్నారు. చివరగా, ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగితేనే స్థిరమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. అధికారులు, ప్రజలు కలిసి పనిచేస్తే "స్వచ్ఛ గ్రామం– సుసంపన్న గ్రామం" అనే లక్ష్యం తప్పకుండా సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టండి

### కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యొద్దండి.

### ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను వంద శాతం నిర్వహణ చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులకు సూచించారు. బుధవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో అధికారులతో కమిషనర్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. అలాగే తూకివాకం వద్ద గల



ఇంటిగ్రెటెడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ను పరిశీలించి ఆయా ప్లాంట్ల నిర్వహణ విధానాన్ని తెలుసుకున్నారు. అన్ని ప్లాంట్ల ద్వారా వందశాతం చెత్త నిర్వహణ పక్కాగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మురుగునీరు కలుస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారులు వారిని గుర్తించి తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నారని ఆలా వేయడం వలన ఎక్కడి మురుగునీరు అక్కడ ఆగిపోయి అపరిశుభ్రంగా తయారవుతోందని తెలిపారు. కావున మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇంచార్జి కమీషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. లు మధు, రమణ, రెవిన్యూ అధికారి రవి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్లు కోటేశ్వరరావు, గురువారెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

## వడదెబ్బకు చిన్నారి మృతి

### -భానుడి అగ్రహానికి ముక్కు పచ్చలారని చిన్నారి బలి

### - కేవీబీపురం మండలం పెరిం దేశంలొ ఘటన



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

భానుడి భాగ భగలు తాళలేక ముక్కు పచ్చలారాని చైత్ర అనే ఏడు నెలల చిన్నారి మృత్యువాత పడింది. ఈ ఘటన తిరుపతి జిల్లా, కేవీబీపురం మండలం, పెరిందేశం గ్రామంలొ చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయ్. పెరిందేశం గ్రామాని కి చెందిన తలారి తిరుమల పుష్పరాణి లకు మొదట కుమారుడు, రెండో సంతానం గా కుమార్తె చైత్ర ఏడు నెలలు ఉన్నారు. అయితే చైత్ర మంగ ళవారం నాడు కొంత అశ్వస్థత కు గురైంది. దాంతో ఒకసారి విరోచనాలు అయ్యాయి. తల్లీ తండ్రులు కాళహస్త్రిలోని ఒక ఆసుపత్రిలో వైద్యం అందించారు. తిరిగి ఇంటికి వస్తున్న సమయంలొ చిన్నారి మళ్ళీ తీవ్ర అశ్వస్థతకు గురైంది. 108 సాయంతో కేవీబీపురం పీహెచ్సి కి తరలించారు. అప్పటికే ఆ చిన్నారి ఎండ తీవ్రత తాళలేక మృతి చెందినట్లు భాదిత కుటుంబ సభ్యులు తెలిపారు.

**వడదెబ్బ... చావు దెబ్బ :** గత కొద్ది రోజులుగా భానుడి భగ భగలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ఎండల వల్ల ముసలి ముతకా దిన దిన గండంగా కాలం వెళ్ళదీస్తున్నా రు. ఎండలు ముదురు తున్న కొద్ది వడదెబ్బపై అవగాహన కల్పించాల్సిన సిబ్బంది ఆ భాద్యతను ఎండ గట్టారు. ఇప్పటికైనా గ్రామాల్లొ వడ దెబ్బపై అవగహన కల్పించి, వడదెబ్బకు గురి కాకుండా చిన్నారులు వృద్దులు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆరోగ్య అవగాహనా సదస్సులు ముమ్మరం చేయాల్సిన అవసరం చాలా ఉంది.


## తిరుపతి జిల్లా ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం

### -: జాయింట్ కలెక్టర్ ఆర్ .గోవింద రావు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి, రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్న ఆర్థిక వృద్ధి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తిరుపతి జిల్లాకు సంబంధించిన అభివృద్ధి అవకాశాలు, పారిశ్రామిక ప్రాధాన్యత రంగాలపై డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాలు నందు జరిగిన ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో తిరుపతి జిల్లాను ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, ఆధునిక తయారీ రంగాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై సమీక్షించారు.



తిరుపతిలో ఎలక్ట్రానిక్ అసెంబ్లీ యూనిట్లు, అనుబంధ పరిశ్రమలు, నూతన పెట్టుబడుల ఆకర్షణకు ఉన్న అవకాశాలను పరిశీలించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అనుగుణంగా భూముల లభ్యత, విద్యుత్, నీటి సరఫరా, రహదారులు, రవాణా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. అలాగే తిరుపతి జిల్లాలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, తయారీ రంగాలకు అనుకూల వాతావరణం కల్పించి, దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ నరసింహులు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చంద్ర శేఖర్, ఏడీ సర్వే అరున్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ చంద్రశేఖర్ రావు,ఏపీ ట్రాన్స్కో ఈ ఈ శ్రీనివాసన్, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ మూర్తి, ఏపీఐఐసీ ప్రతినిధులు, జిల్లా ఐ టీ మేనేజర్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఒబులవారిపల్లిలో మహిళల భద్రతపై అవగాహన

### - సైబర్ నేరాలు, కుటుంబ సమస్యలపై పోలీసుల మార్గదర్శనం



ప్రజాభూమి ప్రతినిధి కోడూరు

"మీ భద్రత -- మా బాధ్యత" అనే థీమ్‌తో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒబులవారిపల్లిలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒబులవారిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది జీఎంఎస్‌కే సభ్యులతో కలిసి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఒబులవారిపల్లి ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు రూరల్ సీఐ, ఒబులవారిపల్లి తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలపై జరుగుతున్న నేరాలు, చైన్ స్నాచింగ్, సైబర్ నేరాలు, పెరుగుతున్న కుటుంబ వివాదాలు,దాంపత్య సమస్యల కారణంగా ఏర్పడుతున్న కుటుంబ విభజన వంటి అంశాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. కుటుంబ విలువలను కాపాడుకోవడం, గృహ సమస్యలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవడం, పిల్లలకు మంచి అలవాట్లు, నాణ్యమైన విద్య అందించడం ద్వారా భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ సహాయం కోసం 100 లేదా 112 నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. అలాగే శక్తి యాప్ వినియోగం, దాని ద్వారా అందుబాటులో ఉన్న సేవలపై వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు సూచనలు అందించారు.

## వీకోట మండల విలేకరి పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి -సత్యవేడు ఎమ్మెల్యే

**కోనేటి ఆది మూలం కు వినతిపత్రం అందిస్తున్న కేవీబీ పురం మండల ప్రెస్ క్లబ్ రిపోర్టర్లు -ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి పై దాడి చేసి చంపడం అమానుషం హేయమైన చర్య ప్రజా స్వామ్యం బ్రతికుందా లేదా**



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

విలేకరి జగన్మోహన్ రెడ్డి పై హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి ఎన్కౌంటర్ చేసేయాలి. ప్రజాస్వామ్యంలో విలేకరులు నాలుగో స్తంభం విలేకరులపై ఇలాంటి ఎన్నో దాడులు జరుగుతున్న దీనిపై పటిష్టమైన కఠినమైన చర్యలు చూపకపోవడంతో ఇలాంటివి జరుగుతున్నాయని ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేస్తే గాని ఇలాంటివి జరగవని వేట కొడవలితో తరిమి తరిమి నరికి చంపడం అనేది హయమైన చర్యని ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి వాటిపై ప్రత్యేక చట్టాన్ని తేవాలని హత్యకు గురైన ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం బాధ్యత వహించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని విలేకరిపై దాడి చేసి చంపిన వారిని తక్షణం అరెస్టు చేసి చూపించకపోతే విలేకరుల సంఘాల తరఫున ధర్నాలు నిరసనలు తప్పని వారు హెచ్చరించారు ఈ సందర్భంగా విలేకర్ల సంఘం పి ముని భాస్కర్ రెడ్డి నైనేరి ప్రసాద్ పి ఢిల్లీ బాబు పి తేజ రెడ్డి వి జ్ఞాన శేఖర్ రెడ్డి ఎన్. మాధవ ఎన్. దురై రాజ్ వి. రాజా మహేష్ సోము తదితరులు పాల్గొన్నారు.

## అవిలాలలో చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ -- హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పులివర్తి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీలో చెన్నకేశవస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆలయ పునర్నిర్మాణానికి ముందడుగు వేసిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు మంగళ వాయిద్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధుల ద్వారా 58 లక్షలు మంజూరు చేయించి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులతో కలిసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఆలయ పునర్నిర్మాణానికి సహకరించినందుకు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టును చంపితే దేశాన్ని చంపినట్టే

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ ఆవేదన



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా వీకోట మండలంలో పనిచేస్తున్న ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య ఘటనపై రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుడిని దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యానికి నేరుగా విఘాతం కలిగించడమేనని పేర్కొన్నారు. విలేఖరులు సమాజానికి కళ్లు, చెవులుగా పని చేస్తుంటే, ఇలాంటి హత్యలు జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కేసును సీరియస్‌గా తీసుకుని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ తో దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా, రాష్ట్రంలో విలేఖరుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు,హత్యకు గురైన జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండాలని, నిందితుడు తమీమ్ ను తక్షణమే ఎన్కౌంటర్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ...

## లోకేష్‌ను కలిసిన దగ్గుమళ్ళ ప్రసాదరావు



ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు.

తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్‌ను చిత్తూరు పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు గుంటూరులోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దగ్గుమళ్ళ ప్రసాదరావు పొలిట్ బ్యూరో సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఎంపీ, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు పుట్టినరోజు సందర్భంగా దగ్గుమళ్ళ ప్రసాదరావు సహచర ఎంపీలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూముల రీసర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం తప్పనిసరి

## -విఆర్ కండ్రిగ రీసర్వే గ్రామసభలో తహసిల్దార్ శివప్రసాద్.



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

భూముల రీసర్వే ప్రక్రియలో రైతులు భాగస్వామ్యం తప్పనిసరి అని తిరుపతి జిల్లా సత్యవేడు తహసిల్దారు శివప్రసాద్ స్పష్టం చేశారు.బుధవారం వెంకటరాజులకండ్రిగ గ్రామంలో భూముల రిసర్వేపై రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దారు శివప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు భూవివాదాల తలెత్తకుండా రికార్డులను పారదర్శకంగా అప్డేట్ చేసే సువర్ణ అవకాశమే రీసర్వే అన్నారు.రైతుల కూడా వారి వద్దనున్న భూరికార్డులను సమర్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు ఆమోదంతోనే సర్వే ప్రక్రియను సర్వే బృందం ముగిస్తుందన్నారు.ఒకవేళ భూమి కొలత తగ్గినప్పుడు,పక్క భూమి యజమానితో వివాదం ఉన్నప్పుడు రికార్డులను సరిచేసి కొత్త పాస్‌పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందన్నారు.పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ అయిన వాటిలో తప్పిదాలు ఉన్న సరి చేసే అధికారం తనకు ఉందన్నారు. ఈ అవకాశాన్ని కూడా రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతోపాటు భూకమతానికి విశిష్ట సంఖ్య కేటాయించి,అక్షాంశ,రేఖాంశాలతో డిజిటల్ రికార్డులతో సహా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలో తహసిల్దారు శివప్రసాద్ ఆధ్వర్యంలో 357.95 ఎకరాల భూములను మండల సర్వేయర్ మోహన్ ఆధ్వర్యంలోని బృందం క్షేత్రస్థాయిలో సర్వే చేసి వివరాలను సేకరించనున్నారు. త్వరలోనే రిసర్వే ప్రక్రియ ప్రారంభం కానుంది.ఈ కార్యక్రమంలో భూసర్వే డిటి త్యాగరాజు,ఆర్ఐ నరేంద్ర,వీఆర్వో జగదీష్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రజ్యోతి విలేకరిని హత్య చేసిన దుండగులను ఉరి తీయాలి

- జగన్మోహన్ రెడ్డి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- విలేకరుల రక్షణకై కఠిన చట్టాలను అమలు చేయాలి
- గూడూరులో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిత్తూరు జిల్లా వీ. కోట ఆంధ్రజ్యోతి విలేకరిని అతి దుర్మార్గంగా కత్తులతో నరికి హత్యచేసిన దుండగులను ఉరితీయాలని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఆర్డీఓ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు షేక్ జమాలుల్లా, మందా ప్రభుదాస్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి నడుమ వారధులుగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలు, అవినీతి పరులు, ఎర్ర చందనం, ఇసుక, క్వార్జ్ మాఫియాలపై కథనాలు ప్రచురితం చేస్తున్న పాత్రికేయులపై దాడులకు పాల్పడడం, హత మార్చడం దారుణమన్నారు. వీ. కోట విలేకరి జగన్మోహన్ రెడ్డిని రౌడీ షీటర్లు హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామ్మన్నారు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా క్రూరంగా హత్య చేసిన దుండగులను నడి రోడ్డులో ఉరి తీయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. మృతుని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు విలేకరుల ఐక్యత వర్ధిల్లాలి.., దుండగులను కఠినంగా శిక్షించాలి, జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అంటూ పాత్రికేయులు నినాదాలు ఇచ్చారు. అనంతరం ఆర్డీఓ సత్యనారాయణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధు లు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థతో వ్యాపారం చేసిన ఘనత గత వైసిపి నాయకులకు దక్కుతుంది : ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- మంచి విద్యతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తును అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం..
- విద్యా వ్యవస్థను మెరుగు
- పరచడంలో కూటమి నాయకులు భాగస్వామ్యం కావాలి..
- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయి..
- కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పాఠశాల విద్యార్థులకు బాసటనిస్తున్నాయి
- ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచడానికి బడి పిలుస్తుంది కార్యక్రమం..
- బడి పిలుస్తోంది" ఇంటింటి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..







ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి :

గత వైసిపి ప్రభుత్వ నాయకులు విద్యావ్యవస్థను కూడా వ్యాపార రంగంగా మార్చుకున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. పాకాల పట్టణంలో నిర్వహించిన "బడి పిలుస్తుంది" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. బస్టాండు కూడలిలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులతో కలిసి మానవహారం నిర్వహించారు. "బడి పిలుస్తోంది" ఇంటింటి ప్రచార రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం తోడ్పాటు నిస్తుందని... ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి చేదోడు వాదోడుగా నిలుస్తుందని తెలిపారు. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో విద్యా వ్యవస్థను మరింత మెరుగు పరుస్తుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అధిక శాతం ఉత్తమ ఫలితాలు రావడం అందుకు నిదర్శనం అని తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉత్తమమైన విద్యను అందించాలన్నదే మన ఈ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ... అందుకు తగ్గట్టుగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని తెలిపారు. బస్టాండ్ కూడలి నుండి చిత్తూరు రోడ్డు మలుపు వరకు "బడి పిలుస్తోంది" కార్యక్రమ ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కూటమి నాయకులు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులే మిన్న: వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ



ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులే ప్రస్తుతం బ్రహ్మాండంగా సేవలు అందిస్తున్నాయని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ. స్పష్టం చేశారు. ఆయన స్థానిక సి హెచ్ సి ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులు, ఫార్మసీ, ఎక్స్-రే గదిని పరిశీలించి, రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.నాయకత్వంలో పేదవాడికి కూడు, గూడు, ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా దొరకని ఖరీదైన మందులను ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ అర్హతలు కలిగిన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నారని, ప్రజలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావొద్దని, ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

300 ఎం ఏ ఎక్స్-రే మిషన్ మంజూరుకు కృషి: ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న 100 ఎం ఏ ఎక్స్-రే మిషన్ స్థానంలో, అధునాతన 300 ఎం ఏ ఎక్స్-రే మిషన్ అవసరం ఉందని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన ఆయన, ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నూతన ఎక్స్-రే మిషన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వడదెబ్బకు గురైన వారు తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే, వారికి అవసరమైన అన్ని రకాల చికిత్సలు అందించేలా వైద్యులను ఆదేశించామని ఆయన తెలిపారు.

# మే 1 నుండి 31 వరకు జనన గణన నిర్వహించనున్నాము

## -త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపడుతున్నాము.ఇంచార్జి కమిషనర్ శారదా దేవి..

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



మే 1 వ తేదీ 31 వ తేదీ వరకు ఇంటింటి వద్ద జనన గణన ను నిర్వహించనున్నామని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలిపారు. గంగ జాతర నిర్వహణ ఏర్పాట్లు, వేసవిలో త్రాగునీటి లభ్యత, జనన గణన తదితర అంశాలపై ఇంచార్జి కమిషనర్ మీడియా సమావేశం నిర్వహించారు. గంగ జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నగరపాలక సంస్థ నుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టెందుకు మూడు షిఫ్టులలో సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 24 గంటలు భక్తులకు త్రాగునీరు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు పొంగళ్లు పెట్టుకునేందుకు కూరగాయల మార్కెట్లు అన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వర్షాలు వచ్చే వరకు నీరు తగినన్ని అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వేడి నుండి ఉపశమనం కోసం రెండు మూడు రోజుల్లో కూడళ్ళలో షేడ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపాటు. నీరు కలుషితం కాకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. ఫుట్ పాత్ ల ఆక్రమణలు ఎక్కువయ్యాయనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వాటిని తొలగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ నెల 30 వరకు స్వీయ గణన నిర్వహించామని, మే 1 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జనన గణన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు సేకరిస్థారని తెలిపారు. అప్పుడు మీ సమాచారాన్ని అందించి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# జర్నలిస్ట్ హత్య కిరాతక చర్య

**హత్య చేయించిన వారినీ శిక్షించాలి**

**ప్రభుత్వాలు మారినా ఎర్ర చందనం, క్వార్జ్, ఇసుక మాఫియా నిరంతర దందా**

**మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై చేసినట్లే...**

**సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ ధ్వజం**



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిత్తూరు జిల్లా వి.కోటలో జర్నలిస్ట్ ను అతి కిరాతకంగా హత్య చేయడం దారుణమైన చర్య అని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె. నారాయణ అన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాఫియాలను ప్రశ్నిస్తే హత్యలు చేయడం ఏమిటని, మనుషుల ప్రాణాలు తీసేయడం దుర్మార్గమన్నారు. ఎర్రచందనంపై వార్తలు ప్రచురిస్తే హత్యలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. హత్య వెనుక ఉన్న మాఫియాను బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మీడియాపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనన్నారు. జర్నలిస్ట్ ల రక్షణ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.ఇకనైనా అధికారులు నిందితులు ను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, సీపీఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి షేక్ జమాలుల్లా, ఏ ఐఎస్ఎఫ్ నాయకులు రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గంగజాతర

## గంగమ్మ తల్లి ఊరేగింపు మహోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండల బండారుపల్లి గ్రామంలో గంగ జాతర సందర్భంగా మంగళవారం రాత్రి నుండి ఉదయం వరకు గంగమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు. ఊరేగింపుసందర్భంగా గ్రామత విద్యుత్ దీపాలతో అలంకరించి పంబజోళ్ళు మరియు సంప్రదాయ నుత్యాలమధ్య పెద్ద ఎత్తు బాణాసంచా కాల్చి సంబరాల నిర్వహించారు గ్రామమంతా మహిళలు హారతులిచ్చి మొక్కు చెల్లించుకున్న ఈ కార్యక్రమం నిఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి పర్యవేక్షించారు కార్యక్రమంలో రెడ్డి నాయుడు గొల్ల అదేవిధంగా జాతర కమిటీ సభ్యులు ఆర్ శివ శంకర్ రెడ్డి సుబ్రహ్మణ్యంయాదవ్ బత్తి రెడ్డి బలరామ నాయుడు శంకర్ రెడ్డి వెంకటేష్ రవిచంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అణగారిన వర్గాలకు అండగా టిడిపి



ప్రజాభూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి

పేద ప్రజల సంక్షేమం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే అజెండాగా పనిచేసే తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అణగారిన వర్గాలకు అండగా నిలబడుతుందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయుకులు కొనియాడారు. బుధవారం మంగళగిరి లోని కేంద్ర కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ మరియు రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరథాచారి మరియు యం.సుబ్బయ్య దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాతనే బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా, సామాజికంగా మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు వచ్చాయని,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆలోచనలకు అనుగుణంగా నేడు సియం చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ బాబు అటు పార్టీలో గాని, ఇటు ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో గాని బిసి, యస్సీ, యస్టీ మరియు మైనారిటీ వర్గాల లోని సమర్థులైన వారికి నియామక అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా ఈరోజు ప్రమాణస్వీకారం చేయబోతున్న శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయుకులు డా.జి.దశరథాచారి,యం.సుబ్బయ్యకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు,రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,కాపునాడు నాయకుడు తొగురు హరి తదితరులు పాల్గొన్నారు.

# అమరనాథరెడ్డి కర్మక్రియలకు హాజరైన చెవిరెడ్డి లక్ష్మీ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం అడపారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అమరనాథరెడ్డి ఇటీవల హత్యకు గురైన విషయం తెలిసిందే. బుధవారం ఆ ఇంట జరిగిన దశదిన కర్మ క్రియలకు రాష్ట్ర ప్రభుత్వ మాజీ విప్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ హాజరై ఘన నివాళులు అర్పించారు. అమరనాథరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించిన వారిలో దుర్గసముద్రం మాజీ సర్పంచ్ ప్రసాదరెడ్డి, ఎంపీటీసీ మునిరెడ్డిలు వున్నారు.



## అమరనాథ రెడ్డి శుభస్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి రూరల్ మండలం అడపారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముమ్మిరెడ్డి అమరనాథ రెడ్డి ఇటీవల మరణించడం జరిగింది. బుధవారం ఆయన శుభస్వీకరణ కార్యక్రమం స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు.

## జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం**
**-టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాదురు లతా సుబ్రమణ్యం రెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం



నిజాలను నిర్భయంగా వార్తల రాసిన చిత్తూరు జిల్లా వి కోట మండల ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని అత్యంత కిరాతకంగా హత్య చేసినవారిని కఠినంగా శిక్షించాలని, జర్నలిస్ట్ దారుణ హత్య ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాదురు లతా సుబ్రహ్మణ్యం రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. బుధవారం ఆయన ఆర్సిపురంలో విలేకరులతో మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని,, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇలాంటి అమానవీయ ఘటన జరగడం అత్యంత శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన విలేకరిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు.

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్మశానానికి దారి ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం రావిళ్ళ వారి కండ్రిగ ఎస్సీ కాలనీ వాళ్లకు స్మశానవాటికకు దారి లేదు అనే నేపథ్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది కి ఏర్పేడు



మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు - బాబు నాయుడు పలు సూచనలు చేసి దారిని వారం రోజులలో దారిని ఏర్పాటు చేయాలని చేయాలని ఆదేశించటం జరిగింది ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది అదేవిధంగా గణేష్ నాయుడు, చలపతి నాయుడు, కిశోర్ నాయుడు, కేశినేని సుబ్రమణ్యం,హరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

### యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో

## పోలీస్ అధికారులకు హ్యాట్స్ సన్ గ్లాసెస్ నోస్ మాస్క్ వితరణ

ప్రజాభూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి



ఎండ తీవ్రతలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు అండగా నిలిచేందుకు యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్ (యస్ ) శ్రీకాళహస్తి ట్రాఫిక్ పోలీసులకు హ్యాట్స్, సన్ గ్లాసెస్ మరియు నోస్ మాస్క్, శ్రీకాళహస్తి వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ కుమార్, టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్. ట్రాఫిక్ ఎస్ఐ గోవిందు సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ, వేసవిలో పోలీసుల విధులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని యస్ సంస్థను అభినందించారు, యస్ అధ్యక్షులు హేమకుమార్ మాట్లాడుతూ, సమాజ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, ఫ్రంట్‌లైన్ సిబ్బందికి సహాయపడే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ .అధ్యక్షులు హేమకుమార్, సాయి కిరణ్, నారాయణ, సురేష్, అంజయ్య, ప్రిన్సిపాల్ లలిత. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించిన బొజ్జల రిషితా రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఏర్పేడు మండలం లోని గుండ్లకండ్రిగ మరియు రావిళ్ళ వారి కండ్రిగ పంచాయతీలో " ఆర్వో వాటర్ ప్లాంట్స్" " ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మన శ్రీకాళహస్తి శాసనసభ్యులు "బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి" సతీమణి



"బొజ్జల రిషితా రెడ్డి " చేతులమీదుగా ప్రారంభించటం జరిగింది ఈ కార్యక్రమంలో పేరం నాగరాజ నాయుడు. బాబు నాయుడు. నైనూరు పున్నారావు . బత్తల గిరి నాయుడు. గాలి కృష్ణవేణి , పూల హేమషి,గణేష్ నాయుడు, చలపతి నాయుడు, కిశోర్ నాయుడు



,శ్రీధర్ నాయుడు నాదముని నాయుడు, బుల్లయ్య, గిరి నాయుడు,విజయ భాస్కర్ నాయుడు పి కుప్పయ,బి సుబ్రమణ్యం మస్తాన్, కృష్ణప్ప మొదలయార్, సీతాపతి ఆచారి, కేశినేని సుబ్రమణ్యం కేకే రమణ, గుణా యాదవ్, రాచేటి సుబ్రమణ్యం. అధికారులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు, రెండు గ్రామాలలోని గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శేషాచల అడవుల గుండా ప్రవహించే వర్షపు నీటిని సంరక్షించడంతో భూ గర్భ జల మట్టం పెంపు

- జలధార -- జల హారతి కార్యక్రమం కింద నీటి కుంటల నిర్మాణం
- వ్యవసాయ ఉద్యాన పంటల పంటల సాగుకు ఊతం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబాడి గ్రామ పంచాయతీ దొడ్లమిట్ట గ్రామంలో జలధార -- జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల నిర్మాణాలు వారం రోజులుగా జరుగుతోంది. ఈ కార్యక్రమం కింద రేణిగుంట మండలంలో సుమారు రూ. 2.27 కోట్లతో 30 పనులు గుర్తించగా ప్రస్తుతం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ 15 పనులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఇందులో 16 నీటి సంరక్షక కుంటలు, 13 చేపల కుంటలు, మెలికలు తిరిగిన కందకం నిర్మాణ పనులు మంజూరయ్యాయి.



**వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాల పెంపు**

దొడ్లమిట్ట గ్రామంలో జలధార -- జలహారతి కార్యక్రమం కింద 30 ఇ 30 వెడల్పు, 2 మీటర్ల లోతు గల నీటి సంరక్షణ కుంట నిర్మాణం జరుగుతోంది. గ్రామం లోని ఉపాధి వేతనదారులతో స్థానికంగా పనులు చేపట్టడం జరిగినది. ఈ పనుల ద్వారా దొడ్లమిట్ట, గొల్లపల్లె, బిసి కాలనీ గ్రామాలలోని బావులు, బోరు బావులు రీఛార్జ్ అవుతాయి. తద్వారా వరి, మామిడి, వేరుశెనగ పంటలతో పాటు మల్లె, రోజా, తులసి వంటి ఉద్యాన పంటలు సాగు చేసి రైతులకు ఆర్థికంగా దోహదపడుతోంది.



**జలధార -- జలహారతి పనుల వల్ల మా బోర్లు నీటితో నిండాయి, సాగు నీటికి ఇబ్బంది లేదు: త్యాగరాజు**

దొడ్లమిట్ట గ్రామానికి చెందిన త్యాగరాజు మాట్లాడుతూ తమ గ్రామస్తులు జలధార -- జలహారతి కార్యక్రమం కింద నీటి సంరక్షణ కుంటల పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. శేషాచల అడవులలో పడే వర్షపు నీరు ఈ గ్రామం లోని వంకల ద్వారా మల్లెమడుగు ప్రాజెక్టుకు చేరుకుంటుందన్నారు. నీటి సంరక్షణ కుంటలను తవ్వి ఈ నీటిని నిల్వ చేసుకుంటున్నామని, ఈ నీరు భూమిలోకి ఇంకడం వలన చుట్టు పక్కల ప్రాంతాల లోని బోరు బావులలో నీరు పుష్కలంగా పెరుగుతుందన్నారు. ఈ పనులు తాము చేయడం వలన ఈ ప్రాంతం లోని ప్రజలకు, రైతులకు తాగునీటి తో పాటు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. గతంలో 100 రోజులు ఉన్న ఉపాధి హామీ పనులు నేడు 125 రోజులకు ప్రభుత్వం పెంచిందన్నారు. ఈ పనుల వలన ఉపాధి కోసం వలసలు వెళ్ళకుండా మా గ్రామం లోనే పనులు దొరకడం తో పాటు రోజుకు రూ. 305/- లు వేతనంగా పొందడం మాకెంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

**స్వగ్రామంలోనే ఉపాధి దొరకడం వల్ల పిల్లలను చదివించుకుంటూ కుటుంబాన్ని చూసుకుంటున్నాం: అరుణ**

అదే గ్రామానికి చెందిన అరుణ మాట్లాడుతూ నీటి సంరక్షణ కుంటల పనులు చేయడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం తో పాటు వ్యవసాయానికి కూడా నీరు అందు తోందన్నారు. ఈ నీటి పై ఆధారపడి వరి, మామిడి, వేరుశెనగ లాంటి పంటలు పండిస్తు న్నామన్నారు. మా గ్రామంలోనే ఉపాధి దొరకడం తో వలస వెళ్ళే పని లేదని, ఆదాయం సమకూర్చుకోవడంతో పాటు ఇంటి వద్దనే ఉంటూ తమ పిల్లలను చదివించుకుంటూ కుటుంబ సంరక్షణ చూసుకుంటున్నామన్నారు. ఈ పనుల ద్వారా తమ ఆవులు, మేకలు, గొర్రెలకు దాహార్తి తీరుతోందని, ఈ పథకం ద్వారా తమ లాంటి వారికి ఉపాధి కల్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# 8న సామూహిక బ్రాహ్మణ ఉపనయన మహోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

తిరుపతి జిల్లా బ్రాహ్మణ సంఘాల సేవా సమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయన మహోత్సవాన్ని రేణిగుంటలోని రాజరాజేశ్వరి జ్ఞానపీఠం నందు 8వ తేదీన నిర్వహించబడుతుందని జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరసింహ చార్య, రేణిగుంట బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెన్నెల కంటే కృష్ణమూర్తి తెలియజేశారు. మే నెల 8వ తారీఖున వైశాఖ మాసం, వృషభ లగ్నమందు ఉదయం 7 గంటల నుంచి 8.20 గంటల లోపల ఉపనయన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుటకు శుభముహూర్తంగా పెద్దలు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజరాజేశ్వరి జ్ఞానపీఠం స్వామి శ్రీ కోదండ రామాచార్యులు (మూర్తి స్వామి) , లక్ష్మీ ఫౌండేషన్స్ ఛైర్మన్, శ్రీ సత్య వెంకటేశ్వరరావు (సాయిరాం) ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరిప్రసాద్ పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ సద్వినియోగం చేసుకొని ఉపనయన కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది నెంబర్లకు సంప్రదించి

రేణిగుంట: ఎస్ ఆర్ ప్రకాష్ : 9849120030
రామ్మోహన్ : 9849255932
శ్రీకాళహస్తి: సురేష్ కుమార్ : 8500009103
తులసి శర్మ: 9949164010
పుత్తూరు: బాలాజీ రావు:9440855423
వెంకటగిరి: మణికంఠ: 9885478955
తిరుపతి: ముకుందాపురం మహేష్ : 7780504567 మురళి శర్మ: 8686566644
యం గంగాధర్ రావు : 9642089492
నగాళ్లారుపేట: వి వి శివకుమార్: 9989764959 తిరుచానూరు/చంద్రగిరి ప్రవీణ్ స్వామి:9949402024
శివకుమార్:94939489 నగరి శివకుమార్: 9441329730 తిరుపతి జిల్లా సంఘం: 9949339851

రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది అలాగే దూరప్రాంతాల నుంచి ముందు రోజు ఇచ్చేవారికి వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని సంఘాల బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరికీ స్వధర్వంగా పేరుపేరునా ఆహ్వానిస్తున్నాము అలాగే బ్రాహ్మణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గాన్ని ఈ కార్యక్రమానికి విచ్చేసి దిగ్విజయం చేయవలసిందిగా కోరుతున్నాము.:

ఌ బ్రాహ్మణ ఉపనయనం లో పాల్గొనే వారికి ఏ రకమైన రిజిస్ట్రేషన్ చార్జీలో ఉండవు.
ఌ పూజా సామాగ్రి అంతా ఉచితంగానే ఇవ్వబడుతుంది.
ఌ భోజనం చేసుకోబోవు ప్రతి ఒకరికి సంబంధించినా ,పదిమందికి ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాష్ట్ర బ్రాహ్మణ సంయుక్త కార్యదర్శి ( ఏపీ బి ఎస్ ఎస్) జిల్లా బ్రాహ్మణ సంఘాల ఉపాధ్యక్షులు,రెడ్డిప్రకాష్ తెలిపారు.

## 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ కి ఘనంగా వీడ్కోలు

### శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ కార్యవర్గం మరియు సభ్యులు.

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి పట్టణంలోని ఇటీవల 12వ అదనపు జిల్లా జడ్జిగారు కడపకు బదిలీ అయిన సందర్భంగా మధ్యాహ్నం నాలుగు గంటల కు ఏడీజే కోర్టు నందు జడ్జికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడుతూ.... వారు ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ బేబీ రాణి , అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ మరియు శ్రీకాళహస్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముని ప్రసాద్. కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగుల పాదిరేడు ఇంటి స్థలాల అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అంగీకారం.

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల







తిరుమలలోని ఛైర్మన్ కార్యాలయంలో టీటీడీకి చెందిన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఛైర్మన్‌ని కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రధాన అంశాలు: 1.పాదిరేడు ఇంటి స్థలాల అభివృద్ధి:ఉద్యోగులకు కేటాయించిన పాదిరేడు ఇంటి స్థలాలు అభివృద్ధి లేకుండా నిలిచిపోయాయని, అక్కడ చెట్లు పెరిగిపోయి వినియోగానికి అనువుగా లేవని నాయకులు వివరించారు. వెంటనే రోడ్లు, కాలువలు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.దీనిపై ఛైర్మన్ స్పందిస్తూ, మే నెలలో జరిగే బోర్డు సమావేశంలో చర్చించి నిర్దిష్ట నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. 2. పల్లం భూముల సమస్య: పల్లం వద్ద కేటాయించిన భూములకు ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి ఎన్నో సంవత్సరాలు గడిచినా, మొత్తం 350 ఎకరాల్లో 250 ఎకరాలే అందాయని, మిగిలిన 100 ఎకరాలు ఇవ్వకపోతే ప్లాట్లు వేయడం సాధ్యం కాదని వివరించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి త్వరగా పరిష్కారం తీసుకువస్తామని ఛైర్మన్ తెలిపారు. 3. ఎంప్లాయీస్ హెల్త్ ఫండ్ :టీటీడీ ఉద్యోగుల ఎంప్లాయీస్ హెల్త్ ఫండ్ పరిధిలో ౘం×మీా తో పాటు బర్డ్ మరియు ఆయుర్వేద ఆసుపత్రుల ఖర్చులను కూడా టీటీడీ భరించేందుకు అంగీకారం తెలిపారు. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు: పెండింగ్‌లో ఉన్న సుమారు 600 మెడికల్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరగా, అధికారులతో చర్చించి త్వరగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.4. పరిమితి పెంపు:ప్రస్తుతం ఉన్న ?3 లక్షల పరిమితిని 5 లక్షలకు పెంచాలని లేదా 3 లక్షలు దాటిన తర్వాత 80% టీటీడీ, 20% ఉద్యోగి వాటా విధానం అమలు చేయాలని కోరగా, రాబోయే పాలక మండలి సమావేశంలో సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో గోల్కొండ వెంకటేశం, గంపల వెంకటరమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, టి.సి. హరి, వెల్ఫేర్ ఆఫీసర్ ఆనందరాజు, కాటా గుణశేఖర్, నైనారు పద్మనాభం, వెంకటమునిరాజు, హనుమాతరెడ్డి, ప్రసాదరావు, భాస్కర్, వెంకటముని, హనుమంతరెడ్డి, ఇందిరా, కల్పన, హేమలత, అనురాధ, మునిరత్నం,తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తిరుమలయ్య కనబడకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన

ప్రజా భూమి ప్రతినిధి వడమాలపేట.



తిరుపతి జిల్లా వడమాలపేట మండలం వడమాల పేట గ్రామానికి చెందిన బత్తల తిరుమలయ్య తండ్రి కాంతయ్య. వడమాల పేటలో నివాసం ఉంటున్నారు. తిరుమలయ్యకు భార్య చంద్రకళ ఇద్దరు కుమారులు ఉన్నారు. వేసవి సెలవులు రావడంతో తిరుమలయ్య బామ్మర్ది ఏర్పేడు లో నివాసం ఉంటున్నాడు. మూడు రోజుల క్రితం ఏర్పేడులో నివాసం ఉంటున్న తన బామ్మర్ది ఇంటి వద్ద పిల్లలను వదిలిపెట్టి తిరిగి ఊరు వెళ్తానని చెప్పి బయలుదేరాడు. అయితే వెళ్లినప్పటి నుంచి ఫోన్ స్విచాఫ్ రావడం అందుబాటులో లేకపోవడం కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలయ్య కుటుంబ సభ్యులు వడమాల పేటలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా బాడుగ ఇంటిలో ఉంటున్నట్టు తెలియజేశారు. తిరుమలయ్య ఆచూకీ తెలిసినవారు క్రింది నెంబర్లకు తెలియపరచగలరని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. 9000377205......9177104326.

## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా కేతారి రాధాకృష్ణ ఎన్నిక - తిరుపతి జిల్లాకు రాష్ట్ర కమిటీలో గౌరవప్రద స్థానం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మూడు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా నిర్వహించిన ఏఐటీయూసీ రాష్ట్ర 18వ మహాసభలు ఘనంగా ముగిశాయి. మహాసభల చివరి రోజున నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో తిరుపతి జిల్లాకు రాష్ట్రస్థాయిలో సముచిత ప్రాధాన్యత దక్కడం విశేషం. తిరుపతి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న కేతారి రాధాకృష్ణను రాష్ట్ర కార్యదర్శిగా మహాసభ ఎన్నుకుంది. మొత్తం 191 మంది కౌన్సిల్ సభ్యులతో కూడిన నూతన కమిటీకి 23 మంది ఆఫీస్ బేరర్లను ఎంపిక చేయగా, అందులో రాధాకృష్ణకు కీలక బాధ్యతలు అప్పగించడం జిల్లాకు గౌరవంగా నిలిచింది. రాష్ట్ర కమిటీలో తిరుపతి జిల్లా సత్తా చాటింది. జిల్లా నుండి మొత్తం 15 మంది కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఇందులో ఏఐటీయూసీ నుంచి ఆరుగురు, అనుబంధ కార్మిక సంఘాల నుంచి తొమ్మిది మంది నాయకులకు ప్రాతినిధ్యం లభించింది. జిల్లాకు సముచిత స్థానం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ, "రాష్ట్ర నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఏఐటీయూసీ విస్తరణకు మరియు కార్మిక సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తాం. రాష్ట్ర మహాసభలో ఆమోదించిన తీర్మానాలను అన్ని నియోజకవర్గాల్లోని అనుబంధ సంఘాల ద్వారా సమర్థవంతంగా అమలు చేస్తాం" అని స్పష్టం చేశారు. కార్యకర్తల్లో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడం, బలమైన సంస్థాగత నిర్మాణం చేపట్టడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన రాధాకృష్ణకు పలువురు కార్మిక నాయకులు, అభ్యుదయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన జంటకి,పెళ్లికి భాజా మోగే వేళ...

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్,కు అభిమానులు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛంఅందించి స్వాగతం పలికారు. తిరుమలలో బుధవారం రాత్రి సినీ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్,కావ్య రెడ్డి తో కలిసి జరగబోయే వివాహానికి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న వీరికి అభిమానులు స్వాగతం పలికారు. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, మరియు సన్నిహితులు మాత్రమే హాజరవుతున్నారని తెలిపారు. తిరుమలలో వివాహం అనంతరం మే ఒకటో తేదీన హైదరాబాదులో రిసెప్షన్ ఏర్పాటు చేశామన్నారు.



# దివ్యంగుల సాధికారతపై.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..!!

## -జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**• రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామితో కలిసి దివ్యంగులకు త్రిచక్ర స్కూటర్ల పంపిణీ • జిల్లా వ్యాప్తంగా 70 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.70 లక్షల విలువైన మోటరైజ్డ్ త్రిచక్ర స్కూటర్లను పంపిణీ చేసిన ముఖ్య అతిథులు**



ప్రజాభూమి ప్రతినిధి,కడప : సమాజంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం.. దివ్యంగుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడుతోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో.. జిల్లా వ్యాప్తంగా 70 మంది దివ్యాంగులకు మంజూరైన ఉచిత మోటరైజ్డ్ స్కూటర్ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దివ్యంగులు.. ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. అదే ఆశయంతో ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. దేశంలోనే మొట్టమొదటి సరిగా దివ్యంగుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించి.. వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం, ప్రత్యేక ఉపకరణాల చేయుతను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, కనీసం 70 శాతం దివ్యాంగత ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఈ ఉచిత మోటరైజ్డ్ వాహనాల పంపిణీ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా స్కూటర్ల పంపిణీలో వైఎస్ఆర్ కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఈ విజయం సదమైందన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక ఎంపిక కమిటీ ఏర్పాటు చేసి, విస్తృత ప్రచారం ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మొత్తం 173 దరఖాస్తులు అందగా, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి, 2025 డిసెంబర్ 6న నిర్వహించిన ఇంటర్వ్యూల అనంతరం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు కలిపి మొత్తం 70 మోటరైజ్డ్ స్కూటర్లు కేటాయించగా, రూ.70 లక్షల విలువైన ఈ వాహనాలను ఎంపికైన లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించలేని నెలకు 6 వేల రూపాయల పెన్షన్, ప్రత్యేక సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమాలను కొనసాగిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. దివ్యంగుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారి జీవనోపాధి కోసం ఆర్థిక ఋణాలను కుడా మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. లిరాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు, వయో వృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గుడిపూడి నారాయణ స్వామి మాట్లాడుతూ.. సమాజంలో దివ్యంగులకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పిస్తూ.. దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడుతున్న.. మొట్టమొదటి రాష్ట్ర ప్రభుత్వం మనదే అన్నారు. ఉచిత మోటరైజ్డ్ వాహనాల పంపిణీకి సంబంధించి.. అర్హత ప్రమాణాల ప్రకారం డిగ్రీ మరియు అంతకన్నా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు, స్వయం ఉపాధి లేదా వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నవారు, అలాగే కనీసం 10వ తరగతి విద్యార్హతతో ఒక సంవత్సరం ఉపాధిలో ఉన్నవారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు. దివ్యాంగులు మన సోదరులు అని.. వారి జీవితాలను స్వతంత్రులుగా చేయడం, వారిని గౌరవంగా ఉంచడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. పేదలు, రైతులు, మహిళల సాధికారితతో పాటు దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ప్రజారవాణా వ్యవస్థల్లో దివ్యంగులకు ఉచిత రవాణా సౌకర్యాలు, సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. దివ్యంగుల పునరావాసం కోసం లకుడా ఖర్చు చేయడం జరుగుతోందన్నారు. దివ్యంగులకు ఉద్యోగ కల్పనలో భాగంగా వేలాది మందికి ప్రత్యేక ఉపాధి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పారా ఒలింపిక్స్ కొరకు దివ్యంగులను ప్రోత్సహిస్తున్నామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ఆద్వర్యంలో వేలాది శిబిరాలు ఏర్పాటు చేసి నాణ్యమైన సహాయ ఉపకరణాలను అందివ్వడం జరిగిందన్నారు. గతంలో 80% కంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి మాత్రమే మోటోరైస్డ్ ట్రై సైక్కిళ్ళు అందించడం జరిగేదని... ప్రస్తుతం దాన్ని 40% కు తగ్గించడం జరిగిందన్నారు. దివ్యంగుల అభివృద్ధి కోసం ఇంకా ఏదైనా మంచి చేయవచ్చో.. ఆలోచించి కార్యాచరణ చేపడతామన్నారు. జవాబుదారీ నాయకత్వాన్ని అందించిన ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, సంతృప్త స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించి.. వారి జీవన విధానాన్ని వికశింపజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు అందుతున్న విద్య, వైద్యం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం మొదలైన అన్ని రకాల సాయాన్ని దివ్యంగులకు కూడా అందివ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న దివ్యంగులు అందరూ.. విడతల వారీగా ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో ముగిసిన లక్ష కుంకుమార్చన మహోత్సవం..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి :

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం నందు 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు మూడు రోజులపాటు లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగాసోమవారం ఉదయం గణపతి పూజ, కలశ స్థాపన లతో మొదలై బుధవారం వరకు త్రాహ్నికదీక్ష విధానముగా లక్ష కుంకుమార్చన కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ ఈవో కె.మమత, ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహమునకు, సంతానము కొరకు, సర్వగ్రహ దోష నివారణకు, ఆరోగ్యమునకు, విద్య, భక్తుల కోరికలు తీర్చుటకు, సమస్త సౌభాగ్యములు, సిరిసంపదలు, ఆయురారోగ్యాలు పొందుటకు, సుమంగళి గా ఉండుటకు, ఈ లక్ష కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొన్నచో తప్పక అమ్మవారి ఆశీస్సులు కలుగునని తెలిపారు. ఈ లక్ష కుంకుమార్చన లో పాల్గొను వారు 516 రూపాయలు చెల్లించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈలక్ష కుంకుమార్చన లో పాల్గొన్న వారికి పసుపు, కుంకుమ, పసుపు దారము, గాజులు, జాకెట్టు, లక్ష్మీదేవి ఫోటో ప్రసాదము పంపిణీ చేశారు. అనంతరం రాత్రి ఊంజల సేవ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈవో కే.మమత, పాలకమండలి సభ్యులు గోపాల్ రెడ్డి, గోపీనాథ్, యోగానందం, వెంకట ముని, ముని రత్నమ్మ, దుర్గ, పాపమ్మ, భారతి, దేవి, స్వప్న, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

### వైద్యాధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే ఆదిమూలం దిశానిర్దేశం
### బి.ఎన్. కండ్రిగ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ -- మండల మీట్‌లో సమస్యలపై సమీక్ష





ప్రజా భూమి ప్రతినిధి– బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని వివిధ సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అంతకుముందు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఉద్యోగుల హాజరు పట్టీని పరిశీలించి వైద్యాధికారులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు, మందుల పంపిణీ, సిబ్బంది వ్యవహార శైలిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి, ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సమస్యలను పరిష్కరించడానికే ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల మీట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండలంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "ఆరోగ్య భద్రత అందరికీ -- పేదల కోసం ఆశాకిరణం ఆయుష్మాన్ భారత్"

## నేడు ఆయుష్మాన్ భారత్ దివాస్




ప్రజా భూమి తొండూరు :

దేశంలోని ప్రతి పౌరుడికి సమాన ఆరోగ్య హక్కు అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ ఆయుష్మాన్ భారత్ దివాస్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలనే దిశగా ఈ పథకం ఒక విప్లవాత్మక అడుగుగా నిలిచింది. 2018లో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం, ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు జీవన రక్షణగా మారింది. ప్రతి అర్హ కుటుంబానికి సంవత్సరానికి ?5 లక్షల వరకు ఉచిత వైద్య బీమా కల్పించడం ద్వారా చికిత్స ఖర్చుల భారం తగ్గి, పేద ప్రజలకు విశ్వాసం పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా చికిత్స పొందే అవకాశం ఉండటం ఈ పథకానికి విశేషమైన ప్రత్యేకత. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఇది మరింత సహాయకారిగా మారింది. గంభీర వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సలు కూడా ఈ పథకం ద్వారా అందుబాటులోకి రావడం గమనార్హం. ప్రస్తుతం వైద్య సేవలు ఖరీదైన నేపథ్యంలో, ఆయుష్మాన్ భారత్ పథకం సామాన్య ప్రజలకు ఒక బలమైన ఆర్థిక రక్షణ కవచంగా నిలుస్తోంది. అనారోగ్యం వల్ల కుటుంబాలు అప్పుల బారిన పడే పరిస్థితిని ఇది గణనీయంగా తగ్గిస్తోంది. మొత్తానికి, ఆరోగ్య సేవలను ప్రతి పౌరుడి హక్కుగా గుర్తించి అందించాలనే సంకల్పానికి ఈ పథకం బలమైన మద్దతుగా నిలుస్తోంది. ఆయుష్మాన్ భారత్ దివాస్ ఆరోగ్య సమానత్వానికి ప్రతీకగా నిలుస్తూ, ఆరోగ్యవంతమైన భారత నిర్మాణానికి మార్గం సుగమం చేస్తోంది.

# నిరుద్యోగ భృతి ఎప్పుడు?

ప్రజా భూమి తొండూరు :

ఎన్నికల ముందు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉన్నారు. తొండూరు మండలంలోనూ డిగ్రీ,పీజీ,బీటెక్ చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వందలాది మంది యువతీ యువకులు 'భృతి ఊసే లేదు'అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీంతో ఆశపడ్డ వేలాది మంది యువత గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించారు. కానీ సంవత్సరం గడుస్తున్నా భృతి జాడ లేదు,దరఖాస్తుల పరిస్థితి ఏమిటో కూడా తెలియడం లేదు. "డిగ్రీ అయిపోయి 3 ఏళ్లు అవుతోంది. ఉద్యోగం రాలేదు. కనీసం భృతి వస్తే కోచింగ్ తీసుకోవడానికి,పరీక్ష ఫీజులు కట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. కానీ అధికారులు అడిగితే 'పై నుంచి ఆదేశాలు రాలేదు'అంటున్నారు" ఉద్యోగం లేక,భృతి రాక తల్లిదండ్రులపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి దాటిపోతోందని ఆందోళన. సమాజంలో చిన్నచూపు,ఇంట్లో ఒత్తిడితో డిప్రెషన్‌లోకి వెళ్తున్నారు.

# రెవిన్యూపరమైన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం

ప్రజా భూమి తిరుపతి

రెవిన్యూపరమైన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు మండలం చోడవరం గ్రామంలో భూ రీ సర్వే కార్యక్రమం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించగా..ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని గ్రామంలోని రైతు సమస్యలను అడిగి తెలుసుకున్నారు, పలువురు రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని 980 రెవెన్యూ గ్రామాలలో ఇప్పటికే 250 రెవెన్యూ గ్రామాలలో భూ రీ సర్వే నిర్వహింపబడిందని, మిగతా గ్రామాలలో భూ రీ సర్వే నిర్వహింపబడుతుందని, రైతులు గ్రామాలలోనే ఉండి రెవెన్యూ శాఖ అధికారులు సర్వే కార్యక్రమానికి వచ్చినప్పుడు వారి వివరాలను తెలియజేస్తే, రైతులకు ఉన్న సమస్యలు పరిష్కరించే విధంగా ఈ సర్వే కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందన్నారు.త్వరలోనే రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తామని తెలియజేశారు.

# జలధార కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలి..!

## - జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి ప్రతినిధి,కడప : జలధార కార్యక్రమంలో భాగంగా అన్ని మండలాల్లో నీటి భద్రతా చర్యల ప్రణాళికలను పటిష్టంగా అమలు చేసి.. వంద శాతం లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సభా భవన్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి.. 'జలధార.. నీటి భద్రత–సాగు నీటి సంఘాల బాధ్యత' అమలు ప్రణాళిక, అమలు పురోగతిపై.. డిఎఫ్ఓ వినీత్ కుమార్ తో కలిసి సంబంధిత అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, భూగర్భజల శాఖ ఇంజినీర్లు, డ్వామా ఏపీవోలతో సమీక్షించారు. జిల్లాలో భూగర్భ జలాలు మట్టాన్ని పెంపొందించడం, నీటి వనరులు సంరక్షణ, సాగునీటి వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అవసరాలను గుర్తించాలన్నారు. అందులో భాగంగా నీటి వనరులను గుర్తించడం నీటి భద్రత, సాగునీటి పొదుపు, కొత్త ఆయకట్టు మదుపు, వాగులు, చెరువుల అనుసంధానం, సూక్ష్మ సేద్యం, వర్షపు నీటిని ఒడిసి పట్టడం.. తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే అన్ని మండలాలకు సంబంధించి చేపట్టాల్సిన పనుల వివరాలను పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యతను అనుసరించి సాగునీటి కాలువలు, చెరువులు గట్లను బలోపేతం చేయడం, కాలువల పూడికతీత, లాక్స్ మరమ్మతులు వంటి పనులను ఇప్పటికే గ్రౌండింగ్ చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో చెక్ డ్యాములు, రోడ్డు పక్కన ఉన్న కాల్వల డైవర్షన్ వంటి పనులు చేసి ఉంటే గుర్తించి.. క్లియర్ చేసేందుకు ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా పనులను గుర్తించి నివేదికలు సమర్పించి అనుమతులు పొందాలన్నారు.గ్రామ పరిసరాల్లో ఉన్న చెరువులు, కుంటలు, కాల్వలలో పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగింపు, చెరువులు, కాలువల అనుసంధానం, భూగర్భ జలాల సంరక్షణ కోసం సూక్ష్మ నీటి సాగును ప్రోత్సహించడం స్లూయిజ్ కాల్వల రిపేరీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కాస్కెట్ ట్యాంక్ లు, తాత్కాలికంగా మళ్లింపు చేసిన కాలువలను గుర్తించి పునరుద్ధరణ పనులను చేపట్టాలన్నారు. ఈ పనుల్లో ప్రజలు ముఖంగా మహిళా రైతులు, డ్వాక్రా మహిళలు భాగస్వామ్యంతో పనులను వేగవంతంగా, నాణ్యతగా చేపట్టాలన్నారు. సాగునీటి సంఘాలను పటిష్టం చేసి జలవనరులు శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖలు, డ్వామా తదితర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, కెఎంసి కమిషనర్ రాకేష్ చంద్రం, జెడ్పి సీఈవో రామచంద్రారెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ అబ్దుస్, డ్వామా పీడి అదిశేషారెడ్డి, సీపీవో హజరతయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, మండల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో మే 24న శాలివాహన శంఖరావం మహాసభ -- విజయవంతానికి ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి జిల్లా ప్రజలకు నమస్కారం. రాబోయే మే 24వ తేదీన శ్రీకాళహస్తిలో నిర్వహించబడనున్న శాలివాహన శంఖరావం మహాసభను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా పరిధిలోని బండారుపల్లి గ్రామంలో జరిగిన గంగమ్మ జాతర ఉత్సవ కార్యక్రమానికి రిటైర్డ్ డీఎస్పీ వెంకటరమణ హాజరైన సందర్భంగా, గ్రామ సంఘీయులు ఆయనను శాలివాహన శంఖరావం మహాసభకు ఆహ్వానించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గానుగపెంట రమేష్, జిల్లా కోశాధికారి బండారుపల్లి దేవరాజు, జిల్లా కమిటీ సభ్యులు భక్తవత్సలం, వై నాదముని, జనార్ధన్, మురగవేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభను విజయవంతం చేయడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొని సహకరించిన గ్రామ పెద్దలు మరియు సంఘీయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహాసభకు సంబంధించిన వివరాల కోసం సంప్రదించవలసిన వారు: డాక్టర్ గానుగపెంట రమేష్ -- 9502602439

# స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

## -పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ.

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు బుధవారం ఉదయం స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర వచ్చే దివాస్ కార్యక్రమం లో భాగంగా బుచ్చినాయుడు కండ్రిగ ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వేచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి బి. ఎన్ కండ్రిగ గ్రామపంచాయతీ అంబాసిడర్లు బుధవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనక భాగం ముందు భాగంలో ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని శుభ్రం చేయడం జరిగినది అదేవిధంగా పంచాయతీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ముందు ఎనక భాగాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది రంగా 28 పంచాయతీల్లో ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత కల్పించడం జరిగినప్పటికీ.. నిరంతర పర్యవేక్షణతో అప్రమత్తంగా ఉండాలని సమన్వయ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. భద్రతా చర్యల్లో భాగంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ



రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. ఈవీఎం, వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు కాకాని తరుణ్ (బి.జే.పీ.),గాలంకి వెంకటేశ్వరరావు (బి.ఎస్.పీ.), కందుల పరమేశ్వరరావు (ఏ.ఏ.పీ.) యారడ్ల ఆంజనేయ రెడ్డి (వై.ఎస్.ఆర్.సి.పీ.), ఏదుపాటి రామయ్య (టి.డి.పీ.) జగడం శ్రీనివాసరావు (జనసేన పార్టీ.) తదితరులు ఉన్నారు.



## వైభవంగా యార్లగడ్డ సుధాకర్ కుమారుడి నూతన వస్త్రధారణ వేడుక

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

విజయవాడలోని మన కళ్యాణ వేదికలో యార్లగడ్డ సుధాకర్ కుమారుడి నూతన వస్త్రధారణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి సందడి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. వేదిక వద్దకు చేరుకున్న వీరికి యార్లగడ్డ కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు.శుభాకాంక్షల వెల్లువ నూతన వస్త్రధారణ చేసుకున్న బాలుడిని ఆశీర్వదించిన అనంతరం, యార్లగడ్డ సుధాకర్ కుటుంబ సభ్యులకు కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు మరియు కాగిత కృష్ణ ప్రసాద్ తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## వినోదాత్మకంగా వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ప్రత్యేక ఆకర్షణలుగా రోబోటిక్ బటర్ ఫ్లై పార్కు, నయాగరా వాటర్ ఫాల్స్**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ విజ్ఞాన వినోదాత్మకంగా రూపొందించిన వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ బుధవారం సాయంత్రం విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో ప్రారంభమైంది. ఎగ్జిబిషన్ బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అడ్డూరి శ్రీ రామ్ మాట్లాడుతూ సమ్మర్ స్పెషల్ ఎట్రాక్షన్ గా ఈసారి రోబోటిక్ పార్క్ , నయాగరా వాటర్ ఫాల్స్ తో కనువిందుగా ఏర్పాటు చేయడం ఎంతో బాగుందని అన్నారు. పిల్లలతో పాటుగా పెద్దవారిని కూడా ఆకట్టుకుంటున్న ఈ సరికొత్త ఎగ్జిబిషన్ యొక్క స్పెషాలిటీ రోబోటిక్ బటర్ ఫ్లై పార్క్ లో సీతాకోకచిలుకలు, తూనీగలు, తేనెపట్టు పురుగులు ఇలా రకరకాల ప్రకృతిలో ఉన్నటువంటి చిరు ప్రాణులు ఎంతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రకృతిలో ఉన్న ప్రాణులు అన్నిటిని కూడా సంరక్షించుకోలేని ఎడల రాను రాను కాలుష్యం పెరిగిపోవడం వల్ల పర్యావరణం పాడైపోవడం వల్ల రేపొద్దున్న ఆ జీవులన్నీ అంతరించి పోతాయని, వాటిని ఇలాగే మనం రోబోస్ లో చూడాల్సి వస్తుందని ఇది ఒక చెప్పకనే చెప్పినటువంటి సందేశంగా ఈ ఎగ్జిబిషన్ చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. కాగా ఎగ్జిబిషన్ నిర్వాహకులు నందివాడ గురు గోపీనాథ్, నందివాడ కిరణ్ కుమార్, అడపా ప్రభాకర్, ఆర్. నారాయణ రావు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసినటువంటి అనేక రకాల స్టాల్స్ మహిళలకు కావలసినటువంటి ఇమిటేటెడ్ జ్యువలరీ, పిల్లలకి కావాల్సినటువంటి అనేక రకాల ఆట వస్తువులు, యువతకు కావాల్సినటువంటి అమ్యూజ్మెంట్ రైడ్స్ జెయింట్ వీల్ ,కొలంబస్ ,డ్రాగన్ ట్రైన్ ఇలా ఎన్నో ఆకర్షణలతో ఈ ఎగ్జిబిషన్



రూపుదిద్దు కుందని చెప్పారు. అలాగే సాయంత్రం పూట ఆహారకర వాతావరణంలో అల్పాహారం సేకరించేందుకు వీలుగా రకరకాల తినిబండారాల స్టాల్స్ కూడా ఎగ్జిబిషన్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎగ్జిబిషన్ 45 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నాలుగు నుండి పది గంటల వరకు ఎగ్జిబిషన్ వేళలుగా వారు తెలిపారు. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మాజీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర, బిజెపి నాయకులు బి. శివకుమార్ పట్నాయక్, పి. శివప్రసాద్, తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేరెంట్ అసోసియేషన్ సమస్యలకు సానుకూలంగా స్పందించిన అధికార యంత్రాంగం

ప్రజాభూమి, పులివెందుల

మే 3వ తేదీన నిర్వహించబడనున్న నీట్ పరీక్ష సమయాన బయోమెట్రిక్ ప్రక్రియలు, రోల్ నంబర్ ధృవీకరణ కోసం సుమారు 15 నుంచి 20 నిమిషా ల సమయం వినియోగించబడటం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ప్రతి సంవత్సరం కొంతమంది విద్యార్థులు ఆందోళ న వ్యక్తం చేస్తున్న విషయం మనందరికీ తెలిసిందే.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, నీట్ పేరెంట్స్ అసోసియేషన్ తరపున పలుమార్లు ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, అన్ని జిల్లాల కలెక్టర్లకు అవసరమైన కఠినమైన మార్గద ర్శకాలు జారీ చేసింది.ఆ మేరకు, జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులతో పరీక్షా కేంద్రాల ఇన్‌చార్జీలతో ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహించి, తగిన సూచనలు,ఆదేశాలు అందించారు.కాబట్టి, ఈ విషయంపై తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. అదనంగా, పరీక్ష రోజున విద్యార్థులకు రవాణా సంబంధిత ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, ప్రస్తుతం ఉన్న పెట్రోల్, డీజిల్ సమస్యల పరిష్కా రంపై కూడా జిల్లా అధికారులు చురుకుగా చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వ వర్గాల నుంచి మాకు సమాచారం అందింది. అందువల్ల సభ్యులు, తల్లి దండ్రులు ఎవరూ ఆందోళన చెందకుండా, తమ పిల్లలను ధైర్యంగా పరీక్షకు పంపించాలని మన అసోసియేషన్ వినమ్రంగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంలో, మా సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు సహకరించిన ప్రభుత్వ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నత విద్యాశాఖ అధికారులకు నీట్ పేరెంట్స్ అసోసియేషన్ తరపు న హృదయపూర్వక కృతజ్ఞత తెలియజేస్తున్నా మన్నారు.

## ఇసుక రీచ్‌లకు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయండి

**ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శకంగా అమలు చేయండి**

**నిబంధనలు ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఇసుక సరఫరాను మరింత సులభతరం చేసేందుకు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్‌లకు టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శంగా అమలు చేయడంతో పాటు నిబంధనలను ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఇసుక సరఫరా అమలుపై బుధవారం కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మం దిరంలో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక, పట్టా భూముల్లో ఇసుక తొలగింపుకు, కొత్త రీచ్‌లకు సంబంధించి అనుమతుల ప్రక్రియ, ఇసుక అక్రమ రవాణా జరగకుండా తీసుకుంటున్న చర్యల పై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా పరిధిలో తొమ్మిది రీచ్‌ల ద్వారా ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. కృష్ణా, మున్నేరు పరిధిలో జగ్గయ్యపేట మండలంలో రెండు చందర్లపాడు మండలంలో రెండు, కంచికచెర్ల మండలంలో 3 కొత్త రీచ్‌లకు సంబంధించిన టెండర్లు ఖరారు కాలేదని తిరిగి టెండర్లు పిలిచే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. పట్టా భూముల్లో మేట వేసిన ఇసుక తొలగింపునకు రైతులకు అనుమతి ఇచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీసు శాఖ సహకారంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని.. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇసుక విధానం అమలుకు సంబంధించి ఐవీఆరఎస్ ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో మైన్స్ డీడీ శ్రీనివాస్ కుమార్, ఏడీ కె. వీరస్వామి, డిపివో లావణ్య కుమారి, డిటిసి ఎం పురేంద్ర, కెసి డివిజన్ ఇఇ రవి కిరణ్, నందిగామ ఆర్‌డివో కె. పోసిబాబు సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంభనకు స్వయం ఉపాధి కీలకం

**మహిళలను పారిశ్రామిక వేత్తలను చేయాలన్నదే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మహిళల ఆర్థిక స్వాలంభన సుస్థిర భవిష్యత్తుకు స్వయం ఉపాధి మార్గాలు కీలక పాత్ర వహిస్తాయని ప్రతి మహిళలను పారిశ్రామిక వేత్తగా తిర్చిదిద్ది ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అధికారులు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నా రు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్వ ర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ హిళల ఆర్థిక స్వాలం భనకు స్వయం ఉపాధి కీలక మవు తాయని జిల్లా గ్రామీణాభివృద్ధి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళాలకు చేతి వృత్తి పై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్య మంత్రి ఆలో చన విధానలకు అనుగుణంగా రూరల్ ఇన్నోవేషన్స్ ఇంక్యూబేషన్ స్కిల్లింగ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (రైజ్) కేంద్రాన్ని ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలపై శిక్షణ అందించడం జరుగుతుందన్నా రు. స్వయం సహాయ క సంఘాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో అడుగులు వేసి వినూత్నంగా రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ లక్ష్యంగా రూపొందించిన ఈ వినూత్న కార్యాచరణ ప్రణాళికకు నీతి ఆయోగ్ నుంచి గుర్తింపు లభించిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకునేలా రైజ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్, ఐడియా డెస్క్, స్కిల్లింగ్ డెస్క్, ప్లేస్‌మెంట్ డెస్క్, బ్యాంకింగ్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని వాటిని మహిళలు స్వదినియోగం చేసుకుని విజయం వైపు అడుగులు పడేలా అధికారులు కృషి చేయాలన్నారు. మహి ళలు పొందుతున్న శిక్షణను కేవలం నేర్చుకోవడానికే పరిమి తం కాకుండా, ఆచరణలోకి తీసుకువచ్చి ఆదాయ మార్గా లుగా మార్చుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకుని పారిశ్రామిక, వ్యాపార యనిట్లు ప్రారంభించేందుకు కృషి చేయాలని చూచించారు. ఇగ్నైట్ సెల్‌లో మహిళా పారిశ్రా మిక వేత్తలు వై. హరిత తయారు చేసిన హ్యాండ్ మేడ్ బ్యాంగిల్స్, హెయిర్ యాక్సెసరీస్, హన్సిత తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్లు, కప్ కేక్స్, కె. వెంకటేశ్వరమ్మ తయారు చేసిన పేపర్ బ్యాగ్స్, హ్యాండ్ మేడ్ ఎంబ్రాయిడరీ, షీలా తయారు చేసిన అర్గానిక్ హెయిర్ ఆయిల్, సుధా పచ్చళ్ళు అంజలి బ్యాంగిల్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచా రరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## మచిలీపట్నం తాలూకా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గోపిశెట్టి రమేష్ బాబు

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి




మచిలీపట్నం తాలూకా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై)గా గోపిశెట్టి రమేష్ బాబు బుధవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సిబ్బంది ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తా నని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తానని స్పష్టం చేశారు.దిశ ఎస్సైగా చెరగని ముద్రరమేష్ బాబు గతంలో మచి లీపట్నం దిశ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు. మహిళా భద్రత విషయంలో ఆయన చూపిన చొరవ, వేగవంతమైన దర్యాప్తు తీరు అప్పట్లో విశేష ప్రశంసలు అందుకున్నాయి. బాధితులకు అండగా నిల వ డంలోనూ, నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడంలోనూ ఆయన సంపా దించిన మంచి పేరు ఇప్పుడు తాలూకా స్టేషన్ పరిధిలో కూడా కొనసాగుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజా సేవయే లక్ష్యంతాలూకా స్టేషన్ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన ప్రథమ కర్తవ్యమని రమేష్ బాబు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతలు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం.త్వరితగతిన న్యాయం స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడటం.మంచి అనుభవం, నిబద్ధత గల అధికారిగా పేరున్న రమేష్ బాబు రాకతో తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసింగ్ మరింత పటిష్టం కానుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబుకు మెగలోమేనియా వ్యాధి

**- అందుకే అర్థం లేని పిచ్చి మాటలు**

**- పిల్లనిచ్చిన మామను, సొంత తమ్ముడిని, తోడల్లుడిని, బావను కూడా వెన్నుపోటు పొడిచిన చరిత్ర చంద్రబాబుది**

**- అందుకే టీడీపీది వెన్నుపోటు పార్టీ : భూమన కరుణాకర్‌రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి:

చంద్రబాబుకు "మెగలోమేనియా" వ్యాధి ఉందని, తనను తాను అతిశయోక్తిగా చిత్రీకరించుకోవడం ఆయన స్వభా వమని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి తెలి పా రు. రాజకీయాల్లో తనను తాను అత్యున్నతుడిగా చూపించుకోవడమే కాకుండా, ఇతరులను తక్కువ చేసి చూపించే ప్రయత్నం చంద్రబాబు ఎప్పటి నుంచో చేస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ నూతన కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యం తరమని, రెండేళ్లలో తాము చేసింది చెప్పుకునేందుకు ఏమీ లేక వైయ స్సార్‌సీపీని, వైయస్ జగన్ గారిని నిందిస్తూ గతి తప్పి మతి లేకుండా మాట్లా డారని తిరుపతిలో మీడియాతో మాట్లాడిన భూమన చెప్పారు. ప్రెస్‌మీట్‌లో భూమన కరుణాకర్‌రెడ్డి ఏమన్నా రంటే.. సీఎం చంద్రబాబు టీడీపీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సంద ర్భంగా చేసిన ప్రసంగం వింటే నిజంగా ఆశ్చర్యంగా ఉంది. ఇప్పటి వరకు రాజకీయ నాయకులతోనే రాజకీయాలు చేశామని, హంతకులతో రాజకీ యాలు చేయలేదంటూ మా నాయకుడిపై దుర్భాషలాడటం పూర్తిగా అనుచి తం. వైయస్సార్‌సీపీకి 'ఓసీడీ' పట్టుకుందని మాట్లాడటం మరీ దారుణం. అసలు చంద్రబాబుకే 'మెగలోమేనియా' వ్యాధి ఉంది. ఉన్నది లేనట్లుగా భ్రమించి తనను తాను అత్యున్నతుడిగా చిత్రీకరించుకోవడం ఆయనకు అలవాటైపోయింది.వేదాలు వ్యాసుడు కాదు తానే రాసినట్లు, భగవద్గీతను శ్రీకృష్ణుడికంటే తానే బాగా చెప్పగలనని, రామా యణం వాల్మీకి రాయలేదు, భాగవతం పోతన రాయలేదు అన్నట్టుగా మాట్లాడ గల వ్యక్తి చంద్రబాబు. ఫోన్‌ను అలెగ్జాండర్ గ్రాహంబెల్ కాదు తానే కనిపెట్టానని, పరిణామ సిద్ధాంతాన్ని డార్విన్ కాదు తానే ఆవిష్కరించానని కూడా నమ్మించగలడు. అదే స్థాయిలో ఎల్లో మీడియా రోజు చంద్రబాబును జాకీలతో ఎత్తుతోంది. వైయస్సార్‌సీపీవి హత్యారా జకీయాలు చేస్తుందని చంద్రబాబు పిచ్చిగా మాట్లాడుతున్నాడు. కానీ చంద్రబాబు రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచే హింసా, కుల రాజకీయాలకు తెరతీసిన వ్యక్తి. వంగవీటి రంగా హత్య వెనుక మీ పేరు వినిపించినా అది ప్రజల్లోకి రాలేదు. నా మిత్రుడు పింగళి దశరథరామయ్య హత్యపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఎన్టీఆర్ పీఎస్ రాఘవేంద్రరావు మరణం, మల్లెల బాబ్జి ఘటనలపై కూడా ఎన్నో ప్రశ్నలు ఉన్నాయి. ఇవన్నీ ఉన్నా నిజాలు బయటకు రాకుండా పోయాయి. వైయస్ జగన్ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే నాయకుడు. కానీ చంద్రబాబు ఇన్నాళ్లు సీఎంగా ఉన్నప్పటికీ ప్రజల్లో సహజమైన ఆదరణ పొందిన నాయకుడు కాదు. కేవలం మేనేజ్‌మెంట్ స్కిల్స్‌తోనే పదే పదే అధికారంలోకి వస్తున్నారు. ప్రతి ఎన్నికలో అమలుకు సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గెలిచి, తర్వాత వాటిని అమలు చేయకపోవడంతోనే ప్రజలు మళ్లీ రెండోసారి అవకాశమివ్వడం లేదు. ఈసారి కూడా 2029లో కచ్చితంగా వైయస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుంది. మీరు చేసిన ఘోరాలకు, ప్రజా విద్రోహ చర్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు. 2029లో ఇంకా ఎక్కువ సీట్లు గెలుస్తామని చంద్రబాబు చెబుతుండటం చూస్తే ఈవీఎంలపై కూడా అనుమా నాలు కలుగుతున్నాయి. మీ రాజకీయ జీవితం మొత్తం కుట్రలు, వెన్ను పోట్లు, మోసం, దగానే నిండి ఉంది. మమ్మల్ని గొడ్డలి పార్టీ అంటారా? మీది వెన్నుపోటు పార్టీ. పిల్లనిచ్చిన మామను, సొంత తమ్ముడిని, తోడల్లుడిని, బావను ఇలా ఎంతో మందిని వెన్నుపోటు పొడిచిన చరిత్ర మీదే. మీరు మా గురించి మాట్లాడటం అంతకంటే దారుణం మరొకటి ఉండదు. మీరు మాట్లాడినంత మాత్రానా మా ఆత్మస్థైర్యం తగ్గదు. వైయస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారు. ఇలాంటి చిత్రహింస రాజకీయాలు చేసినా వైయస్సార్‌సీపీ వెనక్కి తగ్గదు. చంద్రబాబు చేస్తున్న అరాచకాలను ఎండగట్టకుండా ఊరుకోబోమని భూమన కరుణాకర్‌రెడ్డి హెచ్చరించారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# వడదెబ్బపై అవగాహనతోనే రక్షణ




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ (సన్ స్ట్రోక్)పై అవగాహన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీనా, ఎంపీడీవో అబ్దుల్ సలాం, హెచ్‌వీ రమణ, హెచ్‌ఈ స్వర్ణలత మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం, టీనా మాట్లాడుతూ, తీవ్ర ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వీటిని నివారించేందుకు తరచూ నీరు తాగడం, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం, తేలికపాటి మరియు గాలి ఆడే దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# రైల్వే గేట్ కిరువైపులా చలువ పందిరిలు ఏర్పాటు చేయాలి

## పాలకొల్లు పట్టణ ప్రజల వినతి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణం మీదుగా భీమవరం వైపునకు, భీమవరం నుండి పాలకొల్లు పట్టణం లోకి నిత్యం వంద లాది మంది ప్రయానిస్తుంటారు. పట్టణం లో రైల్వే గేటు పగలు పదిసార్లు వరకు మూసి వేస్తుంటారు. గేటు వేసినప్పుడల్లా రైల్వే గేట్ కిరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న విషయం తెలిసిందే. అయితే వేసవికాలంలో మండుటెండలో గేటు పడినప్పుడల్లా గేటు కు ఇరువైపులా బాటసారిలు, ద్విచక్ర వాహన చోధకులు ఎండ వేడిమికి తట్టుకోలేక నరకం చవిచూడాల్సి వస్తోంది. మహిళలు, షుగర్ బిపి పేషెంట్లు అయితే స్పృహ కోల్పోయినంత పని అవుతోంది. డబుల్ లైన్ ట్రాక్ రావడంతో ఇటీవల కాలంలో అత్యధికంగా రైళ్లు వచ్చినప్పుడల్లా గేట్లు మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుంది. గేట్లు మూసినప్పుడల్లా గేటు



ఇరువైపులా ఎండ వేడిమికి తట్టుకోలేక కొందరైతే ఆసుపత్రులు ఫాలు అవుతున్నారు కూడా.

**గేటు ఇరువైపులా చలువ పందిర్లు వేయించాలి**

వేసవికాలంలో రైల్వే గేట్ వద్ద ఇరువైపులా బాటసారిలు, ద్విచక్ర వాహనదారులు కునీడ ఏర్పాటు చేయడానికి చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని పాలకొల్లు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కారు ఉన్నవారు ట్రైన్ గేటు పడినప్పుడల్లా ఏ సి లు వేసుకుని ఉంటున్నందున వారికి అయితే పర్వాలేదు కానీ సైక్లిస్టులు, బైక్లు ప్రయాణికులుకు ఇబ్బంది తప్పడం లేదు. ఎప్పుడో చనిపోయాక మృతదేహాలను దహనం చేయడానికి కొట్లాది రూపాయలు తో స్మశాన వాటిక లకు వెచ్చిస్తున్న తరుణంలో బ్రతుకు ఉన్న ప్రజల ప్రాణాలుకు సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కూడా ప్రజాప్రతినిధులపై లేకపోలేదని పలువురు పట్టణ ప్రజలు అంటున్నారు. ఒక్క పాలకొల్లు లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి ఓపెన్ రైల్వే గేట్లుకు కనీసం తాత్కాలికంగానైనా చలువ పందిర్లు వేయించాలని ప్రజలు కోరుతున్నారు. భీమవరం అండర్పాస్ రైల్వే టేన్నల్స్ ఇరువైపులా శాశ్వత ప్రాతిపదికన ప్లాస్టిక్ సీట్లతో పందిర్లు వేసిన విధంగా అయితే ఇంకా మంచిదని మరికొందరు అంటున్నారు. అలా వేయలేని పక్షంలో కనీసం టెంపరరీగా వేసవికాలం ఏప్రిల్, మే, జూన్ కైనా వేయాలని, ఏప్రిల్ ఎలాగూ అయిపోయింది కాబట్టి మే, జూన్ కల్లా ఉంచాలని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దీనికోసం ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రత్నగిరిపై వెలసిన ‘సత్యదేవుని’ దివ్య కల్యాణం

## భక్తులతో కిటకిటలాడిన అన్నవరం

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

రత్నగిరిపై వెలసిన కొంగుబంగారం, అనంత లక్ష్మీ సత్యనారాయణ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో సాగింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కనుల పండుగ దృశ్యాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు.

**వైకుంఠాన్ని తలపించిన అలంకరణ**

సుగంధభరితమైన పుష్పాలు, పచ్చని మామిడి తోరణాలతో రత్నగిరి పుణ్యక్షేత్రం శోభాయమానంగా ముస్తాబైంది. విద్యుత్ దీపాల కాంతుల్లో వెండి సింహాసనంపై ఆశీనులైన స్వామి, అమ్మవార్ల దివ్య మంగళ రూపం భక్తులకు కనువిందు చేసింది. నిన్న రాత్రి నుంచే భక్తుల తాకిడితో రత్నగిరి కొండ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

**శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం**

ప్రముఖ వేద పండితులు కోట సుబ్రహ్మణ్య శర్మ, ఇంద్రగంటి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో కల్యాణ వేడుక శాస్త్రోక్తంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం చైర్మన్ రోహిత్ దంపతులు, ఈవో సూర్య చక్రధర్, ధర్మకర్తల మండలి సభ్యులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి తరించారు.

**విశ్వశాంతికి ప్రతీక**



అన్నవరం సత్యదేవుని కల్యాణం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, అది విశ్వశాంతికి ప్రతీక అని భక్తులు పేర్కొన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కళ్లారా వీక్షించడం తమ అదృష్టమని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు కోరుకున్నారు. రత్నగిరిపై వెలసిన సత్యప్రదుడు భక్తుల కోర్కెలను తీర్చే దైవంగా నేటికీ అలరారుతున్నాడు.

### అన్నవరంలో వైభవంగా సత్యదేవుని గ్రామోత్సవం

# రావణబ్రహ్మ వాహనంపై ఊరేగిన స్వామివారు

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన ‘గ్రామోత్సవం’ కన్నుల పండువగా జరిగింది. కల్యాణ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులుగా కొలువుదీరిన సత్యదేవుడు మరియు అనంత లక్ష్మి అమ్మవార్లను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అలంకరించారు. అత్యంత విశేషంగా రూపొందించిన ‘రావణబ్రహ్మ’ వాహనంపై స్వామి, అమ్మవార్లను అధిష్టించి, వేద మంత్రోచ్చారణల నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. రావణబ్రహ్మ వాహనంపై స్వామివారి ఊరేగింపు భక్తులకు భక్తిపారవశ్యాన్ని కలిగించింది. ఈ గ్రామోత్సవ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ ఇ.వి. రోహిత్ మరియు ఈవో సూర్యచక్రధరరావు కొబ్బరికాయ కొట్టి వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తులందరికీ ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. స్వామివారి గ్రామోత్సవాన్ని తిలకించేందుకు




అన్నవరం పరిసర ప్రాంతాల నుండే కాకుండా, వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వీధుల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాంప్రదాయ వాయిద్యాల నడుమ, భక్తుల కోలాహలం మధ్య గ్రామం మొత్తం భక్తిమయంగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించగా, పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

- శరవేగంగా డ్రోన్ సిటీ మొదటి దశ పనులు
- శాటిలైట్ సమాచారం వినియోగించుకునేలా కార్యాచరణ
- ఆర్టీజీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ప్రభుత్వ శాఖలు అందిస్తున్న అన్ని సేవలు ఈ ఏడాది డిసెంబర్ నాటికల్లా ఆన్‌లైన్‌లో అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలు తీసుకు వస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని ఉండదని చెప్పారు. ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 లక్షల మంది



1.78 కోట్ల సేవలు పొందారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సీఎం కు తెలిపారు. ఇప్పటి వరకూ 24 లక్షల మందికి పైగా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఎలా పొందాలో అవగాహన కల్పించామని చెప్పారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ఫేజ్ 1 అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని... ఇప్పటికే ప్లాంట్లు నెలకొల్పేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారయ్యిందని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం... ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**సీసీ కెమేరాలతో నేర నియంత్రణ చర్యలు**

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమేరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు... మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు. అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను వినియోగించు కునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారుకు సీఎం నిర్దేశించారు. శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్ కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఇటీవల తిరుమల–తిరుపతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని... అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రాచార సమితి కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం స్వరార్చన

- ఉదయం 6 గంటల నుండి రాత్రి 6 గంటలు అయ్యప్ప శరణం ఘోషతో మారుమోగిన ప్రగణం.
- వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన పీఠాధిపతులు గాయని గాయకులు
- రాష్ట్ర ప్రసిడెంట్‌గా ఊసా.వెంకటేశ్వరావు. నియమకం.

ప్రజాభూమి ప్రతినిధి–మచిలీపట్నం

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి వారి ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం నాడు నిఘానమే నా ప్రాణము అనే కార్యక్రమం మచిలీపట్నం జీ కన్వెన్షన్ హాలు వలంద పాలెం నందు స్వామివారి ఉత్త నక్షత్ర సేవ జరిగినది ఈ ఉత్తరాక్షత సేవలో స్వామివారి నామ సంకీర్తన ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల



అయ్యప్ప శరణు ఘోషతో ప్రగణం మారు మోగింది అఖిలభారత అయ్యప్ప దీక్ష సమితి జాతీయ అధ్యక్షులు... శ్రీ రాజదేవ్ పాండే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి .. తదనంతరం పడిపూజ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రభువులకు దాతలకు 61వ వార్షిక జ్ఞాపికను బహుకరించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల పిఠధిపతులు నాలుగు రాష్ట్రాల గాయని గాయకులు విచ్చేసి స్వామివారి నామ సంకీర్తన కార్యక్రమాన్ని మరియు 40 మంది ఉభయ దాతలు ఈ కార్యక్రమాన్నిదిగ్విజయంగా పూర్తి చేసినారు అఖిలభారత అయ్యప్ప అధ్యక్ష ప్రసార సమితి రాష్ట్ర వార్షిక సమావేశం కూడా జరిగినది దీనిలో భాగంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న ఉన్న ఊస వెంకటేశ్వరావును ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర ఏపియస్. ఆర్టీసీ. చెర్మన్. కొనకళ్ళ నారాయణ రావు. కొనకళ్ళ జగన్నాధరావు జిల్లా గౌరవ అధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్ గౌరవ సలహాదారులు దేసు సుబ్రహ్మణ్యం జిల్లా అధ్యక్షులు వాసుదేవ హనుమంతరావు గారువాసు గురుస్వామి ( అద్దంకి) కేశవా గురుస్వామి. దప్పు శ్రీను. ఇంద్ర గురుస్వామి ట్రెజరర్ ఊర రామాంజనేయులు సెక్రటరీ ఇజ్జాడ కాంతారావు వైస్ ప్రెసిడెంట్ సమయం పిచ్చి బాబు కే కృష్ణ కె నాగేంద్ర రావు బూరగడ్డకొండబాబు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమన్ని జయప్రదం చేశారు.

## మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా నిర్వహణ




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గోళ్ల అనూష అధ్యక్షతన ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, అలాగే మండలంలోని అన్ని గ్రామాల సెక్రటరీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఇంకా పూర్తి కాని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాలు మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## తునిలో సాధారణ స్థితికి చేరుకున్న పెట్రోల్ బంకులు.



ప్రజాభూమి ప్రతినిధి–తుని

తుని పట్టణంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఇంధన సందిగ్ధత తొలగి, పెట్రోల్ బంకులు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. నిన్నటి వరకు వాహనదారులతో కిక్కిరిసిపోయిన బంకులు ఇప్పుడు ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయిల్ సరఫరా సాఫీగా సాగుతోందని, ఎక్కడా రద్దీ లేకపోవడంతో వాహనదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంధనాన్ని నింపుకుని వెళ్తున్నారని బంకు సిబ్బంది తెలిపారు. అయితే, ప్రస్తుతం వినియోగం దృష్ట్యా పరిమితి విధానం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం బైక్‌లకు 200 రూపాయల వరకు, కార్లకు 10 లీటర్ల చొప్పున ఇంధనాన్ని పోస్తున్నారు. ఈరోజు వచ్చే ట్యాంకర్ల లభ్యతను బట్టి ఈ పరిమితిని కూడా త్వరలోనే పూర్తిగా ఎత్తివేసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## మండలంలో ఇంధనం సమృద్ధిగా అందుబాటులో

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని ఏడు పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. మండల ప్రజలందరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఇంధనాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. అనవసరంగా నిల్వలు చేసుకోవడం లేదా అపోహలకు లోనవడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుండడంతో కొరతకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

## ఆగిరిపల్లిలో కొత్త ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ మంజూరు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఎస్సీ కాలనీ సి.ఎస్.ఐ చర్చి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌ను మంత్రి పార్థసారథి చొరవతో మంజూరు చేసినట్లు నూజివీడు అసిస్టెంట్ ఆర్టీసీ డీఎం సుధ తెలిపారు. బుధవారం సాయంత్రం రిక్వెస్ట్ స్టాప్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగిరిపల్లి మీదుగా రాకపోకలు సాగించే అన్ని బస్సుల డిపో మేనేజర్లకు ఈ స్టాప్ గురించి సమాచారం అందజేస్తామని, ఇప్పటికే ఆగిరిపల్లి బస్టాండ్‌లో కంట్రోలర్‌ను ఏర్పాటు చేసి ప్రతి బస్సు అక్కడ ఆగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ప్రహరీ గోడ నిర్మాణంపై ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఆగిరిపల్లి నుండి విజయవాడకు వెళ్లే నాన్‌స్టాప్ బస్సులకు కూడా ఇక్కడ స్టాప్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానికులు రాము ప్రేమానందం, విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రమాణస్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి–పులివెందుల

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఈరోజు జరిగిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పార్టీ జాతీయ ఉపా ధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేస్తూ రామగోపాల్ రెడ్డి చేసిన సేవలను గుర్తించిన అధిష్ఠానం, ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ:నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన చంద్రబా బు నాయుడు ,లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు . పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని జాతీయ స్థాయిలో మరింత ముందుకు నడిపించేందుకు నా వంతు కృషి చేస్తాను. పులివెందుల గడ్డపై పసుపు జెండాను మరింత బలోపేతం చేయడమే నా ప్రథమ లక్ష్యం,” అని పేర్కొన్నారు. అనంతరం, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వడదెబ్బపై అవగాహనతోనే రక్షణ




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ (సన్ స్ట్రోక్)పై అవగాహన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీనా, ఎంపీడీవో అబ్దుల్ సలాం, హెచ్‌వీ రమణ, హెచ్‌ఈ స్వర్ణలత మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం, టీనా మాట్లాడుతూ, తీవ్ర ఎండలో ఎక్కువసేపు ఉండడం వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వీటిని నివారించేందుకు తరచూ నీరు తాగడం, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం, తేలికపాటి మరియు గాలి ఆడే దుస్తులు ధరించడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

# రైల్వే గేట్ కిరువైపులా చలువ పందిరిలు ఏర్పాటు చేయాలి

## పాలకొల్లు పట్టణ ప్రజల వినతి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణం మీదుగా భీమవరం వైపునకు, భీమవరం నుండి పాలకొల్లు పట్టణం లోకి నిత్యం వంద లాది మంది ప్రయానిస్తుంటారు. పట్టణం లో రైల్వే గేటు పగలు పదిసార్లు వరకు మూసి వేస్తుంటారు. గేటు వేసినప్పుడల్లా రైల్వే గేట్ కిరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలుగుతున్న విషయం తెలిసిందే. అయితే వేసవికాలంలో మండుటెండలో గేటు పడినప్పుడల్లా గేటు కు ఇరువైపులా బాటసారిలు, ద్విచక్ర వాహన చో ధకులు ఎండ వేడిమికి తట్టుకోలేక నరకం చవిచూడాల్సి వస్తోంది. మహిళలు, షుగర్ బిపి పేషెంట్లు అయితే స్పృహ కోల్పోయినంత పని అవుతోంది. డబుల్ లైన్ ట్రాక్ రావడంతో ఇటీవల కాలంలో అత్యధికంగా రైళ్లు వచ్చినప్పుడల్లా గేట్లు మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుంది. గేట్లు మూసినప్పుడల్లా గేటు



ఇరువైపులా ఎండ వేడిమికి తట్టుకోలేక కొందరైతే ఆసుపత్రులు ఫాలు అవుతున్నారు కూడా.

**గేటు ఇరువైపులా చలువ పందిర్లు వేయించాలి**

వేసవికాలంలో రైల్వే గేట్ వద్ద ఇరువైపులా బాటసారిలు, ద్విచక్ర వాహనదారులు కునీడ ఏర్పాటు చేయడానికి చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని పాలకొల్లు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. కారు ఉన్నవారు ట్రైన్ గేటు పడినప్పుడల్లా ఏ సి లు వేసుకుని ఉంటున్నందున వారికి అయితే పర్వాలేదు కానీ సైక్లిస్టులు, బైక్లు ప్రయాణికులుకు ఇబ్బంది తప్పడం లేదు. ఎప్పుడో చనిపోయాక మృతదేహాలను దహనం చేయడానికి కొట్లాది రూపాయలు తో స్మశాన వాటిక లకు వెచ్చిస్తున్న తరుణంలో బ్రతుకు ఉన్న ప్రజల ప్రాణాలుకు సౌకర్యం కల్పించవలసిన బాధ్యత కూడా ప్రజాప్రతినిధులపై లేకపోలేదని పలువురు పట్టణ ప్రజలు అంటున్నారు. ఒక్క పాలకొల్లు లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇలాంటి ఓపెన్ రైల్వే గేట్లుకు కనీసం తాత్కాలికంగానైనా చలువ పందిర్లు వేయించాలని ప్రజలు కోరుతున్నారు. భీమవరం అండర్పాస్ రైల్వే టేన్నల్స్ ఇరువైపులా శాశ్వత ప్రాతిపదికన ప్లాస్టిక్ సీట్లతో పందిర్లు వేసిన విధంగా అయితే ఇంకా మంచిదని మరికొందరు అంటున్నారు. అలా వేయలేని పక్షంలో కనీసం టెంపరరీగా వేసవికాలం ఏప్రిల్,మే, జూన్ కైనా వేయాలని, ఏప్రిల్ ఎలాగూ అయిపోయింది కాబట్టి మే,జూన్ కల్లా ఉంచాలని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దీనికోసం ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రత్నగిరిపై వెలసిన 'సత్యదేవుని' దివ్య కల్యాణం

## భక్తులతో కిటకిటలాడిన అన్నవరం

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

రత్నగిరిపై వెలసిన కొంగుబంగారం, అనంత లక్ష్మీ సత్యనారాయణ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో సాగింది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ కనుల పండుగ దృశ్యాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు.


**వైకుంఠాన్ని తలపించిన అలంకరణ**

సుగంధభరితమైన పుష్పాలు, పచ్చని మామిడి తోరణాలతో రత్నగిరి పుణ్యక్షేత్రం శోభాయమానంగా ముస్తాబైంది. విద్యుత్ దీపాల కాంతుల్లో వెండి సింహాసనంపై ఆశీనులైన స్వామి, అమ్మవార్ల దివ్య మంగళ రూపం భక్తులకు కనువిందు చేసింది. నిన్న రాత్రి నుంచే భక్తుల తాకిడితో రత్నగిరి కొండ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.

**శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం**

ప్రముఖ వేద పండితులు కోట సుబ్రహ్మణ్య శర్మ, ఇంద్రగంటి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో కల్యాణ వేడుక శాస్త్రోక్తంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం చైర్మన్ రోహిత్ దంపతులు, ఈవో సూర్య చక్రధర్, ధర్మకర్తల మండలి సభ్యులు స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి తరించారు.

**విశ్వశాంతికి ప్రతీక**



అన్నవరం సత్యదేవుని కల్యాణం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, అది విశ్వశాంతికి ప్రతీక అని భక్తులు పేర్కొన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని కళ్లారా వీక్షించడం తమ అదృష్టమని, స్వామి వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు కోరుకున్నారు. రత్నగిరిపై వెలిసిన సత్యప్రదుడు భక్తుల కోర్కెలను తీర్చే దైవంగా నేటికీ అలరారుతున్నాడు.

### అన్నవరంలో వైభవంగా సత్యదేవుని గ్రామోత్సవం

# రావణబ్రహ్మ వాహనంపై ఊరేగిన స్వామివారు

ప్రజాభూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి నిర్వహించిన 'గ్రామోత్సవం' కన్నుల పండువగా జరిగింది. కల్యాణ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులుగా కొలువుదీరిన సత్యదేవుడు మరియు అనంత లక్ష్మి అమ్మవార్లను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా అలంకరించారు. అత్యంత విశేషంగా రూపొందించిన 'రావణబ్రహ్మ' వాహనంపై స్వామి, అమ్మవార్లను అధిష్టించి, వేద మంత్రోచ్చారణల నడుమ గ్రామోత్సవాన్ని నిర్వహించారు. రావణబ్రహ్మ వాహనంపై స్వామివారి ఊరేగింపు భక్తులకు భక్తిపారవశ్యాన్ని కలిగించింది. ఈ గ్రామోత్సవ కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ ఇ.వి. రోహిత్ మరియు ఈవో సూర్యచక్రధరరావు కొబ్బరికాయ కొట్టి వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వామివారి కల్యాణ మహోత్సవం భక్తులందరికీ ఆయురారోగ్యాలను, ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. స్వామివారి గ్రామోత్సవాన్ని తిలకించేందుకు




అన్నవరం పరిసర ప్రాంతాల నుండే కాకుండా, వివిధ ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. వీధుల్లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. సాంప్రదాయ వాయిద్యాల నడుమ, భక్తుల కోలాహలం మధ్య గ్రామం మొత్తం భక్తిమయంగా మారింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు మరియు సిబ్బంది సమన్వయంతో వ్యవహరించగా, పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు.

# డిసెంబర్ నాటికి అన్ని ప్రభుత్వ సేవలూ ఆన్‌లైన్

- శరవేగంగా డ్రోన్ సిటీ మొదటి దశ పనులు
- శాటిలైట్ సమాచారం వినియోగించుకునేలా కార్యాచరణ
- ఆర్టీజీ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ప్రభుత్వ శాఖలు అందిస్తున్న అన్ని సేవలు ఈ ఏడాది డిసెంబర్ నాటికల్లా ఆన్‌లైన్‌లో అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర పరిధిలోకి అన్ని సేవలు తీసుకు వస్తే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని ఉండదని చెప్పారు. ఆర్టీజీఎస్‌పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్సు ద్వారా ప్రస్తుతం 1,035 సేవలు అందిస్తున్నామని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలు ప్రారంభించిన దగ్గర నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 54 లక్షల మంది



1.78 కోట్ల సేవలు పొందారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సీఎం కు తెలిపారు. ఇప్పటి వరకూ 24 లక్షల మందికి పైగా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఎలా పొందాలో అవగాహన కల్పించామని చెప్పారు. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న డ్రోన్ సిటీ ఫేజ్ 1 అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని... ఇప్పటికే ప్లాంట్లు నెలకొల్పేందుకు ముందుకొచ్చిన 8 కంపెనీలకు భూముల కేటాయింపు పూర్తయ్యిందని, మే నెల రెండో వారంలో ఇవన్నీ గ్రౌండ్ అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డ్రోన్ సిటీ మాస్టర్ ప్లాన్ ఖరారయ్యిందని అధికారులు ఇచ్చిన వివరణ పై స్పందించిన సీఎం... ఈ ఏడాది జూలై నాటికి మొదటి దశ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

**సీసీ కెమెరాలతో నేర నియంత్రణ చర్యలు**

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా ఆంధ్రప్రదేశ్‌లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, వాటి వినియోగం, పర్యవేక్షణ జరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనివల్ల రాష్ట్రంలో నేరాల నియంత్రణ, నేరస్తులను గుర్తించడంతో పాటు... మిస్సింగ్ కేసుల ట్రేసింగ్, వాహనాల దొంగతనాల వంటి కేసులు వేగంగా కొలిక్కి వస్తున్నాయని చెప్పారు. అయితే సీసీ కెమేరాలు లేని ప్రాంతాల్లో ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసిన సీసీ కెమేరాల డేటాను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సీసీ కెమేరాలతో పాటు శాటిలైట్ డేటాను వినియోగించు కునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారుకు సీఎం నిర్దేశించారు. శాటిలైట్ సమాచారాన్ని ఆర్టీజీఎస్ కు అనుసంధానించి వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలన్నారు. ఇటీవల తిరుమల–తిరుపతి సమీపంలో శేషాచల అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించిన ఘటనపై వేగంగా స్పందించే అవకాశం ఉండేదన్నారు. డీజిల్, పెట్రోలు సరఫరా పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యలతో మళ్లీ సాధారణ స్థితికి నెలకొందని... అయితే సమస్య ఉత్పన్నం కాకముందే రియల్ టైమ్‌లో స్పందించేలా చర్యలు ఉండాలని సీఎం సూచించారు.

# అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రాచార సమితి కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో నీ గానమే నా ప్రాణం స్వరార్చన

- ఉదయం 6 గంటల నుండి రాత్రి 6 గంటలు అయ్యప్ప శరణం ఘోషతో మారుమోగిన ప్రగణం.
- వివిధ రాష్ట్రాల నుండి తరలివచ్చిన పీఠాధిపతులు గాయని గాయకులు
- రాష్ట్ర ప్రెసిడెంట్‌గా ఊసా.వెంకటేశ్వరావు. నియమకం.

ప్రజాభూమి ప్రతినిధి–మచిలీపట్నం

అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి వారి ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం నాడు నిఘానమే నా ప్రాణము అనే కార్యక్రమం మచిలీపట్నం జీ కన్వెన్షన్ హాలు వలంద పాలెం నందు స్వామివారి ఉత్త నక్షత్ర సేవ జరిగినది ఈ ఉత్తరాక్షత సేవలో స్వామివారి నామ సంకీర్తన ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల



అయ్యప్ప శరణు ఘోషతో ప్రగణం మారుమోగింది అఖిలభారత అయ్యప్ప దీక్ష సమితి జాతీయ అధ్యక్షులు... శ్రీ రాజదేవ్ పాండే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు గురుస్వామి .. తదనంతరం పడిపూజ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో అన్నదాన ప్రభువులకు దాతలకు 61వ వార్షిక జ్ఞాపికను బహుకరించి దుశ్యాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల పీఠధిపతులు నాలుగు రాష్ట్రాల గాయని గాయకులు విచ్చేసి స్వామివారి నామ సంకీర్తన కార్యక్రమాన్ని మరియు 40 మంది ఉభయ దాతలు ఈ కార్యక్రమాన్నిదిగ్విజయంగా పూర్తి చేసినారు అఖిలభారత అయ్యప్ప అధ్యక్ష ప్రసార సమితి రాష్ట్ర వార్షిక సమావేశం కూడా జరిగినది దీనిలో భాగంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న ఉన్న ఊస వెంకటేశ్వరావును ఆంధ్రప్రదేశ్ స్టేట్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లు రవీద్ర ఏపియస్. ఆర్టీసీ. చెర్మన్. కొనకళ్ల నారాయణ రావు. కొనకళ్ళ జగన్నాధరావు జిల్లా గౌరవ అధ్యక్షుడు మోటమర్రి బాబా ప్రసాద్ గౌరవ సలహాదారులు దేసు సుబ్రహ్మణ్యం జిల్లా అధ్యక్షులు వాసుదేవ హనుమంతరావు గారువాసు గురుస్వామి ( అద్దంకి) కేశవా గురుస్వామి. డప్పు శ్రీను. ఇంద్ర గురుస్వామి ట్రెజరర్ ఊర రామాంజనేయులు సెక్రటరీ ఇజ్జాడ కాంతారావు వైస్ ప్రెసిడెంట్ సమయం పిచ్చి బాబు కే కృష్ణ కె నాగేంద్ర రావు బూరగడ్డకొండబాబు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ కార్యక్రమన్ని జయప్రదం చేశారు.

## మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా నిర్వహణ




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు గోళ్ల అనూష అధ్యక్షతన ప్రశాంతంగా జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సలాం, జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, అలాగే మండలంలోని అన్ని గ్రామాల సెక్రటరీలు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ సలాం అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఇంకా పూర్తి కాని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రభుత్వ పథకాలు మండలంలోని ప్రతి గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## తునిలో సాధారణ స్థితికి చేరుకున్న పెట్రోల్ బంకులు.



ప్రజాభూమి ప్రతినిధి–తుని

తుని పట్టణంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న ఇంధన సందిగ్ధత తొలగి, పెట్రోల్ బంకులు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. నిన్నటి వరకు వాహనదారులతో కిక్కిరిసిపోయిన బంకులు ఇప్పుడు ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆయిల్ సరఫరా సాఫీగా సాగుతోందని, ఎక్కడా రద్దీ లేకపోవడంతో వాహనదారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంధనాన్ని నింపుకుని వెళ్తున్నారని బంకు సిబ్బంది తెలిపారు. అయితే, ప్రస్తుతం వినియోగం దృష్ట్యా పరిమితి విధానం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం బైక్‌లకు 200 రూపాయల వరకు, కార్లకు 10 లీటర్ల చొప్పున ఇంధనాన్ని పోస్తున్నారు. ఈరోజు వచ్చే ట్యాంకర్ల లభ్యతను బట్టి ఈ పరిమితిని కూడా త్వరలోనే పూర్తిగా ఎత్తివేసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

## మండలంలో ఇంధనం సమృద్ధిగా అందుబాటులో

ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండలంలోని ఏడు పెట్రోల్ బంకులలో పెట్రోల్, డీజిల్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. మండల ప్రజలందరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఇంధనాన్ని వినియోగించుకోవచ్చని ఆయన సూచించారు. అనవసరంగా నిల్వలు చేసుకోవడం లేదా అపోహలకు లోనవడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వం తరఫున ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుండడంతో కొరతకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

## ఆగిరిపల్లిలో కొత్త ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ మంజూరు



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ఎస్సీ కాలనీ సి.ఎస్.ఐ చర్చి వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్‌ను మంత్రి పార్థసారథి చొరవతో మంజూరు చేసినట్లు నూజివీడు అసిస్టెంట్ ఆర్టీసీ డీఎం సుధ తెలిపారు. బుధవారం సాయంత్రం రిక్వెస్ట్ స్టాప్ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగిరిపల్లి మీదుగా రాకపోకలు సాగించే అన్ని బస్సుల డిపో మేనేజర్లకు ఈ స్టాప్ గురించి సమాచారం అందజేస్తామని, ఇప్పటికే ఆగిరిపల్లి బస్టాండ్‌లో కంట్రోలర్‌ను ఏర్పాటు చేసి ప్రతి బస్సు అక్కడ ఆగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ప్రహరీ గోడ నిర్మాణంపై ఉన్నతాధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని, ఆగిరిపల్లి నుండి విజయవాడకు వెళ్లే నాన్‌స్టాప్ బస్సులకు కూడా ఇక్కడ స్టాప్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో స్థానికులు రాము ప్రేమానందం, విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రమాణస్వీకారం

ప్రజా భూమి ప్రతినిధి–పులివెందుల

మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఈరోజు జరిగిన తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పార్టీ జాతీయ ఉపా ధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలో పార్టీ కేడర్‌ను సమన్వయం చేస్తూ రామగోపాల్ రెడ్డి చేసిన సేవలను గుర్తించిన అధిష్ఠానం, ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ:నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన చంద్రబా బు నాయుడు ,లోకేష్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు . పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా, కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని జాతీయ స్థాయిలో మరింత ముందుకు నడిపించేందుకు నా వంతు కృషి చేస్తాను. పులివెందుల గడ్డపై పసుపు జెండాను మరింత బలోపేతం చేయడమే నా ప్రథమ లక్ష్యం," అని పేర్కొన్నారు. అనంతరం, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.